ఆదివారం
గత వారంతో పాటు ఇలిపి...

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 307 పేజీలు: 10+4 వెల: 6.50


104 యేళ్ల వృద్ధునికి జైలు నుంచి విముక్తి

వ్యోమగాములు లేని గగన్‌యాన్-2025లో..

5లో

## పిఎస్ఎల్‌వి-సి59 ప్రయోగం నేటికి వాయిదా

● సాంకేతిక వైఫల్యమే కారణం● నేటి సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగిస్తాం: ఇస్రో ●ఉపగ్రహ శ్రేణి ప్రోబా3 లోనే సమస్య?

5లో

## ఎంఎస్ఎంఇలుగా

# స్వయం సహాయక సంఘాలు

### ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలి

### మహిళలుసొంత కాళ్లపై నిలబడేలా ఉపాధికల్పన

### ఐదు కేటగిరీలుగా ఎస్‌హెచ్‌జీలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త (వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్) లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సెర్ప్, మెప్మా అధికారులతో సిఎం చంద్రబాబు రివ్యూ మిటీను నిర్వహించారు.స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి రంగంలో మంచిఫలితాలు సాధించే దిశలో ప్రభుత్వం అండగా ఉండాలని ఆదేశించారు. మహిళలు సొంత కాళ్ల మీద నిలబడేలా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సిఎం చంద్రబాబు సిద్ధమన్నారు.

ఎంఎస్ఎంఇలుగా స్వయం సహాయక గ్రూపు మహిళలకు ప్రోత్సాహం కల్పించి పారిశ్రామికవేత్తలు ఎదిగేందుకు సహకరించాలని వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగావన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యాచరణలో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఎంఎస్ఎంఇలుగా స్వయం సహాయక సంఘాలు ఎదిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వవన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు. ఇందు కోసం అన్ని ఎస్‌హెచ్‌జీలను వాటి ఆదాయ ఆర్జన బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు. ఏడాదికి రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్ లాక్‌పతిగా, రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు వరకు లాక్‌పతి, రూ.10 లక్షలు పైన సంపాదిస్తే మైక్రో రూ.50 లక్షలు కన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, రూ.కోటి కన్నా ఎక్కువ ఆర్జిస్తే మీడియం కేటగిరీలుగా విభజించాలని అన్నారు. అలాగే వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగం వారీగా ఆదాయ వివరాలు ఉండాలని తెలిపారు.



డోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్ఎంఇలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సాహకాలతో ఆయా సంఘాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎంఎస్ఎంఈ రిజిస్ట్రేషన్లు అయినా చేయాలని తెలిపారు. ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేలా స్వయం సహాయక బృంద సభ్యులకు శిక్షణ అందించాలని

>>2

## భూ ప్రకంపనల ప్రభావం స్వల్పమే

### రిక్టర్‌పై 3 పాయింట్లలోపే నమోదు

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా నుంచి విశాఖ జిల్లా వరకు స్వల్పంగా సంభవించిన భూప్రకంపనలు రిక్టర్ స్కేలుపై మూడు పాయింట్ల లోపే నమోదై ఉంటుంది. రాష్ట్రంలో పలు చోట్ల రెండు నుంచి మూడు సెకన్లు మాత్రమే భూమి కంపించింది. ఇది ఫీబుల్ స్థాయిగా నిర్ధరణ అయింది. తెలంగాణ ములుగు జిల్లాలో 5.3 తీవ్రత నమోదు కాగా.. ఏపీలో రాజమండ్రి వరకు 230 కిలోమీటర్లు వాయువ్య దిశలో దాని ప్రభావం 2.9 లోపుగా ఉంటుంది. ఏపీలో చాలా స్వల్ప స్థాయిలో భూమి కంపించిందని, 12 స్థాయిలతో కూడిన భూకంప తీవ్రత జాబితాలో ఇది రెండో స్థానమే నని కూర్మనాథ్ వెల్లడించారు. దీన్ని ఫీబుల్ స్థాయి అని పిలుస్తారని ఆయన చెప్పారు. ఫీబుల్ స్థాయిలో భూకంపం

>>2

## ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

### - మంత్రి లోకేష్



**విజయవాడ డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018లో వీరికీ ఈ పథకం ఉండేది. అప్పట్లో కళాశాలల్లో హాజరు గణనీయంగా పెరిగింది. 2019లో జగన్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుచేసింది. ఇప్పుడు మళ్లీ టిడిపి అధికారంలోకి రావడంతో ఈ పథకాన్ని అమలు చేయాలని మంత్రి నిర్ణయించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పదోతరగతి పూర్తిచేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా డ్రాపౌట్స్‌ను

>>2



## రైల్వే ఎన్నికలలో తొలిరోజు 52.7శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలతో సహా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై జరుగుతున్న ఎన్నికలు తొలిరోజు పోలింగ్ ముగిసే సమయానికి 52.70 శాతానికి చేరుకోవడం అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తోంది. ఏపి, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 10డివిజన్‌లలో మొత్తం 170పోలింగ్ కేంద్రాలలో 78,434మంది ఓటర్లకు గాను తొలిరోజు 41,342మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికార వర్గాల సమాచారం. తొలిరోజు పోలింగ్ ముగిసే సమయానికి రైల్వే జీఎం కార్యాలయంలో (హెడ్ క్వార్టర్స్) 64.02శాతం ఓట్లు పోల్ కాగా సికింద్రాబాద్ డివిజన్‌లో-48.60శాతం ఓట్లు పోల్‌కాగా, హైదరాబాద్-48.72శాతం, విజయవాడ- 52.49 శాతం, గుంతకల్లు డివిజన్-52.86

>>2

## నేడే 'మహా' సిఎం ప్రమాణం

### ఫడ్నవిస్‌తోపాటు షిండే, అజిత్‌లు కూడా

### ఆజాద్ మైదాన్‌లో భారీ ఏర్పాట్లు

**ముంబయి,డిసెంబరు 4:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై నెలకొన్న ఉత్కంఠ ఎట్టకేలకు వీడింది. బిజెపి శాసనసభా పక్ష నాయకుడిగా దేవేంద్ర ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం విధాన్‌సభ ఆవరణలో జరిగిన బిజెపి శాసనసభా పక్ష సమావేశంలో కేంద్ర పరిశీలకులు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సిఎం

>>2



నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కందుల

## సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరిస్తాం

### -మంత్రి కందుల దుర్గేష్

### నాటక అకాడెమీ చైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణం

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** కళలు సాంస్కృతిక వైభవాన్ని వైభవాన్ని పునరుద్ధరించటమే మా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ అన్నారు. నృత్య, నాటక, సృజనాత్మకత, సాంస్కృతిక అకాడమీలతో కళారంగానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో గాన గంధర్వులు, పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నాటకఅకాడమీ చైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారమహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహిం

>>2

## వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో

# నాబార్డు కీలకం

### విజయవాడలో ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రులు కింజారపు, పయ్యావుల

### కౌలు సమస్యల పరిష్కారానికి త్వరలో ప్రత్యేక చట్టం: మంత్రులు

### డ్రోన్లతో వ్యవసాయానికి చర్యలు



బుధవారం నాబార్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు కింజారపు, పయ్యావుల

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టం. తీసుకుని వస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్ వ్యవసాయమన్నారు.అందుకే ప్రభుత్వం వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.రాష్ట్రాభివృద్ధికి నాబార్డ్ తనవంతు కృషి చేస్తోందని అన్నారు.బుధవారం విజయవాడలోని స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్‌లో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్, నాబార్డ్ చైర్మన్ షాజీ కెవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో నాబార్డు విశేష కృషి చేస్తోందన్నారు. స్వర్ణాంధ్ర2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి సిఎం చంద్రబాబు పెద్దపీట వేస్తూ ముందుకెళ్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.45 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, గ్రామీణప్రాంతాలను అభివృద్ధి చేయడంలో నాబార్డ్ కీలక

>>2

## వెలగపూడిలో సిఎం చంద్రబాబు సొంతిల్లు!

**విజయవాడ డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వెలగపూడిలో సొంతింటిని నిర్మించుకునే ఆలోచనలో సిఎం చంద్రబాబు పడినట్లు కీలక సమాచారం. గత పదేళ్లుగా ఆయన కృష్ణా నది ఒడ్డున ఉండవల్లి కరకట్ట మార్గంలోని లింగమనేనికి చెందిని అతిథిగృహంలో ఉంటున్నారు. అమరావతి నిర్మాణం పనులు ఒక స్థాయికి వచ్చిన తరువాత వెలగపూడిలో సచివాలయానికి దగ్గరగా సొంతిల్లు నిర్మించుకుంటానని చంద్రబాబు చెబుతూ వచ్చారు.ఈ క్రమంలో ఆయన ఇటీవల రాజధాని ప్రాంతంలో ఇంటిస్థలం కొనుగోలు చేశారు. వివిధ ప్రాంతాల్లో అన్వేషించిన అనంతరం వెలగపూడి రెవెన్యూ పరిధిలోని ఈ స్థలాన్ని ఎంపిక చేశారు. 25వేల చదరపు గజాల ఈ ప్లాట్ ఈ-6 రోడ్డుకు ఆనుకొని ఉంది. ఇది ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైతుల పేరిట ఉన్న రిటర్నబుల్ ప్లాట్. ఇప్పటికే ఆ రైతులకు డబ్బు చెల్లించినట్లు తెలిసింది. దీనికి నాలుగు వైపులా రోడ్డు ఉంది. రాజధానిలో కీలకమైన సీడ్ యాక్సెస్ మార్గం కూడా దీని పక్కనుంచే వెళ్తుంది. గెజిటెడ్ అధికారులు, ఎన్జీవోల నివాసర సముదాయాలు, న్యాయమూర్తుల బంగ్లాలు, తాత్కాలిక హైకోర్టు, విట్, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ తదితర కీలక భవనాలు ఈ ప్లాట్‌కు రెండు కి.మీ పరిధిలోనే ఉన్నాయి. దాదాపు 5 ఎకరాల్లో ఉన్న ప్లాట్‌లో కొంత విస్తీర్ణంలోనే ఇల్లు నిర్మించి, మిగిలిన స్థలాన్ని ఉద్యానం, రక్షణ సిబ్బందికి గదులు, వాహనాల పార్కింగ్ తదితరాలకు వినియోగించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ ప్లాట్‌లో వివిధ చోట్ల మట్టి పరీక్షలు చేస్తున్నారు. దీంతో చంద్రబాబు చిరునామా ఇక వెలగపూడి కాబోతుందనే కథనాలు జోరుగా వస్తున్నాయి.



బుధవారం మంగళగిరిలో కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్

## 3 సమస్యలపై ఇక ఉద్యమం

### రైతులు, కరెంటు ఛార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలకు సిద్ధం

### ఈ నెల 11, 27, జనవరి 3న ఆందోళనలు: మాజీ సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల సమస్యలు, కరెంటు ఛార్జీల మోత.. ఫీజు రీయింబర్స్‌మెంట్..మూడింటిపై ఆందోళన చేపడుతున్నట్లు మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈనెల 11, 27, 2025 జనవరి 3న ఈ ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయన్నరు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వాన్ని నిలదీయడం. ఆయా అధికారిక కార్యాలయాల్లో వినతి పత్రాల సమర్పణ చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశించారు.తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో వైయస్సార్సీ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులతో మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశ నిర్వహించారు. పలు అంశాలపై చర్చ. కార్యాచరణ ప్రణాళిక ఖరారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశలో చర్యలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలను కూటమి ప్రభుత్వం దగా చేస్తున్నదన్నారు. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇంతటి వ్యతిరేకత ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్.. గాలికెగిరిపోయాయి. చెప్పిన అబద్దాలు, చేసిన మోసాలు ప్రజల్లో కోపంగా మారాయి. ఎక్కడికక్కడ ప్రజలు ప్రశ్నించే పరిస్థితి వచ్చిందన్నారు.

రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరు గారిపోయాయన్నారు. రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నాయి. అయినా నిరసన వ్యక్తం చేసే పరిస్థితి కూడా లేదు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారు. రాష్ట్రమంతటా భయాందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వం కేసులు మ్యానుఫ్యాక్చరింగ్ చేస్తోందని వైయస్ జగన్ స్పష్టీకరించారు. ఎక్కడికక్కడ అవినీతి విచ్చలవిడిగా నడుస్తోంది. యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. మద్యం, ఇసుక, పేకాట క్లబ్బుల్లో

>>6

## అనర్హులకు కేటాయించిన

# ఇళ్ల పట్టాలు వెనక్కి

### లీజు, కేటాయింపు భూముల వినియోగంపైనా పరిశీలన

### రెవెన్యూ సదస్సులో అక్రమాల లెక్క తీస్తాం

### - రాష్ట్ర రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇళ్ల పట్టాల్లో అవకతవకల నిగ్గు తెలుస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.వీడియో రెవెన్యూ సదస్సుల నిర్వహణ నేపథ్యంలో బుధవారం మంగళగిరిలోని సిసిఎల్ఎ కార్యాయలంలో జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదులు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామంలోనూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ పాపాల పరంపర కారణంగా భూవివాదాలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయని, వాటన్నింటికీ పరిష్కారం చూపేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూ రికార్డులను ప్రదర్శిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న అసైన్డ్ భూములు, ఫ్రీ హోల్డ్ భూములు, లీజ్ భూములు, కేటాయింపు భూములు ఇలా అన్ని రకాల భూముల వివరాలు రెవెన్యూ సదస్సుల్లో ప్రకటిస్తామని చెప్పారు. ఆ గ్రామంలో ఎన్ని ఇళ్ల పట్టాలు మంజూరు చేశారనే వివరాలను కూడా వెల్లడిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చామని గొప్పగా చెప్పుకున్నప్పటికీ వాటిల్లో పెద్ద సంఖ్యలో లబ్దిదారులు ఇళ్ల స్థలాలు నావి అని చెప్పుకునేందుకు ముందుకు రావడం లేదని, అంటే ఇళ్ల పట్టాల మంజూరులోనూ పెద్ద

>>2



మాజీ రాష్ట్రపతి ఆర్ వెంకటరామన్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# స్వయం సహాయక సంఘాలు

>> చెప్పారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని, దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయ మార్గాలు మెరుగు పరిచేలా ఆలోచన చేయాలని ఆదేశించారు. ఇక అనుసరంగా జరిగిన సమీక్షలో స్వర్ణాంధ్రప్రదేశ్2047 కోసం పది సూత్రాలతో విజన్ పై సిఎం చంద్రబాబు చర్చించారు. ఈ మేరకు 2047 విజన్ డాక్యుమెంట్ ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సిఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితో పాటు అగ్రి టెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. డీప్ టెక్, స్వచ్ఛ్ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సిఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ చేసుకుంది. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధన టార్గెట్‌తో స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక రూపొందించినట్లు సీఎం చంద్రబాబు వివరించారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీ అభివృద్ధి లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో రూపొందించినట్లు సీఎం స్పష్టం చేశారు. వ్యవసాయం, ఆక్వా తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు సిఎం నీతి ఆయోగ్ సిఇఓకి వివరించారు. ప్రభుత్వ ప్రాధాన్యాలైన పేదరిక నిర్మూలన, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమోగ్రాఫిక్ మేనేజ్‌మెంట్, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి గ్రోత్ ఇంజన్లతో వృద్ధి రేటు సాధించేలా ఈ ప్రణాళికలు రూపొందాయని వీటిని సమర్థంగా అమలు చేసేలా కార్యాచరణ చేసినట్లు సిఎం ఈ సమావేశంలో స్పష్టం చేశారు.



బుధవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ జీ, అధికారులు

# సిఎం చంద్రబాబుతో నాబార్డు చైర్మన్ భేటీ

## గ్రామీణాభివృద్ధికి రుణ పరిమితి పెంపునకు అంగీకారం

## నాలెడ్జ్ ఎకానమీకి నాబార్డు సంపూర్ణ సహకారం

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి మరింత రుణం అందించేందుకు సహకారం అందిస్తామని నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ జీ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలను నాలెడ్జ్ ఎకానమీలో మరింత మెరుగు పరిచేందుకు పూర్తి మద్ధతిస్తామని అన్నారు. ఉండవల్లి నివాసంలో సిఎం చంద్రబాబుతో నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ జీ బుధవారం సమావేశ మయ్యారు. వ్యవసాయం, గ్రామీణాభినాభివృద్ధి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు సహకారం, మత్స్య రంగం అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. స్వయం సహాయక బృందాలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నాబార్డు మద్ధతుగా నిలుస్తుందని షాజీ కృష్ణన్ జీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రూరల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ ఫండ్ కింద పిపిపి విధానంలో రాష్ట్రవాటాగా వయబిలిటీ గ్యాప్ నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని సిఎం అన్నారు. ఏపీకి ఆర్ఐడీఎఫ్ కింద అందించే అదనపు కేటాయింపులు, సహకార సంఘాలకు రాయితీలు మరింత అందిస్తామని షాజీ కృష్ణన్ జీ పేర్కొన్నారు.

# నాబార్డు కీలకం

>> పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు 64 శాతం, రాష్ట్ర జిడిపిలో నాబార్డ్ 34 శాతంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థలను అమరావతికి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉన్న నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం రాష్ట్రానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమరావతిలో నిర్మించే నాబార్డ్ శాశ్వత ప్రాంతీయ కార్యాలయానికి ఇప్పటికే భూమిని కేటాయించడం జరిగిందని, దేశంలోనే ఎక్కడలేని విధంగా అన్నిరకాల సదుపాయాలతో ఒక ఐకానిక్‌లా నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకొస్తామని, కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం అమలు చేస్తున్నామన్నారు. ఫిషరీస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎంఎస్ఎంఈలను మరింత ప్రోత్సహిస్తామన్నారు. డ్రోన్లతో వ్యవసాయం చేసేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే 40 వేల డ్రోన్లు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. నాబార్డ్, బ్యాంకింగ్ సెక్టార్ ప్రభుత్వానికి సహకరించి రాష్ట్రాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. నాబార్డ్ సహాయంతో ప్రతిపాదించిన పథకాలు, ప్రాజెక్టులన్నింటినీ ప్రారంభించి మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకునేందుకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని సూచించారు. భారత్ అతివేగంగా అభివృద్ధి చెందుతోందని, నాబార్డ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. బ్యాంకింగ్ నెట్ వర్క్‌ను బలోపేతం చేయడానికి మరియు సమ్మిళిత బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి నాబార్డ్ విశేష కృషి చేస్తుందని, స్వయం ఉపాధిని పెంపొందించడం, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో నాబార్డ్ ముఖ్యపాత్ర పోషిస్తోందని తెలిపారు.

# భూ ప్రకంపనల ప్రభావం స్వల్పమే

>> సంభవిస్తే ఎటువంటి ప్రమాదాలకు అవకాశం ఉండదని రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని భరోసానిచ్చారు. సిస్మిక్ జోన్ వర్గంగా చూసినా ప్రస్తుతానికి ఏపీ సేఫ్ జోన్‌లోనే ఉందని తెలిపారు. బుధవారం ఉదయం 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.0గా నమోదైంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్- ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు వెల్లడించారు. భూకంప కేంద్రం నుంచి 225 కి.మీ పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఏపీలోని విజయవాడ విశాఖపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. తెలంగాణలో హైదరాబాద్‌తో సహా పలు ప్రాంతాలతో పాటు ఖమ్మం, రంగారెడ్డి ,వరంగల్,కరీంనగర్, జనగామ జిల్లాల పరిధిలో ప్రకంపనలు వచ్చాయి. హైదరాబాద్ నగర పరిధిలోని వనస్థలిపురం హయత్‌నగర్ , అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, హనుమకొండ, భూపాలపల్లితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు , భద్రాచలం , చర్ల, చింతకాని, నాగులవంచ, ఇల్లెందు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 3 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. ములుగు నుంచి 50 కిలోమీటర్ల ఈశాన్యం వైపు ఏటూరు నాగారం భూకంప కేంద్రంలో రిక్టర్ స్కేల్‌పై 5 తీవ్రతగా భూకంపం నమోదైందని వరంగల్ కాకతీయ వర్సిటీ జియాలజీ విభాగాధిపతి ఆర్.మల్లికార్జునరెడ్డి తెలిపారు. గతంలో 1969,2018 లో కొత్తగూడెం, భద్రాచలంలో భూ ప్రకంపనలు వచ్చాయని వెల్లడించారు. భూ కంపాలకు సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాలు మూడో జోన్ కిందికి వస్తాయన్నారు.

# నేడే 'మహా' సిఎం ప్రమాణం

>> విజయ్ రూపానీలు ఎమ్మెల్యేలతో చర్చలుజరిపారు. చివరకు ఫడ్నవిస్‌ను ఏకగ్రీవంగా ప్రతిపాదించడంతో మూడోసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర గంగాధర ఫడ్నవిస్ ప్రమాణస్వీకారానికి అడ్డంకులు తొలగిపోయాయి. నిన్నమొన్నటివరకూ ఏక్‌నాథ్‌షిండేతో ఉన్న అభిప్రాయబేధాలకు తెరపడింది. హైకమాండ్‌జోక్యంతో షిండే మెత్తబడినట్లే తెలుస్తోంది. సుమారు పక్షంరోజులపాటు కొనసాగిన అనిశ్చితికి ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సీఎంల నియామకంతో తెరపడుతోంది. అలాగే మహాయుతి పార్టీల శాసనసభా పక్ష సమావేశంలోకూడా ఫడ్నవిస్‌సీఎం అభ్యర్థిత్వానికి ఆమోదం లభించడంతో ముగ్గురు దిగ్గజనేతల సమక్షంలో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని లేఖ ఇచ్చారు. దీనితో గవర్నర్ రాధాకృష్ణన్‌కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసి మెజార్టీనిరూపించుకోవాలని సూచించారు. గురువారం ఆజాద్‌మైదాన్‌లో సాయంత్రం ఐదు గంటలకు ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్‌లచేత గవర్నర్‌ప్రమాణ స్వీకారంచేయిస్తారు. ఈ ముగ్గురు మాత్రమే తొలుత ప్రమాణంచేస్తారని, కేబినెట్‌పదవుల పంపకాలు ముగిసిన తర్వాత కేబినెట్‌ప్రమాణ స్వీకారం ఆపై స్పీకర్ ఎన్నికలు కొనసాగుతాయని కేంద్రదూతలు ప్రకటించారు.

# సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరిస్తాం

>> చారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల విగ్రహానికి మంత్రి కందులు దుర్గేష్, గుమ్మడి గోపాల కృష్ణ, నాయకులు, కళాకారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గా గుమ్మడి గోపాలకృష్ణ చేత మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పద్య నాటకంలో గుమ్మడితో సరితూగగల సమకాలిన నటుడు లేడని గుర్తుచేశారు. మన తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాల్లో పెంపొందించారన్నారు. అసలు తెలుగు సంస్కృతిలోనే పద్య నాటకం ఒక భాగమని, రాగయుక్తంగా పద్య నాటకాన్ని ప్రదర్శించడంలో మన శైలీ ప్రపంచంలో మరే భాషకు లేదన్నారు. అంతటి విశిష్టత ఉన్న పద్య నాటకం కీర్తిని దశదిశలా వ్యాపించచేసిన గుమ్మడి గోపాలకృష్ణ మనందరికి ఆదర్శనీయుడని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కళాకారులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, వారికి నిలిచిపోయిన పింఛన్లు మరలా పునరుద్ధరించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. పర్యాటక, కళా రంగాన్ని పెంచి పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవి రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని, పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించేందుకు కళాకారులు తమ వంతు సహకారం అందిస్తూ వస్తున్నారని ఇకపై కూడా వారి సేవలు సద్వి నియోగం చేసుకుంటామన్నారు. కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఒక రోడ్ మ్యాప్ రూపొంది స్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇకపై కళాకారుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కళారంగం గొప్పతనానికి వన్నె తెచ్చిన గుమ్మడి సారధ్యంలో ఇక ఆయా రంగాలు కొత్త శోభను సంతరించుకుని నూతన కళాకారులకు కొత్త ఊపు తెస్తారని ఆశిస్తున్నానన్నారు. తొలి నాళ్లలో సినిమాటోగ్రఫీ మంత్రిగా చేసిన నేటి సీఎం చంద్రబాబు, స్వయాన కళాకారుడైన నేటి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో సాంస్కృతిక వైభవం వెలుగొందుతొందని మంత్రి కందుల దుర్గేష్ నొక్కి వక్కాణించారు.నాటక అకాడమి నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తనకు చైర్మన్ గా పదవి రెండోసారి ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మొదటి సారి కూడా ఇదే రోజున అంటే డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేశానన, మళ్లీ రెండో సారి కూడా డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేయడం గొప్పగా ఉందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో పద్మశ్రీ వచ్చిన కళాకారులను సైతం పిలిచి ఒక్క శాలువా కప్పిన దాఖలాలు లేవని ఎద్దేవాచేశారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల పాటల కచేరీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన చైర్మన్‌ను మంత్రి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావ్, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి చైర్మన్ తేజశ్వీలు, నాయకులు, కళాకారులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

# తరగతి గదిలోనే టీచర్ అనుమానాస్పద మృతి

## పిల్లలు కొట్టడంవల్లే మృతిచెందాడని భార్య ఫిర్యాదు

**రాయచోటి,డిసెంబరు 4:** కడపజిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. తరగతి గదిలోనే ఓ ఉపాధ్యాయుడు అనుమానాస్పద స్థితిలోమృతిచెందాడు. పోలీసులు మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రాయచోటి పట్టణం కొత్తపల్లి ఉర్దూ హైస్కూలులో ఏజాస్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు తరగతి గదిలోనే కుప్పకూలాడు. విద్యార్థులు అల్లరిచేస్తుండగా వారిపై కేకలువేసే సమయంలో గుండెపోటుకు గురై కుప్పకూలినట్లు తెలుస్తోంది వెంటనే గమనించిన సిబ్బంది ఆయన్ను రాయచోటి ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు ధృవీకరించారు. అయితే తన భర్తది గుండెపోటు కాదని తరగతి గదిలో ముగ్గురు విద్యార్థులు బలంగా కొట్టడం వల్లే చనిపోయాడడని మృతుని భార్య రెహమూన్ ఆరోపించారు. మృతుని భార్య ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదు చేసిదర్యాప్తుచేస్తున్నారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 04/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 172916
2nd Prize Rs.7000/- 59624
3rd Prize Rs.3500/-
16904 24395 25930 37653 67843
82234 85067 93224 94412 98065
4th Prize Rs.200/-
2982 3408 4301 6441 6470
7656 8320 9184 9756 9970
5th Prize Rs.100/-
1308 2012 2024 2533 6003
7230 7802 7944 9478 9900
6th Prize Rs.50/-
0057 2198 4047 5623 6856 8501
0168 2429 4343 5726 6924 8594
0256 2579 4462 5782 7000 8658
0397 2584 4513 5904 7083 8719
0569 2659 4530 5983 7161 8859
0596 2785 4532 6098 7212 8885
0732 2963 4696 6109 7303 8954
0852 3021 4727 6226 7363 9055
1165 3081 4949 6366 7412 9147
1208 3576 5010 6416 7425 9439
1550 3578 5032 6445 7457 9658
1607 3601 5154 6544 7861 9695
1648 3615 5316 6607 7895 9737
1711 3634 5341 6649 7906 9817
1798 3814 5368 6695 8108 9827
1862 3823 5509 6719 8130
2189 3909 5513 6847 8394

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 321122
2nd Prize Rs.7000/- 36090
3rd Prize Rs.3500/-
04639 09338 21982 37216 38167
57777 58915 64893 67186 94840
4th Prize Rs.200/-
1015 3119 4586 6316 6360
6926 7410 7452 9567 9569
5th Prize Rs.100/-
0479 1213 2900 4224 4529
5244 6989 9121 9651 9815
6th Prize Rs.50/-
0072 1994 3300 4759 6464 8364
0142 2012 3323 4777 6542 8403
0177 2029 3330 4910 6553 8524
0308 2088 3673 5195 6738 8614
0388 2131 3768 5201 6907 8728
0563 2221 3781 5209 6924 8810
0687 2260 3818 5496 6958 8992
0726 2391 4313 5499 6978 9035
0746 2569 4390 5522 7017 9115
0918 2937 4394 5645 7256 9132
1060 2943 4528 5806 7296 9325
1120 2993 4564 5919 7839 9332
1171 3050 4571 5938 7883 9401
1540 3209 4616 6244 8004 9593
1697 3219 4654 6361 8179 9774
1825 3263 4665 6366 8248
1869 3287 4692 6455 8297

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 583928
2nd Prize Rs.7000/- 49909
3rd Prize Rs.3500/-
00009 11678 22480 30707 30805
36634 63332 63881 71792 89289
4th Prize Rs.200/-
0088 0626 1805 1990 4264
4722 6076 7356 7630 9219
5th Prize Rs.100/-
1546 3595 4903 6813 7070
7163 7896 8155 9214 9949
6th Prize Rs.50/-
0014 1012 2569 4653 6810 8857
0077 1128 2588 4863 6995 8898
0158 1272 2759 5004 7145 8951
0164 1514 2766 5190 7187 8954
0230 1576 2855 5346 7215 9061
0407 1589 3151 5572 7301 9074
0432 1641 3751 5676 7335 9126
0456 1708 3776 5694 7363 9128
0496 1710 3896 5792 7407 9372
0500 1742 3947 5963 7589 9429
0572 1843 4083 6018 7733 9669
0587 1948 4168 6071 7803 9750
0686 2226 4186 6415 8015 9763
0799 2235 4353 6473 8154 9784
0825 2345 4446 6509 8348 9805
0910 2359 4544 6525 8363
0974 2361 4610 6766 8643

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 285734
2nd Prize Rs.7000/- 19712
3rd Prize Rs.3500/-
00224 02091 04864 45456 60927
61708 67970 70184 89620 93952
4th Prize Rs.200/-
0506 0531 0969 0979 1100
3126 3622 3891 6954 7326
5th Prize Rs.100/-
1254 2819 2860 4029 6120
6361 6643 7132 8315 8980
6th Prize Rs.50/-
0005 2005 3616 4962 7181 8486
0014 2026 3632 5005 7336 8503
0021 2040 3709 5378 7435 8550
0053 2100 3806 5477 7544 8782
0122 2132 3868 5542 7562 8954
0253 2447 4061 5604 7659 9132
0516 2559 4084 5628 7799 9164
0577 2572 4090 6070 7807 9624
0589 2737 4120 6074 7877 9631
0851 2909 4276 6112 7884 9651
1249 3067 4343 6138 8022 9656
1389 3168 4401 6175 8255 9739
1547 3297 4589 6210 8319 9884
1559 3323 4601 6251 8345 9908
1734 3347 4696 6383 8359 9998
1737 3387 4763 6698 8410
1826 3604 4858 6926 8455

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 698645
2nd Prize Rs.7000/- 10924
3rd Prize Rs.3500/-
01832 08818 21027 25350 40254
61704 77056 80230 88406 93530
4th Prize Rs.200/-
0497 2355 2779 3347 3495
5467 5748 6727 8271 9944
5th Prize Rs.100/-
1971 2075 3144 4858 5655
5850 5974 7863 9378 9574
6th Prize Rs.50/-
0046 1771 3220 4899 6994 8871
0048 1940 3329 5150 7125 9096
0081 1962 3397 5162 7134 9136
0442 2095 3528 5201 7221 9337
0495 2196 3729 5685 7246 9358
0889 2378 3742 5746 7399 9472
1001 2398 3756 5782 7634 9592
1051 2403 3908 5789 7878 9619
1124 2415 4010 5868 7898 9650
1240 2513 4082 6028 7993 9735
1372 2555 4211 6090 8022 9790
1407 2677 4393 6143 8109 9836
1411 2734 4645 6264 8123 9876
1543 2840 4676 6291 8228 9915
1642 2997 4695 6379 8393 9934
1717 3005 4786 6851 8453
1745 3063 4842 6958 8527

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 314421
2nd Prize Rs.7000/- 90200
3rd Prize Rs.3500/-
04830 05195 08852 11070 19802
33027 37388 55824 61559 91277
4th Prize Rs.200/-
0630 1037 2852 3400 4810
5133 6082 6354 7298 8378
5th Prize Rs.100/-
0566 0988 4088 4776 4917
6033 6300 6901 6957 8291
6th Prize Rs.50/-
0057 1500 3277 4550 7001 8825
0090 1694 3301 4664 7276 8963
0121 1868 3310 4679 7561 8972
0161 1884 3338 4893 7737 9064
0381 2390 3642 4894 7746 9143
0463 2602 3687 4925 7821 9296
0571 2606 3707 5087 7858 9361
0830 2801 3748 5355 7863 9365
0896 2810 3851 5717 7886 9376
0899 2834 3870 5723 7888 9487
0918 2963 3937 5841 7900 9509
0928 2984 3938 5947 8346 9595
0956 3007 3971 6614 8414 9662
1063 3021 4416 6723 8497 9800
1261 3046 4456 6773 8530 9844
1313 3136 4495 6849 8544
1398 3171 4518 6963 8673

## THE GOVERNMENT OF BODOLAND
Results of 04/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 581574
2nd Prize Rs.7000/- 07580
3rd Prize Rs.3500/-
02526 04126 24796 29262 30433
52470 75976 79837 81781 82580
4th Prize Rs.200/-
1839 2048 3480 6415 6721
7263 7556 8444 9196 9610
5th Prize Rs.100/-
0640 1484 1690 2579 3187
4003 4798 5155 6982 9023
6th Prize Rs.50/-
0039 1681 3441 4746 6775 8737
0118 1686 3563 4831 7081 8859
0168 1745 3818 5037 7189 9064
0295 1775 3912 5097 7446 9087
0478 1780 4014 5118 7681 9202
0486 1908 4244 5149 7787 9255
0568 2103 4476 5407 7873 9469
0647 2117 4504 5510 7888 9543
0660 2147 4539 5526 7913 9660
0954 2313 4556 5731 7991 9702
1126 2803 4605 5758 8040 9775
1249 2829 4622 5963 8254 9786
1350 3110 4626 6338 8395 9790
1519 3230 4666 6572 8451 9874
1571 3264 4668 6576 8610 9908
1627 3306 4686 6654 8632
1644 3342 4719 6668 8640

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 455277
2nd Prize Rs.7000/- 25808
3rd Prize Rs.3500/-
11654 34213 36219 47273 62679
77272 89390 92219 92988 99961
4th Prize Rs.200/-
0669 1408 2136 2478 2569
3074 3869 4425 5280 9021
5th Prize Rs.100/-
0061 0072 1638 2632 5903
7504 7799 7831 8918 9139
6th Prize Rs.50/-
0005 1768 3653 5488 6754 8346
0011 1883 3793 5738 7003 8443
0022 1908 3866 5829 7010 8760
0163 2148 3937 5937 7073 8771
0412 2257 4118 5969 7117 8805
0454 2730 4162 6035 7213 9016
0556 2815 4259 6165 7324 9290
0586 2881 4281 6195 7530 9335
0675 2915 4417 6283 7587 9370
0825 2926 4690 6295 7593 9394
0914 3068 4868 6308 7729 9468
0975 3161 5077 6374 7864 9538
1200 3179 5099 6390 7917 9588
1253 3256 5190 6516 7987 9704
1464 3353 5390 6548 7989 9889
1504 3445 5405 6675 8069
1562 3469 5480 6711 8336

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 125852
2nd Prize Rs.7000/- 54608
3rd Prize Rs.3500/-
19952 23645 36857 38915 55365
65060 66973 74855 75480 99516
4th Prize Rs.200/-
0046 0379 2255 3969 4564
4599 5002 5660 5706 7460
5th Prize Rs.100/-
0097 1373 4010 5942 6347
6770 7322 7946 8943 9310
6th Prize Rs.50/-
0064 2040 3080 5807 6862 8409
0209 2050 3423 5818 7031 8520
0298 2148 3870 5853 7059 8673
0890 2257 3872 5912 7068 8892
0932 2316 3943 6031 7074 8944
0957 2368 3947 6071 7106 8988
1030 2490 4099 6098 7149 9021
1250 2531 4240 6145 7227 9307
1465 2567 4335 6225 7416 9312
1591 2701 4454 6354 7521 9322
1645 2706 4874 6399 7854 9402
1702 2818 4976 6416 7864 9469
1859 2948 5059 6482 7978 9696
1870 2977 5285 6495 8080 9720
1879 2997 5574 6589 8166 9889
1965 3001 5633 6698 8173
2014 3046 5715 6836 8328

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 448837
2nd Prize Rs.7000/- 73695
3rd Prize Rs.3500/-
15192 29345 29640 35484 64698
74592 76448 87646 93901 98962
4th Prize Rs.200/-
2185 5080 5213 6577 6696
6883 6931 8125 8308 9888
5th Prize Rs.100/-
0601 1661 3161 3654 3731
6249 6380 9311 9775 9903
6th Prize Rs.50/-
0102 1431 3115 4826 6558 8513
0169 1528 3150 4906 6629 8751
0270 1712 3180 5098 7065 8896
0349 1717 3282 5175 7128 8906
0502 1732 3395 5264 7168 8928
0547 1885 3398 5358 7253 8965
0556 2129 3941 5391 7431 8990
0624 2147 4077 5395 7453 9038
0653 2400 4216 5475 7827 9101
0654 2410 4291 5640 7828 9209
0709 2443 4304 5876 7841 9273
0747 2772 4359 5897 7866 9286
0795 2813 4406 5937 8107 9624
1022 2877 4421 5949 8168 9671
1130 2881 4463 5975 8178 9787
1180 2900 4484 6003 8256
1321 3001 4690 6076 8316

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 258430
2nd Prize Rs.7000/- 71930
3rd Prize Rs.3500/-
14359 14586 25896 36943 47630
58597 69450 71169 82369 93178
4th Prize Rs.200/-
2096 3265 4023 4040 4130
5474 6622 7204 7338 8677
5th Prize Rs.100/-
0636 1181 2104 2890 3592
3960 5009 5628 6985 8161
6th Prize Rs.50/-
0065 2416 3732 5380 7043 8527
0147 2425 3742 5490 7089 8688
0499 2577 4078 5510 7140 8751
0678 2717 4183 5606 7148 8849
0805 2744 4197 5738 7237 8964
0827 2749 4364 5849 7520 9001
0897 2775 4365 5967 7562 9029
1116 2885 4419 6032 7564 9394
1135 3097 4449 6079 7574 9407
1211 3106 4476 6202 7608 9589
1228 3141 4617 6303 7650 9722
1341 3243 4662 6540 7741 9735
1437 3375 4760 6667 7870 9919
1595 3396 4988 6717 7923 9921
1825 3481 5085 6771 8109 9950
1909 3527 5197 6783 8220
1947 3534 5212 6946 8263

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 946232
2nd Prize Rs.7000/- 68106
3rd Prize Rs.3500/-
13451 13839 24622 35272 46596
57727 68681 79526 81713 92119
4th Prize Rs.200/-
1900 2307 3359 4166 4444
5544 7060 7392 9558 9791
5th Prize Rs.100/-
1905 2794 3099 4244 4371
6215 7113 8042 8296 9937
6th Prize Rs.50/-
0073 1166 3020 5454 6807 8366
0087 1197 3044 5464 6828 8490
0141 1210 3192 5543 6834 8721
0149 1242 3450 5711 6875 9089
0270 1271 3696 5752 6974 9129
0294 1573 3789 5776 6991 9143
0315 1815 3963 6023 7107 9170
0355 2136 4002 6338 7182 9499
0456 2197 4437 6434 7481 9715
0488 2214 4497 6455 7530 9738
0497 2284 4611 6546 7653 9794
0507 2333 4620 6550 7794 9801
0523 2357 4666 6569 7816 9852
0569 2382 4934 6650 7857 9924
0698 2415 4952 6665 8052 9982
0742 2788 5005 6677 8177
0935 2839 5158 6778 8244

# ఇళ్ల పట్టాలు వెనక్కి

>> కుంభకోణం జరిగిందని అర్ధమౌతోందన్నారు. వైసీపీ కార్యకర్తలకు పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలను కట్టబెట్టినట్లు తెలుస్తోందని, వీటన్నింటిపైన రెవెన్యూ సదస్సుల్లో చర్చించి లబ్దిదారుల జాబితాలను వెల్లడించి అనర్హులను తేలుస్తామని చెప్పారు. అనర్హులుగా తేలిన వారి నుండి ఇంటి స్థలాన్ని వెనక్కి తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తామని తెలిపారు. ఇళ్ల పట్టాల అంశంలోనే కాక అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ చేసిన వాటిల్లో ఏవైనా అక్రమాలు జరిగాయా అనేది కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. లీజు భూములు, కేటాయింపు భూములు ఆ గ్రామంలో ప్రయోజనకరంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తామని, వాటిల్లోనూ అక్రమాలు జరిగితే వాటిని తిరిగి తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. సామన్యుల భూములను అక్రమంగా 22ఏ లో చేర్చారా లేదా అనే అంశాన్ని కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలిస్తామని, ఎవరైనా నష్టపోతే వారికి న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే బలవంతంగా సామన్యుల నుండి ఎవరైనా భూములు లాక్కున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని, వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుపైన కూడా రెవెన్యూ సదస్సుల్లో చర్చిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారం చూపేందుకే ఈనెల ఆరో తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 17,564 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం భూ వివాదాలను పరిష్కరించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయకపోగా...వారి స్వార్ధం కోసం, భూములను ప్రజల నుండి లాగేసుకునేందుకోసం మరిన్ని సమస్యలను కల్గించారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ర్టంలో భూ వివాదాలు నెలకొన్నాయని చెప్పారు. వీటిని పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం చేసే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రెవెన్యూ అంశాలపైన సమీక్షలు చేస్తున్నారని చెప్పారు.

# 52.7 శాతం పోలింగ్

>> శాతం, గుంటూరు-55.85శాతం, నాందేడ్-50.39శాతం, తిరుపతి వర్క్‌షాప్-61.15శాతం, గుంటుపల్లి(రాయనపాడు) వర్క్‌షాప్-59.02శాతం, లాలాగూడ వర్క్‌షాప్-72.18శాతం చొప్పున తొలిరోజు మొత్తం 52.70 శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాలలో అక్కడక్కడా చెదురుమదురుగా సంఘటనలు మినహా మిగిలిన అన్ని ప్రాంతాలలో ఎన్నికలు సజావుగా జరిగినట్లు సమాచారం. జోనల్ స్థాయి ఎన్నికల అధికారులు,నాయకులు ఎన్నికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు,అవాంతరాలు ఉత్పన్నం కాకుండ తొలిరోజు సజావుగా నిర్వహించారు.

**గుంతకల్లు డివిజన్‌లో :**

రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్‌లో కార్మికుల/ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని ఎన్నికల యంత్రాంగం మొత్తం 34పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిలో డివిజనల్ కేంద్రంలో ఆరు పోలింగ్ కేంద్రాలుండగా అన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలే. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు తొలిరోజున డివిజన్ వ్యాప్తంగా 52.86శాతంగా పోలింగ్ నమోదైంది. (పోలింగ్ శాతం మరింతపెరిగే అవకాశం ఉంది) ఎన్నికల సందర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు సంభవించకుండ ఎన్నికల అధికారులు,రైల్వేరక్షక దళం,స్థానిక పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు,భద్రతలను ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికార యంత్రాంగం,రైల్వే మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శులు విజయ్‌కుమార్, ప్రభాకర్, ప్రభుతులు,అర్బన్ సిఐ మనోహర్‌ల పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహిస్తున్నారు.

# ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

>> కొంత తగ్గించే అవకాశం ఉంది. సంకల్ప్ ద్వారా చేపట్టిన మదింపు ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి లెక్చరర్లు, సిబ్బందిని కేర్‌టేకర్లుగా నియమించాలి. కళాశాలల్లో దెబ్బతిన్న భవనాలకు మరమ్మతులు చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి. సిఎం చంద్రబాబుతో పాటు నేనూ ఈ సమావేశానికి హాజరవుతాను అని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన లక్ష్యంగా స్టార్ రేటింగ్ ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే పాఠ్యాంశాల కోసం ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సలహాలు తీసుకోవాలి. విద్యార్థులకు జపనీస్ విధానంలో జీవన నైపుణ్యాలు అలవరిచేలా చర్యలు తీసుకోవాలి. పాఠశాల విద్యకు గొడ్డలిపెట్టులా గత ప్రభుత్వం తెచ్చిన జీఓ-117ను రద్దుచేయాలని నిర్ణయించిన నేపథ్యంలో మెరుగైన విధానం అమలుకు గ్రామస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలి. పాఠశాల ఆవరణల్లో ఉద్యోగ మేళాలకు మినహా ఎలాంటి కార్యకలాపాలకూ అనుమతి ఇవ్వకూడదు అని మంత్రి లోకేశ్ సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేజీ నుంచి పీజీ వరకు కరికులం ప్రక్షాళనపై సమావేశంలో చర్చించారు. సమీక్షలో పాఠశల విద్య కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్లు విజయరామరాజు, కృతికాశుక్లా పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-12-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
చవితి మ.12.50
ఉత్తరాషాఢ సా.5.26
వర్జ్యం : రా.9.24-11.00
దు.ఉ.10.15-11.00, 2) మ.2.42-3.27
శుభసమయం : ఉ.3.45-4.20,
సా.6.00-7.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

మేషం:జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరింపబడతాయి. వ్యవహారాలలో విజయం

వృషభం:ఆశించిన బదిలీ లేక ఉద్యోగపరమైన ఉన్నతిని పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

మిథునం: తీసుకునే నిర్ణయాలు గొప్పగా ఉండవు. నిష్ణాతుల సలహాలను పరిగణలోనికి తీసుకోవడం మంచిది.

కర్కాటకం : ఇతరులకు కీలకమైన బాధ్యతలను అప్పగించండి. సోదరీ వర్గాన్ని ఆదరిస్తారు.

సింహం: కుటుంబ బాధ్యతలను, వృత్తి వ్యాపారాలను సమపాళ్ళలో సమర్థించు కోగలుగుతారు.

కన్య : అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు.

తుల : ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

వృశ్చికం: కోర్టు కేసుల నుండి బయట పడతారు. మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు.

ధనుస్సు: పాతమిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. స్థలం కొనుగోలు చేస్తారు.


మకరం: వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు బదిలీల సూచన.

కుంభం: సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ధనలాభం.

మీనం : ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. అప్రయత్నంగా అవకాశాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోలవరం పునరావాస పనుల అదనపు ధరల చెల్లింపునకు ఆస్కారం : సిఎం చంద్రబాబు



**విజయవాడ డిసెంబర్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పునరావాస పనులు చేస్తున్న కాంట్రాక్టర్లుకు జీవో 35ను వర్తింపజేసేందుకు ఆలోచన చేస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడో ఆగిపోయిన పనులను ఇప్పుడు పాత ధరలకు చేసేందుకు కాంట్రాక్టర్లు అంతగా ఆసక్తి చూపడం లేదు. జీవో 35 ప్రకారంఅదనపు ధరలు చెల్లించేందుకు ఆస్కారం ఉంటుందనే సూచనల వచ్చాయి.ఈ క్రమంలో ఈ అంశంపై సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఈలోపు షెడ్యూల్ రూపకల్పనకు మరింత లోతుగా అధ్యయనం చేయాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయగలమని అధికారులు సీఎంకు నివేదించారు. షెడ్యూలు ప్రకటించి పనులు ప్రారంభమైన తర్వాత ఒక్కరోజు కూడా వృథా కాకూడదని ముఖ్యమంత్రి చెప్పారు.. పోలవరంలో 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేందుకు వీలుగా పునరావాసం చేపట్టేందుకు మొత్తం 38060 కుటుంబాలను తరలించాల్సి ఉంది. ఇందులో 20946 కుటుంబాలను తరలించేందుకు అవసరమైన గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలంటే ప్రస్తుతం ఇంకా రూ.428.05 కోట్ల విలువైన పనులు మిగిలి ఉన్నాయి. ఈ టెండర్లన్నీ ఎప్పుడో పిలిచినవి. ప్రస్తుతం పాత ధరలకు పనిచేసేందుకు గుత్తేదారులు సిద్దంగా లేరు. ఈ పనులకు తాజాగా అంచనాలు రూపొందించి మళ్లీ టెండర్లు పిలిస్తే రూ.1091 కోట్ల ఖర్చవుతాయి. అదే జీవో 35ను పాత ఒప్పందాలకు వర్తింపజేస్తే రూ.502.57 కోట్లు ఖర్చవుతుంది. అందువల్ల జీవో 35 వర్తింపజేసేందుకు అనుమతి ఇవ్వాలి అని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ కోరగా ముఖ్యమంత్రి చర్చించి అంగీకరించారు. పోలవరంలో రూ.996.47 కోట్ల పెండింగు బిల్లులు ఉన్నాయని అవి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ అడ్వాన్సుగా నిధులు కోరవచ్చని తెలిపారు. తక్షణమే పెండింగు బిల్లులు చెల్లించాలని సీఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టును విదేశీ నిపుణుల బృందం సందర్శించడం వారు చేసిన సూచనలు, వాటికి అనుగుణంగా ఏం చేస్తున్నదీ జలవనరులశాఖ అధికారులు ముఖ్యమంత్రి నివేదించారు. గోదావరి వంశధార జలాలను బనకచర్ల రెగ్యులేటర్‌కు మళ్లించే ప్రాజెక్టును ఆర్థికంగా భారమైనా చేపడదామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వివిధ ఏజెన్సీలకు ఈ ప్రతిపాదనను అప్పచెప్పి అధ్యయనం చేయించాలని ఆయన ఆదేశించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ముందుకు తీసుకువెళ్లేందుకు పర్యావరణ అఉమతుల పరంగా సమస్యలు ఉన్నాయని అధికారులు సీఎం కు చెప్పారు. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదులతో ఈ అంశంపై పోరాడి తగిన పరిష్కారం చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. హంద్రీనీవా కాలువ లైనింగ్, వెడల్పు పనులకు సంబంధించి త్వరగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. వెలిగొండ పనులపైనా సమీక్షించారు. 2026 జూన్ నాటికి ఈ పనులు పూర్తి చేయాలన్నారు.

# సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాల నిర్వహణకు రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ను సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమించారు. ఈ పదవి క్యాబినెట్ ర్యాంక్ తో ఉంటుంది. ఈ పదవికి పెందుర్తి వెంకటేష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం చంద్రబాబు కార్యక్రమాలు, పర్యటనలు, సమావేశాలకు సంబంధించి ముందస్తు పర్యవేక్షణ, ఏర్పాటురు సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ చూస్తారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో ఆక్రమణలపై చైర్మన్ నాయుడు ఆగ్రహం

### - నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై దుకాణాదారులు, హోటళ్ళు, ఇతరత్రా వ్యాపారులు లైసెన్స్ పొందిన సమయంలో పేర్కొన్న నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవాలని, అనధికారఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు హెచ్చరించారు. కేటాయించిన స్థలం కంటే అధికంగా స్థలాలను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న వాటిని వెంటనే తొలగించాలని ఆయన ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారాలు చేస్తున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టిటిడిలో రెవెన్యూ, పంచాయతి,విజిలెన్స్ అధికారులు తమ పనితీరును నిక్కచ్చిగా సాగించాలన్నారు. టిటిడి ఛైర్మన్ హోదాలో ఆయన తిరుమలలో పరిస్థితులు, వ్యాపారాలు, దుకాణాదారులకు లైసెన్స్‌లు, హాకర్లు అనధికార వ్యాపారాలు ఇతరత్రా వాటిపై అవగాహన కల్పించుకున్నారు. దీంతో బుధవారం మధ్యాహ్నం ఆయన రెవెన్యూ, పంచాయతి, విజిలెన్స్ అధికారులతో కలసి తిరుమలలో వరాహస్వామి విశ్రాంతి భవనం ప్రాంతం, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో దుకాణాదారులకు కేటాయించిన స్థలం కంటే అధికంగా ఆక్రమించుకోవడం, వ్యాపారాలు చేస్తుండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాగే ఆక్రమణలు ఉంటే చర్యలు తప్పవని తెలిపారు. దుకాణాల లైసెన్స్‌లు, హాకరు లైసెన్స్‌లను ఆయన తనిఖీ చేశారు. టిటిడి ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, విఎస్‌ఒ సురేంద్ర,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశ్వేశప్రసన్నతీర్థస్వామికి పెద్దమర్యాద



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసిన కర్నాటక ఉడిపి ఫెజావర్ మఠం పీఠాధిపతి విశ్వేశప్రసన్నతీర్థస్వామికి టిటిడి అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, టిటిడి వింగ్ విఎస్‌ఒ ఎస్టీవిరామ్‌కుమార్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న విశ్వేశప్రసన్నతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 8వ వేతన సంఘం ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు!

### - రాజ్యసభలో కేంద్రం వెల్లడి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వ సిబ్బందికి సంబంధించి 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ కూడా కేంద్రప్రభుత్వం వద్ద లేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఉత్తరప్రదేశ్, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు జావేద్ అలీఖాన్,రామ్‌జీ లాల్ సుమన్‌లు అడిగిన ప్రశ్నకు(ప్రశ్న నెంబర్: 870)కి సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి ప్రత్యుత్తరం ఇస్తూ,కేంద్ర 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ఏదీ కూడా ప్రస్తుతానికి ప్రభుత్వం వద్ద లేదని సమాదానం ఇచ్చారు.

# మంత్రి లోకేశ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసి డ్రైవర్ లోవరాజు



**విజయవాడ డిసెంబర్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** నిధి నిర్వహణలో సినిమా పాటకు స్టెప్పులు వేసి సస్పెన్షన్‌కు గురైన తుని ఆర్టీసీ డిపో డ్రైవర్ లోవరాజు మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేశ్ ను కలిశారు. తన సస్పెన్షన్ రద్దు చేయించి, తిరిగివిధుల్లోకి తీసుకునేలా చొరవ చూపించిన మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ జిల్లా తుని ఆర్టీసీ డిపోలో లోవరాజు అవుట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. అక్టోబర్ 24 న బస్సు రౌతులపూడి నుంచి తుని డిపోకు వెళ్తుండగా మార్గమధ్యలో కర్ర లోడ్‌తో ట్రాక్టర్ అడ్డొచ్చింది. చిన్న రోడ్డు కావడం, బస్సు ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో బస్సును నిలిపివేశారు. ఈ లోగా ప్రయాణికులకు వినోదం పంచడానికి లోవరాజు సరదాగా సినిమా పాటకు డ్యాన్స్ వేశారు. దీన్ని ఓ యువకుడు వీడియో తీయడంతో వైరల్ అయ్యింది. సోషల్ మీడియాలో డ్రైవర్ చేసిన డ్యాన్స్ చూసి మంత్రి లోకేశ్ మెచ్చుకున్నారు. ఈలోగానే నిబంధనలు ఉల్లంఘించారనే కారణంతో అధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. ఇది మంత్రి లోకేశ్ దృష్టికి రావడంతో సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా కలుస్తానని లోవరాజుకు మాట ఇచ్చారు. ఈ రోజు తన కుటుంబసభ్యులతో వెళ్లి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా లోవరాజు యోగక్షేమాలను అడిగిన మంత్రి అన్ని విధాల అండగా ఉంటానన్నారు.

# అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు అత్యాధునిక ఎల్‌హెచ్‌బి బోగీలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త** సీమాంధ్ర మీదుగా ప్రస్తుతం షాలిమార్-వాస్కో-షాలిమార్‌ల మధ్య తిరిగే అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 16న సోమవారం షాలిమార్ నుంచి వాస్కోడగామాకు బయలుదేరే నెంబర్ 18047అమరావతి ఎక్స్‌ప్రెస్‌తో ఎల్‌హెచ్‌బి బోగీలను ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 19న గురువారం వాస్కోడగామా నుంచి షాలిమార్‌కు బయలుదేరే నెంబర్ 18048అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 5వ తేదిన జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు కలెక్టర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం సమాచారం పంపింది. ఇటీవల వచ్చిన తుపాను, భారీ వర్షాల కారణంగా సాగునీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేస్తునట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. తదుపరి నోటిఫికేషన్ తేదీని త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. ప్రస్తుత షెడ్యూలు ప్రకారం ఎన్నికలు ఈనెల 8న జరగాల్సి ఉంది. డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఈ నెల 11న, ప్రాజెక్టు కమిటీలకు ఈ నెల 14న ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీటి సంఘం ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా తప్పులతడకగా విడుదలైంది. దీనిని పరిశీలించుకున్న రైతులు ఒక్క ఓటు ఉండాల్సి ఉండగా ఎన్ని సర్వే నంబర్లు ఉంటే అన్ని ఓట్లు ఉండడంతో అయోమయంలో పడ్డారు. వైఎస్ఆర్ జిల్లా బద్వేల్ నీటి సంఘం ఎన్నికల సంబంధించిన ఓటర్ల జాబితే ఇందుకు నిదర్శనం. ఎన్నో ఏళ్లుగా జరగని నీటి సంఘాల ఎన్నికలను ఈ సారి ప్రభుత్వం ఈ నెల 8వ తేదీన నిర్వహించాలని ప్రణాళికలను సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించింది. అయితే ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉండడం వల్ల ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. పాస్ పుస్తకం నుంచి ఆధార్ కార్డు ఉన్న కొందరు ఓటర్లు నమోదు కాలేదు. దీనిపై సంబంధిత అధికారులను అడిగితే సరైనా సమాధానం చెప్పడం లేదని రైతులు వాపోతున్నారు. బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా మీడియా ఇరిగేషన్ కింద 10 నీటి సంఘాలు, మైనర్ ఇరిగేషన్ కింద 50 నీటి సంఘాలు ఉన్నాయి. సుమారు 6 వేల మంది రైతులు ఓటర్లుగా ఉన్నారు. ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉండడంతో రైతులు తమ ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఓటర్ల జాబితాను సవరించి తప్పులు లేకుండా చూడాలని రైతులు అధికారులను వేడు కుంటున్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి పిరికిపంద చర్య

### - తిరుపతిలో హిందువుల ర్యాలీ




**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** బంగ్లాదేశ్‌లో హిందూ మహిళల పట్ల సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా మానవమృగాలు దాడులు చేస్తున్న ఉన్మాదులను కఠినంగా డిమాండ్ చేస్తూ తిరుపతిలో హిందువులు ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి పిరికిపందచర్యగా బిజెపి నాయకుడు నవీన్‌కుమార్‌రెడ్డి ఖండించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడిని భారతదేశం మొత్తం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతిలో బంగ్లాదేశీయుల చర్యలకు నిరసనగా శాంతియుత ర్యాలీ జరిగింది. ఇస్కాన్ పూజారుల అరెస్టు హేయమైన చర్యఅని, చిన్మయి కృష్ణదాస్, శ్యామ్ దాస్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు.

# బిసి కార్పొరేషన్లకు విధులతో పాటు నిధుల కేటాయింపు: మంత్రి సవిత



మంత్రిని అవనిగడ్డ ఆత్మీయ సదస్సుకు ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరవింద్ బాబు, అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులూ కేటాయించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఎమ్మెల్యే అరవింద్ బాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి సహా బీసీ సంఘాల నాయకులు కలిశారు. ఈ నెల ఆరో తేదీన కృష్ణా జిల్లా అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న తన ఆత్మీయ అభినందన సభకు హాజరుకావాలని మంత్రి సవితను అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన చిలకలపూడి పాపారావును మంత్రి సవిత అభినందించారు. టీడీపీ ఆది నుంచి బీసీలకు పెద్దపీట వేస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. జగన్ పాలనలో బీసీ కార్పొరేషన్లన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. వైసీపీ నేతలకు రాజకీయ ఉపాధి కల్పించడానికే జగన్ బీసీ కార్పొరేషన్లకు పాలక మండళ్లను నియమించారన్నారు. పదవులు కట్టబెట్టి, నిధులు కేటాయించలేదన్నారు.

# పిఎస్ఎల్‌వి - సి 59 విజయవంతం కావాలి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీహరికోట నుండి బుధవారం ఉదయం ప్రయోగించాల్సిన పిఎస్ఎల్‌వి సి 50న రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ ఇస్రో శాస్త్రవేత్తలు తిరుమలకు వచ్చారు. బుధవారం వేకువ జామున స్వామివారి సుప్రభాత సేవలో ఇస్రో ప్రతినిధులు ఆలయంలోనికి చేరుకుని నమూనా రాకెట్‌కు స్వామివారి పాదాలచెంత ఉంచి పూజలుచేశారు. శ్రీవారి ఆశీస్సులందుకున్నామని శాస్త్రవేత్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# రాష్ట్రం అభివృద్ధిలో ముందంజ

### మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరి పాలన దిశగా అడుగులు వేస్తోందని, అభివృద్ధిలో దేశంలో ముందంజలో ఉండా లని దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండలస్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఉదయం మంత్రి కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# పంచమిసారె ఊరేగింపునకు ఏర్పాట్లు సిద్ధం

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతిఅమ్మవారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరఘట్టమైన పంచమి తీర్థానికి అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లుపై టిటిడి, పోలీసు, విజిలెన్స్ సంయుక్తంగా పర్యవేక్షించారు. తిరుమల శ్రీవారి నుండి తిరుచానూరు అమ్మవారికి సారె ఊరేగింపుగా తీసుకురానుండటంతో ఇందుకు తిరుపతి అలిపిరి నుండి నగరంలో ఊరేగింపుగా వెళ్ళే మార్గాలను పరిశీలించారు. టిటిడి ఇఒ శ్యామలరావు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,తిరుపతి శాంతిభద్రతల అదనపు ఎస్పీ రవిమనోహరచారి తదితరులు అన్ని ప్రాంతాలను పరిశీలించారు. శుక్రవారం (రేపు)జరిగే పంచమిని విజయవంతం చేయడంతోబాటు భక్తులకు అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు.

## తప్పుచేశా.. రీల్స్ చేయడం పొరబాటే - క్షమాపణచెప్పిన యువతి

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి బుధవారం ఉదయం వచ్చిన పూజిత యువతి తిరుమలకు చేరుకునే ముందు అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రానికి కొంతముందే ఓ పాటకు డాన్స్ చేసింది.

ఈ డాన్స్ రీల్స్‌ను కొందరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. దీంతో యువతి చేసిన పాట అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద కావడంతో ఆలయ పవిత్రత, టిటిడి నిబంధనలు ఉల్లంఘించిందని సామాజిక మాధ్యమాల్లో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై టిటిడి విజిలెన్స్ అధికారులు కూడా యువతిపై కేసు నమోదు చేసేందుకు చర్యలకు ఉపక్రమించారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st Floor, Triveni Complex, Abids, AT HYDERABAD

O.A.No. 469 of 2024
Summons under sub-section (4) of Section 19 of the Act, Read With Sub-Rule(2A) of Rule 5 of the Debt Recovery Tribunal Procedure Rules, 1993

CANARA BANK
VS
M/S. MARUTHI STONE CRUSHERS AND OTHERS

1. M/s. Sri Maruthi Stone Crushers Prop: Mr. Late M. Kristanna, Sy. No. 282 & 283, Thammarajupalli, Panyam Mandal, Kurnool District, A.P-518 642.
2. Mr. M. Nagesh, S/o. Late M. Kistanna H. No.1-176, Boya Street, Thammarajupalli, Panyam Mandal, Krunool District, A. P-518 642
3. Mr. M. Vijayudu, S/o. Late M. Kistanna H. No.1-176, Boya Street, Thammarajupalli, Panyam Mandal, Krunool District, A. P-518 642

SUMMONS

WHEREAS, **OA. No 469 of 2024** was listed before Hon'ble Presiding Officer on **29-11-2024**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 58,33,328.51Ps/-** (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof fusnished to the applicant and to appear before Presiding Officer on **13-01-2025 at 10:30A.M.** Failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date 29-11-2024
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II

# కొండపై అన్నీ అక్రమాలే! - శ్వేతపత్రం విడుదల చేయాలి

### - టిటిడిలో ఆర్థిక అక్రమాలు, కుంభకోణాలపై కాంగ్రెస్ గర్జన




**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమల కొండపై గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వం, పెద్దలు అనేక అక్రమాలు చేశారని , ఆర్థిక అక్రమాలు, హాకర్ లైసెన్స్‌లు, కాంట్రాక్టర్ల ఆక్రమాలు, మంచినీళ్ళ సీసాల కుంభకోణంపై టిటిడి శ్వేతపత్రంవిడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా గత ఐదేళ్ళలో స్వామి వారికి భక్తులు కానుకగా సమర్పించిన కానుకలను, నిధులను ఖర్చుచేసి, తమ రాజకీయ ప్రాబల్యం పెంచుకోవడానికి చూశారని మండిపడ్డారు. తిరుమలలో జరిగిన అక్రమాలు, అవినీతిపై విచారణ చేసి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ నాయకులు గర్జనసభ నిర్వహించారు. తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు నాయకత్వంలో చేపట్టిన ఈ నిరసన సభకు పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, నెల్లూరుజిల్లా కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మాంగాటి గోపాల్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి వెంకటనరసింహులు, కాంగ్రెస్ పార్టీ కేడర్ నేతలు చిత్తూరు శివశంకర్, మురళీ కృష్ణ, సుప్రజ, నరేంద్రబాబు, మల్లికార్జున, తలారి గోపి, మోహన్, లక్ష్మి తదితరులు కార్యకర్తలతో పెద్దసంఖ్యలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత ఐదేళ్ళలో మాజీ ధర్మకర్తలమండలి ఛైర్మన్లు, సభ్యులు, అధికారులు,నాయకులు ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడ్డారని, నిధులు దుర్వినియోగం చేశారని, నధికార హాకర్లను పెంచి పోషించారన్నారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో తక్కువ ధరకు భక్తులకు లభించే ప్లాస్టిక్ నీళ్ళసీసాలను నిషేధించి ఆ స్థానంలో గాజుసీసాలో నీటిసీసాలు విక్రయాలకు అనుమతిలివ్వడం వెనుక భారీగా అవినీతి ఉందన్నారు. ఈ వ్యాపారాల్లో కుంభకోణం జరిగిందని, లక్షలాదిరూపాయలు కమీషన్లు దండుకుని తమ వారికి కట్టబెట్టారని ఆరోపించారు. ఏకంగా దుకాణాలను మార్చుకునేందుకు కోట్లరూపాయల్లో లావాదేవీలు జరిగాయని, హాకర్లు వ్యాపారాలు చేసుకునేందుకు కొందరు వైసిపి నేతలు లక్షల్లో దండుకుని తమవారికి ఇచ్చారని ఆరోపించారు. గాజునీటిసీసాల వ్యాపారంలో ఏకంగా ఓ వైసిపి కీలకనేతకు భారీగా ముడుపులు అందాయని సంచలనం ఆరోపణలు చేశారు.

# బిఐఎస్ ఆధ్వర్యంలో స్మార్ట్ వాటర్ యూజ్ మేనేజ్‌మెంట్

### - రాష్ట్ర ప్రభుత్వాధికారులకు ట్రైనింగ్

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ ఆధ్వర్యంలో విజయవాడలో బుధవారం స్మార్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్‌పై రాష్ట్రప్రభుత్వాధికారులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను నిర వ్వహించారు. తాగునీరు, ఇతర నీటి నిర్వహణలో ప్రమాణాల అనువర్తనాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జరిగిన ఈ కార్యక్రమంలో బిఐఎస్ సైంటిస్ట్ ఎఫ్/ సీనియర్ డైరెక్టర్ మరియు బిఐఎస్ హెడ్ ఎం.ఎ.జె వినోద్ ప్రసంగిస్తూ వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, నగరాలు వంటి అనేక రంగాల్లో వర్తించే నీటి సామర్థ్యం, నీటి వ్యవస్థల స్థిరత్వం కోసం నీటినిర్వహణ పై సాంకేతికతను మెరుగుపరిచేలా ఈ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు.

అలాగే స్మార్ట్‌వాటర్ యూజ్ మేనేజ్‌మెంట్ ప్రమాణాల పరిధిపై చర్చించామని, కమ్యూనిటీల్లో నీటి సామర్థ్యాన్ని పెంచడంలో ప్రమాణాల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా పైపులద్వారా తాగునీరు, గృహావసరాల కు నీటిపంపిణీ పై క్లుప్తంగా చర్చించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ఎపి సెర్ప్, జిల్లా సైన్స్ అధికారి, అధికారులు, ఇంజనీరు్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో సైంటిస్ట్ డి/ జాయింట్ డైరెక్టర్ రమాకాంత్‌సాగర్, స్మార్ట్ వాటర్‌యూజ్ మేనేజ్‌మెంట్ స్టాండర్డ్స్‌పై సానిటరీ ఫిట్టింగ్‌లు మరియు ఉపకరణాలు, వాటర్ కోసెట్లు, స్టోరేజ్‌ట్యాంకులు, డీజర్ కూలర్లు, వాషింగ్‌మెషిన్లు, నీటి సరఫరా వ్యవస్థలు, డ్రిప్ ఇరిగేషన్ పై దృష్టి కేంద్రీకరించాలన్నారు. బిఐఎస్ కేర్‌యాప్, ఐఎస్ఐ మార్క్, హాల్‌మార్క్, రిజిస్ట్రేషన్ మార్క్ వంటి ప్రొడక్స్ సర్టిఫికేషన్ మార్కుల గురించి వివరించారు.

వార్త

సంకల్ప బలం ఉన్నవాడు ప్రపంచం మొత్తాన్నే తనకు అనుకూలంగా మలచుకోగలుగుతాడు.

-గోథే

# రోజులు మారాయి

ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పథకాలంటూ ఊదరకొట్టిన దేశాలు ఇప్పుడు సంతానోత్పత్తి శీఘ్రగతిన జరగాలనడం విశేషం. ఇప్పుడు ప్రపంచమంతా ప్రతి జంటకూ అధిక సంతానే ముద్దనే ధోరణిలో ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ తాజాగా దేశంలో ప్రతిజంట ముగ్గురు పిల్లలకు జన్మనివ్వాలని పిలుపునివ్వడంతో పలువురు రాజకీయ నేతలు మాత్రం ఇదెక్కడి తంటా! అని విమర్శల్లోకి దిగుతున్నారు. సామాజికాంశాలతో ముడిపడి ఉన్న సమస్యకు పరిష్కారం ఏమిటో విజ్ఞులు, శాస్త్రజ్ఞుల మేధావి వర్గంతో చర్చించదగిన విషయం. అలా కాకుండా రాజకీయ ఉద్ధండుల నుంచే సంతానోత్పత్తి తగ్గిపోతుందన్న భావనతో పిలుపులు, సందేశాలు వెలువడుతున్నాయి. జనాభాలో క్షీణత వలన సమాజ ప్రగతి మసకబారుతుందన్న వారి ఆలోచనను ఏమాత్రం కొట్టిపారేయలేం. ఆలోచించదగిన విషయమే. గతంలో కుటుంబ నియంత్రణ పద్ధతుల అమలులో చైనాతో పోటీపడినట్లే ఇప్పుడు సంతానోత్పత్తి రేటు పెంచాల్సిన విషయంలో కూడా అదే దేశంతో మనం పోటీ పడుతున్నాం. భారత దేశంలో జనాభా తగ్గుదల ఆందోళనకరమే. జపాన్, చైనా వంటి మిగతా దేశాల దారిలో భారత్ కూడా ఈ అంశంపై ప్రచారంలో దిగింది. ఆ దేశాలు గతంలో కుటుంబ నియంత్రణ చికిత్సలకిచ్చినట్లే ఇప్పుడు సంతానోత్పత్తికి కూడా ప్రోత్సాహకాలు ఇవ్వడం ప్రారంభించాయి. భారతదేశంలోమహిళల సగటు లేదా సంతానోత్పత్తి రేటు 2.1 కంటే తక్కువగా ఉంది. నిజానికిది జనాభా తగ్గుదల లేక నిలకడగా ఉండే రేటుగా భావిస్తుంటారు. ఇక్కడే చిక్కొచ్చిపడింది. ఈ రేటు ఇంకాస్త తగ్గిందంటే జనాభా తగ్గుదలను సూచిస్తుంది. ఇకపై ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఈ భూమ్మీద సమాజం అంతరించి పోతుందన్నది ఒక భయం పట్టుకొంది. భారత జనాభా విధానం ఇదే చెబుతోంది. సమాజ మనుగడ సాధించాలంటే జననాల రేటును పెంచుకోవడం తప్పనిసరి. 1950 ప్రాంతంలో ఒక మహిళ సంతానోత్పత్తి రేటు తన జీవిత కాలంలో 4.7గా ఉండేది. కానీ ఆ తర్వాత కాలంలో బాగా తగ్గిపోయింది. 2017లో సంతానోత్పత్తి రేటు 2.4 శాతానికి తగ్గింది. ఈ అంశంపై యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ వారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌హెల్త్ మెట్రిక్స్ అండ్ ఇవాల్యుయేషన్ అధ్యయన ఫలితాలను బట్టి చూస్తే 2100 సంవత్సరం నాటికి జనాభా వృద్ధి రేటు 1.7 శాతానికి పడిపోయే అవకాశం ఉంది. 2064 నాటికి ప్రపంచ జనాభా 970 కోట్లకు చేరుకుంటుందని అటుపై మరో 35యేళ్లకు 880 కోట్లు జనాభా మిగిలి ఉంటారని ఆ అధ్యయన సారాంశం. ఇలా ప్రతి 35-40 యేళ్లకు 90 కోట్ల మంది తగ్గితే జనాభా కోసం వెదుక్కోవాల్సి ఉంటుందని కొందరు పాశ్చాత్యులు లెక్కలు వేస్తున్నారు. ఒకపక్క పెరిగే జనాభాకు అవసరమైన ఆహార భద్రత కోసం హరిత, శ్వేత విప్లవాలంటూ సంస్కరణలు, ప్రయోగాల ద్వారా సత్ఫలితాల కోసం వెంపర్లాడుతున్నాం. ప్రకృతి వైపరీత్యాలు కరువు కాటకాలు, తుఫాన్లు, వరదలు కారణంగా జనాభా తగ్గే అవకాశం ఉందని ఒక అరచనా. అలాగే ఆహార కొరత కూడా ఉండొచ్చుననేది ఇతర అంశాల గణాంకాలు చెబుతున్నాయి. ఏదిఏమైనా సంతానోత్పత్తి రేటు తగ్గిపోతుందన్న అంచనాలు బహు ఆందోళనలకు దారితీస్తున్నాయి. రష్యా వంటి దేశాలు కూడా ఈ అధ్యయనాలపై ఆందోళన చెందుతున్నాయి. ఇదంతా దేశానికొచ్చిన ప్రమాదమే తప్ప ఏఒక్క దేశానికో సంబంధించింది కాదని నిర్ధారణ అయింది. కాబట్టే ఈ నేపథ్యంలో రష్యా దేశం జనాభా తగ్గుదలను అరికట్టేందుకు, జనన శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలుచేపట్టింది. ప్రపంచంలోనే తొలిసారిగా 'మినిస్ట్రీ ఆఫ్ సెక్స్' అనే ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయనుంది. ఎక్కువ మంది పిల్లల్ని కనమంటూ ప్రోత్సాహకాలుఅందచేస్తోంది. జపాన్, ఇటలీ,జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో తక్కువ జనన నిరోధరేటు కారణంగా యువతపెరుగుదల తగ్గిపోయింది. వృద్ధులకు సహాయపడే వారిసంఖ్య కూడా తగ్గిపోతుందనే వాదన ఉంది. కాలుష్య, పర్యావరణ, వాతావరణ మార్పులు కూడా ఎక్కువ మంది పిల్లల్ని కనే పరిస్థితి లేకుండా మహిళలకు ఆటంకం కలిగిస్తున్నాయి. దీనికి తోడు వివాహాలు ఆలస్యమవడం వంటి కారణాలు కూడా సంతానోత్పత్తికి అవరోధాలుగా ఉన్నాయి. జనాభా సంక్షోభం ఎదుర్కొనే దేశాల విషయానికొస్తే పిల్లల పెంపకానికి మద్దతు లేక దాని ప్రభావం జనాభా అభివృద్ధి మీద పడుతోంది. జనాభారేటు తక్కువవుతుందన్న హెచ్చరికలున్న దేశాలలో జనాభా అభివృద్ధి అవశ్యకతనుతెలియ చెప్పడమే కాకుండా ఆర్థిక ప్రోత్సాహకాలు వంటివి కూడా ఇవ్వడం అవసరం. అభివృద్ధి చెందిన దేశాలు సైతం ఇప్పుడు ప్రోత్సాహకాలు ఇచ్చే దిశగా యోచిస్తున్నాయి. జనాభా పెరుగుదలలో ఆర్థికాభివృద్ధి ముడిపడి ఉంటుందన్నది ఒక భావన.అందుకే దేశ సమతుల అభివృద్ధి కోసం జనాభా పెంపుదల అవసరంగా గోచరిస్తోంది. సంప్రదాయ కుటుంబ వ్యవస్థలు,ఆర్థికపరిమితులు ఆదాయవ్యత్యాసాలు ప్రస్ఫుటంగా ఉన్న భారత దేశంలో ప్రతిజంట ముగ్గురు సంతానానికి కారకులవ్వాలన్న సూచన ఆమోదయోగ్యం కాకపోవచ్చు. ప్రభుత్వాలే ఆయా కుటుంబాలకు జీవన పర్యంతం ఏవేని ఆర్థిక ప్రోత్సాహకాలు కల్పించే అవకాశముంటేనే ఇలాంటి పిలుపులు విజయవంతమౌతాయేమో ప్రయోగాత్మకంగా చూడాలి.కానీ ప్రస్తుత తరుణంలో భారతీయ సమాజం ఇలాంటి పిలుపులకు పెద్దగా స్పందిస్తుందని అనుకోవడం అత్యాశే అవుతుంది.

వారసత్వంగా సంక్రమించినదానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



డావిన్సి

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### జాప్యానికి అందరూ బాధ్యులే!

**మాజీ** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌పై ఉన్న కేసుల విచారణలోజాప్యానికి కారణాలు చెప్పమనిపన్నెండు సంవత్సరాల తర్వాత సుప్రీంకోర్టు సి.బి.ఐ.ని అడగడం విచిత్రంగా ఉంది!దేశంలో వివిధన్యాయస్థానాల్లో న్యాయమూర్తుల ఖాళీలు 5611 ఉన్నట్లు కేంద్ర న్యాయశాఖా మంత్రి కొద్ది రోజులక్రితం పార్లమెంట్‌కి తెలిపారు! నిజానికి ఈ ఖాళీల భర్తీ చేయడంలోనే అంతులేని జాప్యం జరుగుతుంది. మరిఇందుకు బాధ్యులుఎవరు? లేకుండా కేసుల విచారణ ఎలా ముందుకు సాగుతుంది? అలాగే విచారణ మధ్యలో న్యాయమూర్తి బదలీ అయినా,పదవీ విరమణ చేసినా ఆ కేసు విచారణ మొదటికి వస్తుంది? కొంతమంది జడ్జీలు కేసు విచారణకు వచ్చిన సందర్భంలో నాట్ బిఫోర్ మీ అంటూ విచారణ నుంచి తప్పుకుంటున్నారు! ఈ వెసులుబాటుకి విదేశాల్లో అవకాశంఉందా?అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కేసు విచారణలో ఇంతటి జాప్యం ఉందనే వైనాన్ని ప్రభుత్వం,న్యాయస్థానం విచారించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

### అవినీతిని అరికట్టాలి

**ఇటీవల** ఉభయరాష్ట్రాల్లో కొన్నిలక్షల ప్రజలకు ఎన్నో విషయాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. అత్యంత ఉన్నత అధికార హోదా ఉన్న వ్యక్తులు చాపకింద నీరులా అవినీతి, అధికార దుర్వినియోగంచేస్తూ బయటపడుతున్నారు. రాజును బట్టి రాజ్యం అన్నారు పెద్దలు. ఆ హోదాకివిలువ, ప్రజలకురక్షణ అప్పుడేసాధ్యం. ఏప్రభుత్వమైన ప్రజల సంక్షేమానికి పెట్టిన పథకాలు అమలు బాధ్యత ప్రభుత్వానిదే. వాటిని సరిదిద్దేందుకు ఏదైనా సహేతుక చర్య తీసుకోవచ్చు. అప్పుడే ప్రజాస్వామ్యానికి పరమార్థం అవుతుంది.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### గల్ఫ్‌లో భారతీయుల ఇక్కట్లు

**పొట్టకూటి** కోసం, తన కుటుంబాన్ని పోషించుకోవడం కోసంఏజెంట్ల మాటలునమ్మి, సౌదీఅరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు వెళ్లి భారతీయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి యజమాని ఏమాత్రం మానవత్వం చూపకుండా భారతీయులు చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్న ఈ మధ్యన వార్తపత్రికల్లో ఎక్కువగా వార్తలు వస్తున్నాయి.

-డి. వెంకటరెడ్డి, బెంగళూరు

### రోడ్లపై దృష్టిపెట్టాలి

**అంతరాష్ట్ర** రహదారి అయిన రాయచూర్ రోడ్డుపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టాలి. చాలాచోట్ల రోడ్లు వేసినప్పటికీ అక్కడక్కడ బిటి రోడ్డు వేయకుండా వదిలివేశారు. ముఖ్యంగా పర్ధిపురం నుంచి మధ్యలో రోడ్డుకు మరమ్మత్తులు చేయాలి. పర్ధిపురంలో రోడ్డు అంతా గుంతలమయంగా ఉన్నది. అలాగే అయిజ వచ్చేవరకు పర్ధిపురం మధ్యలో మూడు చోట్ల రోడ్డు అంతా గుంతలమయంగా మారినది. పాలకులు ఈ రోడ్డుపై దృష్టి పెట్టి మరమ్మతులు చేయాలి.

-సాగర్, శాంతినగర్

### పెరుగుతున్న మోసాలు

**గ్రామాలలో** అమాయకులైన ప్రజలను కొంతమందిఆర్థిక మోసాలు చేస్తున్నారు. మాయ మాటలతో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేల రూపాయలు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు.రాజకీయ నాయకుల అండదండ మాకు ఉంది అని పనులు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. ఫోన్ చేస్తే ఎత్తడం లేదు. ఇంటికి వెళితే నిత్యం ఇంటికి తాళం వేసి ఉంటుంది. తిరిగి తిరిగి సంబంధిత బాధితులు విసిగి వేసారిపోతున్నారు. అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు.పోలీసుశాఖ వారు ఇట్టి వారిని గుర్తించి శిక్షించాలి. ఇట్టి సమస్యలపై పోలీస్ స్టేషన్‌లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. ఇట్టి విషయంలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత బాధితుల కోసం న్యాయం చేయాలి.మోసపోయిన వారికి డబ్బులు ఇప్పించాలి. ఇట్టి వాటిపై ప్రత్యేక చట్టం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే

**ఆంధ్రప్రదేశ్** గురించి దేశమంతా గొప్పగా చెప్పుకోవాలన్నా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారి అద్భుత విజయాలు సాధించాలన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే అది సాధ్యపడుతుంది. దేశంలో ఎక్కడికి వెళ్లినా గర్వంగా, తల ఎత్తుకునేలా వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి. విరివిగా పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. పారిశ్రామికీకరణకు ఊతమిచ్చే ఐటీని ప్రోత్సహించాలి. గ్రామాలలో అందమైన కొలను లాంటి చెరువులు పునరుద్ధరించి, రాష్ట్రమంతా మొక్కలు నాటి పచ్చదనం నింపాలి. గాలి కాలుష్యాన్ని తగ్గించాలి.

-ఎన్.జి.రంగారావు, నెల్లూరుజిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్వచ్ఛంద సేవ ఉద్యమంలా సాగాలి

***స్వచ్ఛంద సేవ ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంగా కొనసాగించటానికి ఐరాస కృషి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్‌జివోలు సంస్థలను ప్రోత్సహిస్తు భాగస్వాములను చేస్తూ అన్ని దేశాల్లో స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేస్తూ ఐరాస పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రపంచంలో అంతర్యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు వరదలు భూకంపాలు వైరస్లు సంభవించినప్పుడు వలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యల్లో చిక్కుకున్న వారిని ఆదుకుంటున్నారు. 1985 నుండి ఐరాస లక్షలాది మంది వలంటీర్లతో స్వచ్ఛందసేవను అందిస్తుంది. హెచ్ఐవి/ ఎయిడ్స్ అదుపు ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం భూకంపాలు సునామీ, వరదలు ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, ఘర్షణలు, కరోనా లాంటి మహమ్మారి సమయంలో స్వచ్ఛంద సేవకులు అక్కడికి చేరి బాధితులకు సేవలు అందిస్తున్నారు.***



నేదునూరి కనకయ్య

సేవ త్యాగానికి ప్రతీక,సమాజ మార్పుకు మార్గదర్శి మనిషికి సేవాభావం ఆత్మ సంతృప్తిని ఇస్తుంది. సమాజానికి సేవచేయాలని చాలా మంది చెపుతారు. కాని కొంతమంది మాత్రమే దానిని ఆచరిస్తారు. నేడు స్వచ్ఛందంగా సేవ చేసేవారు ప్రపంచంలో ఎక్కువగానే ఉన్నారు.ఎలాంటి ప్రతిఫలం లేకుండా లాభాన్ని ఆశించకుండా జగతిని జాతినికష్టాల్లో వున్న వారికి ఆపన్నహస్తం అందిస్తూ మేము ఉన్నాము అనే భరోసా భద్రతను అందిస్తూ వారి రక్షణ కొరకుకృషి చేస్తున్న వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. స్వచ్ఛంద సేవకులు చేసే సేవకు విలువకట్టలేం లాభాపేక్ష లేకుండా మానవీయ కోణంలో సేవచేస్తున్న వారికోసం వలంటీర్ల కోసం స్వచ్ఛంద సేవా ప్రాధాన్యత పట్ల అవగాహన చైతన్యం కలిగించి ప్రపంచ శాంతి అభివృద్ధికి మద్దతుగా వలంటీరిజాన్ని మెరుగుపర్చడం కోసం కష్టాల్లో వున్న వారికి ఎలాంటి లాభాపేక్ష లేకుండా వారిని రక్షించేందుకు ముందుకు వస్తున్న సేవలను గుర్తించడం కోసం మానవీయత దృక్పథంతో స్వచ్ఛంద సేవలను విస్తృత పరిచి ప్రపంచ ప్రజలను మోటివేట్ చేయాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి 5 డిసెంబర్ నాడు "అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం" (ఇంటర్ నేషనల్ వలంటీర్స్ డే) ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో నిర్వహిస్తుంది. స్వచ్ఛంద సేవ ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంగా కొనసాగించటానికి ఐరాస కృషి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పలు స్వచ్ఛంధ సంస్థలు ఎన్‌జివోలు సంస్థలను ప్రోత్సహిస్తు భాగస్వాములను చేస్తూ అన్ని దేశాల్లో స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేస్తూ ఐరాస పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రపంచంలో అంతర్యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు వరదలు భూకంపాలు వైరస్లు సంభవించినప్పుడు వలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యల్లో చిక్కుకున్న వారిని ఆదుకుంటున్నారు. 1985 నుండి ఐరాస లక్షలాది మంది వలంటీర్లతో స్వచ్ఛందసేవను అందిస్తుంది. హెచ్ఐవి/ ఎయిడ్స్ అదుపు ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం భూకంపాలు సునామీ, వరదలు ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, ఘర్షణలు, కరోనా లాంటి మహమ్మారి సమయంలో స్వచ్ఛంద సేవకులు అక్కడికి చేరి బాధితులకు సేవలు అందిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి 130 దేశాలలో 86 ఫీల్డ్ యూనిట్లలో ఐరాస వలంటీర్స్ సంఘం ఏర్పడింది. ఐరాస గుర్తించిన 7700 మంది వలంటీర్లు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఏమి జరిగినా అక్కడకు చేరి సేవలు అందిస్తున్నారు. వీరిలో 80 శాతం మంది అభివృద్ధి చెందిన దేశాల నుండి సేవలు అందిస్తున్నారు. మిగతావారు సమస్యలు ఎదుర్కొంటున్న




దేశాలకు చెందిన వారు ఉన్నారు. 2000సం॥ నుండిఐరాస ఆన్లైన్ వలంటీర్స్ విభాగం అందుబాటులోకి వచ్చింది. ఈ విభాగం ఫ్రెంచ్ స్పానిష్, ఇంగ్లీష్ భాషల్లో "ఆన్లైన్ సేవలు "అందించే వలంటీర్స్ పని చెస్తున్నారు. 2014లో16.134 సందర్భాలలో వలంటీర్లు విశేష సేవలు అందించారు. వలంటీర్స్ స్వచ్ఛందంగా ప్రపంచ వ్యాప్తంగా సామాజిక ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచంలో ఉన్న పేదరికం నిరక్షరాస్యత, ఆర్థిక అసమానతలు సామాజిక అసమానతలను స్త్రీ పురుష వివక్ష ఆకలి చావులు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన లింగ వివక్ష ఉమెన్ ట్రాఫికింగ్, బానిసత్వ నిర్మూలన పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ ప్రకృతి వైపరీత్యాలనుండి ప్రజలను రక్షించడం. వైద్య, ఆరోగ్య సేవలు అందించడం జాతీయ అంతర్జాతీయ ఉపద్రవాల నుండి ప్రజలను ఆదుకోవడం పునరావాస సౌకర్యాల ఏర్పాటులో వలంటీర్స్ గణనీయమైన సేవలు అందిస్తున్నారు. వలంటీర్లు స్వచ్ఛంద సేవా ద్వారా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రజలను భాగస్వాములను చేసి ప్రభుత్వ పతకాల ఫలితాలు ప్రజలకు చేరవేయడంలో వారధిగా "సమన్వయ కర్తలు' గా పనిచేస్తూ సామాజిక ఆర్థిక మార్పుకు కృషిచేస్తున్నారు. సమాజ అభివృద్ధిలో ప్రజలను స్వచ్ఛందంగా పాల్గొనేవిధంగా మోటివేట్ చేయడం. మానవ వనరుల వికాసం నైపుణ్యాభివృద్ధి సాంకేతిక వృద్ధి సమాచార విస్తరణ, మెరుగైన ఆరోగ్య వ్యవస్థ కొరకు స్వచ్ఛంద సేవకులు విశేష కృషిచేస్తున్నారు. ప్రపంచాన్ని వేధిస్తున్న 8 సమస్యలను మిల్లినియమ్ డెవలప్మెంట్ గోల్స్ సాధించడంలో వలంటీర్స్ పాత్రగుర్తించింది. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాప్తి అడ్డుకోవడం ,సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ప్రాథమిక విద్య అభివృద్ధి, మొదలగు సమస్యల పరిష్కారానికి వలంటీర్లు చేస్తున్న కృషి అనన్య సామాన్యమైంది. యూరప్‌లో వలసలు,పేదరికం మౌలిక వసతుల కొరత వున్నప్రాంతాల్లో వలంటీర్స్ సేవలు ఎంతో అవసరం. వలెంటరుగా పని చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తి కలిగించడం సమాజ సేవలో ఇతరులను భాగస్వాములను చేయడం ఈ ఏడాది ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా దినోత్సవం లక్ష్యం" గ్లోబల్ ఆఫ్ లాస్ గివ్ వలంటీర్స్ ఏ హ్యాండ్" అందుకే స్వచ్ఛంధ సేవకు చేయూతనిద్దాం.బాధితులకు బాసటగా నిలుదాం. సోషల్ వర్క్‌ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి. కేంద్ర రాష్ట్రస్థానిక ప్రభుత్వాలు,పాఠశాల కళాశాల స్థాయిలో స్వచ్ఛంద సేవా గుణం విద్యార్థుల్లో పెంపొందించడం కోసం విద్యార్థులను సోషల్ వర్క్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలోభాగస్వాములను చేసే పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టాలి. ప్రభుత్వం పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలు మహిళా యువజన సంఘాలు వ్యాపార వర్తక సంఘాలు స్వచ్ఛంధ సేవాను ఒక ఉద్యమంగా కొనసాగించాలి. విశ్వమానవ సౌభ్రాతృత్వం తో మానవాభివృద్ధికై జరిగే కృషిలో స్వచ్ఛంద సేవా వాలంటీర్స్ క్రియాశీలక పాత్ర పోషించి సమాజానికి దశ దిశ నిర్దేశకులుగా నిలువాలని ఆశిద్దాం.యువత రాజకీయ రంగంలో భాగస్వాములై మెరుగైన సమాజనిర్మాణానికి ఉద్యమిస్తారని ఆశిద్దాం. ●

# రాష్ట్రంలో మరిన్ని మహిళా జైళ్లు అవసరం

ముచ్కుర్ సుమన్ గౌడ్

సాధించుకున్న రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర రక్షణ వ్యవస్థలో,నేరాలను అదుపు చేసే సంస్కరణలుచేసి నేరస్తులను సక్రమంగామార్చే వ్యవస్థలో పోలీస్ శాఖతోపాటు జైళ్లశాఖ కూడా ముఖ్యమైన శాఖ. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొనినేరాలను అదుపు చేస్తూ శిక్షపడిన వారిని సంస్కరణ చేస్తూ రాష్ట్రాన్ని సురక్షితంగా ఉంచేలా భవిష్యత్తు చర్యలు అవసరం. కాబట్టి ఉమ్మడి రాష్ట్రంలో జైళ్లశాఖలో అనేక ఇబ్బందులుఎదుర్కొన్న స్వరాష్ట్రంలో ఇంకా సమస్యలు కొన్ని తీరడంలేదు. జనాభాకి తగ్గట్టుగా రాష్ట్రంలో జైళ్ల అభివృద్ధి అవసరం కాబట్టి మహిళలకు ప్రత్యేక జైలు హైదరాబాద్ నగరంలో మాత్రమే ఉంది. తర్వాత వరంగల్ జైలు కూల్చివేసిన తర్వాత అనేక ఇబ్బందులు ఏర్పడినవి. సిబ్బందికి మహిళా ఖైదీలను వరంగల్ నుండి హైదరాబాద్‌కుతరలించడంతో స్పెషల్ మహిళా జైలులో ఖైదీలసంఖ్య ఎక్కువ పెరిగింది. జైళ్ల శాఖ అధికారులు నర్సంపేటలో సబ్‌జైలుని మహిళలకి కేటాయించడం జరిగింది. కానీ వరంగల్ జైలు కూల్చివేసిన నష్టాన్ని అది భర్తీ చేయలేకపోతుంది. హైదరాబాద్ రేంజ్‌లో ప్రత్యేక మహిళా జైలు ఉంది. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల వారికి ఉద్యోగులకు సిబ్బందికి ఖైదీలకు సౌకర్యంగా ఉంది. కానీ వరంగల్ రేంజ్‌లో ప్రత్యేక మహిళా జైలు లేకపోవడంతో ఉమ్మడి నిజామాబాద్ అదిలాబాద్, కరీంనగర్ వంటి జిల్లాలో ఉన్నసిబ్బందికి, ఖైదీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కాబట్టి నర్సంపేటలో మహిళల కోసం సబ్ జైల్ ఏర్పాటు చేసినా అది రాష్ట్రబార్డర్‌లో ఉన్నది. సిబ్బందికి శిక్ష పడిన ఖైదీలకు కూడా దూరమే. కాబట్టి కరీంనగర్‌లో లేదా నిజామాబాద్‌లో ప్రత్యేక మహిళా సెంట్రల్ జైలు ఏర్పాటు సిబ్బందికి, శిక్ష పడిన ఖైదీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వరంగల్ రేంజ్ పరిధిలో గల కొన్ని సబ్ జైళ్లు మూసివేసినారు అందులో అన్ని సౌకర్యాలు బస్టాండ్ కి దగ్గరలో ఉన్నజైలు ఆర్మూర్ సబ్‌జైలు కాబట్టి నిజామాబాద్‌ని సెంట్రల్ జైలు చేసిన అది నిజామాబాద్ నగరానికి దూరంగా ఉండటంతో మహిళా సిబ్బందిని కేటాయించిన ఇప్పటివరకు జైళ్ల శాఖ మహిళా ఉద్యోగులు అక్కడ విధులు నిర్వహించడం లేదు. అంటే నిజామాబాద్ సెంట్రల్ జైలు మహిళా సిబ్బందికి ఏమి ఉపయోగకరంగా లేదు. కాబట్టి నగరానికి దూరంగా ఉండటంతో అక్కడ మహిళ ఉద్యోగులు విధులు నిర్వహించడానికి ఇష్టపడటం లేదు. అక్కడ నియామకమైన సిబ్బంది అటాచ్మెంట్‌లతో ఇన్ని రోజులు వేరే జైల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇన్ని రోజులు అక్కడ మహిళా ఖైదీలను మహిళ హోంగార్డులతోనే అక్కడమహిళా జైలు నడిపిస్తున్నారు. జైళ్ల శాఖకి సంబంధించిన మహిళలు ఒక్కరు కూడా నిజామాబాద్ సెంట్రల్ జైల్లో ఎవరు విధులు నిర్వహించడం లేదు. కాబట్టి ప్రభుత్వం జైళ్ల శాఖ అధికారులు ఆలోచన చేసి అన్ని వసతులు ఉన్నా నిజామాబాద్ సెంట్రల్ జైలు పరిధిలోగల ఆర్మూర్ సబ్ జైలు ని మహిళా ప్రత్యేక జైలుగా అభివృద్ధి చేయాలి. నిజామాబాద్ సెంట్రల్ జైలుని పూర్తిగా పురుషులకు కేటాయించి అర్మూర్ సబ్ జైలు ని మహిళా జైలుగా ఏర్పాటు చేస్తే అన్ని విధాలుగా అభివృద్ధి అవుతుంది. ఆర్మూర్ మహిళా సబ్ జైలుగా ఏర్పాటు చేస్తే మూసేసిన సబ్ జైలుని కూడా తెరిచినట్లు అవుతుంది. భవిష్యత్తులో అభివృద్ధి కోసం జైళ్లశాఖ భూములను కాపాడుకోవాలి. ఇప్పటికే గతంలో ఎన్నో భూములను జైళ్ల శాఖ కోల్పోవాల్సి వచ్చింది. కాబట్టి నగరం మధ్యలో ఉన్న ఆర్మూర్ సబ్ జైలు స్థలంని కూడా వేరే శాఖలకి కేటాయించక ముందే జైలు శాఖ అధికారులు ప్రభుత్వంతో చర్చలు జరిపి మూసేసిన ఆర్మూర్ సబ్ జైలును తిరిగి ప్రారంభం చేయాలి. పోలీస్ శాఖలో ఎంతో కీలకంగా పనిచేసిన మహిళా ఉన్నతాధికారిని జైళ్ల శాఖకు డైరెక్టర్ జనరల్ అధికారిగా నియామకమైన నుండి జైళ్ల శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తున్నారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకొని సిబ్బంది, ఖైదీల సమస్యలను పరిష్కరించడంలో జైళ్లశాఖ అభివృద్ధిలో కీలకంగా మారుతున్న సందర్భంగా ఉన్నత అధికారిగా ఉన్నప్పుడే మహిళా సిబ్బందికి న్యాయం చేసేవిధంగా భవిష్యత్తు అభివృద్ధి దృష్టిలో ఉంచు కొని భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలు సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. పోలీస్ నియామక బోర్డు ద్వారా జైళ్ల శాఖ సిబ్బందిని నియమిస్తున్నారు. అందరు మాదిరిగానే రాసే పోటీ పరీక్ష ఒక్కటే పరిగెత్తిన పరుగు ఒక్కటే. వేసుకున్న యూనిఫామ్ ఒక్కటే, కానీ పోలీసు సిబ్బందికి ఉండే ఆరోగ్య భద్రత జైళ్ల శాఖ సిబ్బందికి లేదు. ఏడాదికి ఒకసారి ఇచ్చే యూనిఫామ్ అలవెన్స్, పైసలు పోలీస్ సిబ్బందితో పోలిస్తే జైళ్ల శాఖ సిబ్బందికి చాలా తక్కువగా ఇస్తున్నారు. నియామకం ఒక్కటే కానీ నిబంధనలు వేరు. పేరుకే ప్రభుత్వ ఉద్యోగం కానీ ఆరోగ్య సమస్య వస్తే భద్రత లేని బ్రతుకులు వారివి కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి జైళ్ల శాఖ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పించాలి. అన్ని శాఖ లకు ఇచ్చినట్లే యూనిఫామ్‌లు, అలవెన్స్ పెంచాలి. ●

# మనం తాగుతున్నది జలమా! గరళమా?

సిద్ధగౌని సుదర్శన్

భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవి పుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతి పెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80 శాతం జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశ జనాభాలో 80శాతానికి పైగా ప్రజలు భూమి నుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్ శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగు నీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయట పెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతో ఉన్న భూగర్భ జలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషంనగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగు నీటికి ప్రధాన వనరులు చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సివస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019 లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81కోట్ల కుటుంబాలకు కుళాయి నీటినిసరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా,అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీని కింద, వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, కాబట్టి ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్రప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర



ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.భారత దేశ వ్యాప్తంగా జనాభా తాగుతోన్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన ముఖ్య అంశాలివి. 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది.16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భజలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము,సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధికఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీవ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది.నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్నప్రేగులలో వ్యాపించే హైపర్‌ప్లాసియాకు కారణమవుతుంది. ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. త్రాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశ జనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవైశాతం దేశ జనాభా నీళ్లు లేక నానా యాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షలమంది చనిపోతున్నారని గతంలో నీతి ఆయోగ్ ఆవేదన వెలిబుచ్చింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సీడబ్ల్యుఎంఐ) రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లోఉంది. ఈ క్రైసిస్ నుంచి బయటపడటానికి సర్కార్‌వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధ ప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ని పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలామంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతిఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ని సీడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ని అదేవిధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ●

# పిఎస్ఎల్వి-సి59 ప్రయోగం వాయిదా

## • సాంకేతిక వైఫల్యమే కారణం • నేటి సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగిస్తాం: ఇస్రో • ఉపగ్రహ శ్రేణి ప్రోబా3లోనే సమస్య?



**శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం 4.08 గంటలకు జరగాల్సిన పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టాల్సి ఉంది. అయితే ఈసా ఉపగ్రహ శ్రేణి ప్రోబా3లో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయోగాన్ని 28 నిమిషాల ముందు నిలిపివేశారు. పిఎస్ఎల్వి-సి59 కౌంట్ డౌన్‌ను కూడా శాస్త్రవేత్తలు ఆపేశారు. ఈసా శాస్త్రవేత్తలు తమ ఉపగ్రహంలో సాంకేతిక లోపాన్ని గుర్తించి సకాలంలో ప్రయోగాన్ని వాయిదా వేయడం వల్ల ఇస్రోకు కూడా ఎంతో మేలయింది. పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగానికి సంబంధించి మంగళవారం మధ్యాహ్నం నుంచి కౌంట్‌డౌన్‌ను ప్రారంభించారు. రెండు, నాలుగు దశలలో ద్రవ ఇంధనాన్ని దాదాపు నింపేశారు. అనంతరం ఈ ప్రయోగ వీక్షణకు మిషన్ కంట్రోల్ సెంటర్లో శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఇస్రో పిలుపు మేరకు దూర ప్రాంతాల నుంచి సైతం వచ్చిన సందర్శకులు వీక్షకుల గ్యాలరీలో ఆకాశం వైపు చూస్తున్నారు. అదే సమయాన ప్రయోగం వాయిదా పడినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రయోగాన్ని తిరిగి గురువారం సాయంత్రం 4.12 గంటలకు జరుపుతామని ఇస్రో ప్రకటించింది. వాస్తవానికి బుధవారం ఉదయం నుంచే ఇక్కడ చిరు జల్లులతో మొదలై ఒక దశలో భారీ వర్షం కూడా కురిసింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆన వాయితీగా శ్రీహరికోట సమీపంలోని సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయానికి దర్శనం కోసం వచ్చినప్పుడుకూడా గొడుగులతోనే ఆయన ప్రవేశించారు. ఈ వర్షం కారణంగా ప్రయోగం ఆపేది లేదని కూడా ఛైర్మన్ స్పష్టం చేశారు. అయితే అనంతరం వర్షం కారణం కాకుండా సాంకేతిక లోపంవలన పిఎస్ఎల్వి-సి59 వాయిదా పడింది. దీనితో అటు యూరోపియన్ శాస్త్రవేత్తలు, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు, సందర్శకులు సైతం నిరాశ చెందారు. వర్షాన్ని తట్టుకొని ఎంతో దూరం నుంచి తరలివచ్చిన విద్యార్థులు చివరికి ఉసూరుమంటూ వెనుతిరగక తప్పలేదు.

**రాకెట్ ప్రయోగాలు వాయిదాలు కొత్త కాదు**

శ్రీహరికోట నుంచి గతంలో కూడా కొన్ని రాకెట్ ప్రయోగాలు చివరి నిమిషంలో వాయిదా పడ్డాయి. అయితే విదేశీ ఉపగ్రహంలో సాంకేతిక లోపం కారణంగా చివరి క్షణాల్లో వాయిదా పడిన సంఘటన ఇదే కావడం విశేషం. గతంలో కౌంట్‌డౌన్ సమయంలో తలెత్తిన అవరోధాలు, కొన్ని కీలక సమయాల్లో లీకేజిలు వంటివి గుర్తించి ప్రయోగాలు వాయిదా వేశారు. 2001లోజిఎస్ఎల్వి తొలిప్రయోగం ఇదేవిధంగా వాయిదా పడింది. ఆఖరు క్షణాల్లో రాకెట్లో ఏర్పాటు చేసి ఉన్న సూపర్ కంప్యూటర్ గుర్తించి ఆ ప్రయోగాన్ని నిలిపివేసింది. అప్పట్లో అంతరిక్ష శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం షార్‌ను చేరుకుని స్వయంగా సాంకేతిక లోపాన్ని సరిదిద్ది మూడువారాల్లో తిరిగి విజయవంతంగా ప్రయోగించేలా చేశారు. అనంతరం కూడా కొన్ని పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగాలు కూడా శాస్త్రవేత్తలు వాయిదాలు వేసి మళ్లీ విజయవంతం చేశారు. ఈ ప్రయోగం సైతం గురువారం సాయంత్రం సక్సెస్ చేసి తీరుతామని శాస్త్రవేత్తలు గట్టి ధీమాతో ఉన్నారు.




## బిబిసి ప్రభావశీలుర మహిళల్లో పూజాశర్మ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ప్రపంచ ప్రసిద్ధ టివి బిబిసి ఈ ఏడాది విడుదల చేసిన వందమంది స్ఫూర్తిదాయక, ప్రభావశీలుర మహిళల జాబితాలో పూజా శర్మ అనే మహిళస్థానం సాధించింది. మూడేళ్లలో ఇప్పటివరకూ ఆమె నాలుగువేలకుపైగా మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, ఒలింపిక్ అథ్లెట్లు రెబెకా ఆంద్రేడ్, అల్లిసన్ ఫెలిక్స్, భారత స్టార్ రెజ్లర్ వినేశ్‌ఫొగట్ వంటి వారు ఈ జాబితాలో ఉన్నారు. పూజా శర్మ 1996 జులై ఏడున ఢిల్లీలోని ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. 2022లో వారి కుటుంబంలో అనూహ్య ఘటన జరిగింది. అనారోగ్యం బారినపడి తన తల్లి ప్రాణాలు విడిచింది. దీనికితోడు తన అన్నను పాతకక్షలతో ఆమె కళ్లముందే దారుణంగా హత్యచేసారు. ఆ షాక్‌లో ఆమె తండ్రి కోమాలోకి వెళ్లిపోయారు. తన సోదరుడి అంత్యక్రియలు చేయడానికి ఎవరిని అడిగినా ముందుకురాలేదు. దీనితో ఆమే స్వయంగా అంత్యక్రియలు నిర్వహించింది. అప్పటినుంచి ఎవ్వరయినాసరే వారికి అంత్యక్రియలు తానే నిర్వహించాలని ధృఢ నిర్ణయం తీసుకుంది. మృతులు ఏమతానికి చెదినవారైతే ఆ సాంప్రదాయం ప్రకారమే దహన సంస్కారాలు నిర్వహిస్తోంది. బ్రైట్‌ది సోల్ ఫౌండేషన్‌పేరిట ఎన్జీవో స్థాపించింది.

పర్యావరణ సంక్షేమం, వృద్ధాప్య సంరక్షణ, అనాథ పిల్లలకు నివాసం విద్య వంటి వాటికోసం ఈఎన్జీవో కృషిచేస్తోంది. హెచ్ఐవి కౌన్సిలర్ ఉద్యోగం త్యజించింది. తాతయ్య సైనికుడి విదులు నిర్వహించారు. ఆమె అమ్మమ్మకు పింఛన్‌వస్తుంది. ఆసొమ్ము మరికొందరి ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పూజకు ఇన్‌స్టాలో 3.50 లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు.




## హెచ్1బి వీసాలపై ఇమిగ్రేషన్ తాజా అప్‌డేట్

**న్యూఢిల్లీ,డిసెంబరు 4:** భారతీయులంతా ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసే హెచ్‌వన్‌బీ వీసాలకు సంబంధించిన అప్‌డేట్ అమెరికా ఇమిగ్రేషన్‌శాఖ విడుదలచేసింది. హెచ్‌వన్‌బికి ఎంపిక కానివారికి మరికొన్ని రోజుల్లో ఆన్‌లైన్‌లో సమాచారం అందిస్తామని తెలిపింది. వీటిని పంపించడం పూర్తయిన తర్వాత ఎంపికకానివారికి స్టేటస్ సందేశాలు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంచుతామని వెల్లడించింది. హెచ్‌వన్‌బి వీసా పిటిషన్ దాఖలుప్రక్రియ ఈ ఏడాది జూన్30తో ముగిసింది. అయితే 30వ తేదీ ఆదివారం కావడంతో జులై ఒకటిన దాఖలయిన పిటిషన్లను కూడా గడువులోగా దరఖాస్తు చేసినట్లుగానే పరిగణిస్తామనియుఎస్‌సిఐఎస్ వెల్లడించింది. వీసాపరిమితినుంచి మినహాయింపు కలిగిన పిటిషన్ల స్వీకరణ పరిశీలన కొనసాగుతుందని స్పష్టంచేసింది. ముఖ్యంగా హెచ్‌వన్‌బి వీసాతో అమెరికాలోపనిచేస్తున్న నిపుణుల ఉద్యోగ నిబంధనలు సంస్థ మార్పువంటి తదితర కారణాలతో దాఖలుచేసే పిటిషన్లను అనుమతిస్తామని తెలిపింది. వివిధ దేశాలకు చెందిన వృత్తినిపుణులసేవలు వినియోగించుకోవాలని భావించే అమెరికా సంస్థలు వీసాలను స్పాన్సర్‌చేస్తాయి. ఇందుకోసం ప్రతి ఏటా 85 వేల హెచ్‌వన్‌బి వీసాలను అమెరికా జారీ చేస్తోంది. వీటిలో 65 వేల వీసాలు రెగ్యులర్ పరిమితికిందకాగా మరో 20 వేల వీసాలను తమ దేశంలో అడ్వాన్స్ డిగ్రీలుచేసినవారికి మాత్రమే ఇస్తుంది. అయితే గూగుల్, ఇన్ఫోసిస్, అమెజాన్, ఐబిఎం వంటి సంస్థలు దిగ్గజ అమెరికన్ సంస్థలు ఈ వీసాల సంఖ్యను ఇటీవల తగ్గించుకుంటున్నట్లు డేటా వివరాలు స్పష్టంచేస్తున్నాయి.

# సంభాల్ సరిహద్దుల్లో రాహుల్ నిలిపివేత



**ఘజియాబాద్, డిసెంబరు 4:** పురావస్తుశాఖ సర్వేచేస్తున్న సంభాల్ మసీదు ప్రాంతంలో పర్యటించేందుకు వెళుతున్న ఎఐసిసి నాయకుడు లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్‌గాంధీని పోలీసులు నిలువరించారు. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అవుతుందని అందువల్లనిషేధిత ప్రాంతంలోనికి అనుమతులు ఇవ్వడంలేదని పోలీసులు తెలిపారు. ఘాజిపూర్ సరిహద్దుల్లోనే బుధవారం రాహుల్‌ను అడ్డగించారు. తాను ఒక్కడినే సంభాల్‌కు వెళతానన్నా కూడా పోలీసులు అనుమతించలేదని ఆరోపించారు. ఒక విపక్ష నాయకుడిగా తనను అనుమతించాలని, ఆప్రాంతంలో పర్యటించేందుకు తనకు రాజ్యాంగపరమైన హక్కు ఉందని అన్నారు. రాహుల్‌తోపాటు వయనాడ్ ఎంపి ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఆయన వెంట సంభాల్‌కు బయలుదేరితే ఘాజిపూర్ సరిహద్దుల్లోనే అడ్డుకున్నారు. ప్రియాంకమాట్లాడుతూ రాహుల్‌గాంధీ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నారని, ఆయనకు ఆప్రాంతం సందర్శించే హక్కు రాజ్యాంగపరంగా సంక్రమించిందేనని, బాధిత కుటుంబాలను కలుసుకునేందుకు ఆయను అనుమతించాలని అన్నారు. సంభాల్‌లో నిషేధాజ్ఞలు ఉన్నాయని అందువల్లనే ఆయన్ను నియంత్రించామని జిల్లా పోలీస్ అధికారులు చెపుతున్నారు. తాను ఒక్కడినే సంభాల్‌కువెళ్లేందుకు సిద్ధమేనని అయినా కూడా తనను అడ్డగించారని రాహుల్ ధ్వజమెత్తారు.

ప్రియాంకతో పాటు ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘాజిపూర్ సరిహద్దులకు బుధవారం ఉదయమే చేరుకున్నారు. అప్పటికే అక్కడ భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. బారికేడ్లు ఏర్పాటుచేసి వీరి కాన్వాయ్‌ను ముందుకు పోకుండా అడ్డుకున్నారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బిఎన్ఎస్ఎస్ పరిధిలోసెక్షన్ 163 ప్రకారం నిషేధిత ఆంక్షలున్నాయని, అందువల్ల ఆయన్ను అనుమతించలేమని అధికారులు వెల్లడించారు. సంభాల్ జిల్లా మేజిస్ట్రేట్ రాజేంద్ర పెన్సియా ముందురోజే గౌతమ్‌బుద్ధనగర్, ఘజియాబాద్ ఎస్పీలకు లేఖరాసారు.

అమ్రోహా, బులంద్‌షహర్‌జిల్లాల్లో నిషేధిత ఆంక్షలు ప్రవేశపెట్టాలనికోరారు. కలెక్టర్‌జారీ చేసిన నిషేధిత ఉత్తర్వులతోనే తాము రాహుల్ గాంధీ బృందాన్ని యుపి గేట్‌వద్ద అడ్డగించినట్లు ఘజియాబాద్ పోలీస్ కమిషనర్ అజయ్‌మిశ్రా తెలిపారు. గతనెల 19వ తేదీ నుంచి సంభాల్ మసీదువద్ద ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ముఘల్‌ప్రాంత మసీదును సర్వేచేయాలని కోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో ఈ ఘర్షణ ప్రనారంభం అయింది. హరిహర్ దేవాలయాన్ని కూల్చివేసి మసీదునిర్మించారని ఆరోపణలున్నాయి. షాహి జమ ఆ మసీదులో రెండోసారి సర్వేజరుగుతున్న సందర్భంగానే ఘర్షణలు చెలరేగాయి. నలుగురు చనిపోయారు. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు.

# 2025లో వ్యోమగాములు లేని గగన్‌యాన్

## షార్ నుంచే రోబోతో అంతరిక్ష యానం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మొదటి భాగంలోనే వ్యోమగాములు లేని గగన్‌యాన్ ప్రయోగం శ్రీహరికోట నుంచి జరుపుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన సూళ్లూరుపేటలో మీడియాతో మాట్లాడారు. పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం ఒక భిన్నమైనదని ఆయన చెప్పారు. గతంలో సూర్య పరిశోధనల కోసం ఆదిత్య-ఎల్1ను ఇస్రో స్వయంగా రూపొందించి ప్రయోగించిందని, లాగ్రాంజ్ పాయింట్ వద్ద ఆదిత్య ఇప్పటికీ సూర్య పరిశోధనలు చేస్తోందన్నారు. ప్రస్తుతం పూర్తి కమర్షియల్ ఉపగ్రహాలు యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ప్రోబా3ని శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నామని, ఇది కూడా సూర్యుని రహస్యాలు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఎన్ఎస్ఐఎల్ సహకారంతో ఈ ఒప్పందం కుదిరి విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నామని సోమనాథ్ చెప్పారు. ఈ ప్రయోగం ప్రత్యేకమైనదని, భూమికి 60వేల కిలోమీటర్ల దూరంలోని అంతరిక్ష కక్ష్యలో మొట్టమొదటిసారి ప్రవేశిస్తుందన్నారు. అంతదూరం నుంచి కూడా శాస్త్రవేత్తలకు విలువైన సమాచారాన్ని అందించే ఉపగ్రహం ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే షార్ నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్‌ను ప్రయోగిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి శాటిలైట్ తయారవుతుందన్నారు. అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఇస్రో స్వయంగా రూపొందిస్తోందని, భవిష్యత్‌లో చంద్రయాన్‌కు సంబంధించి మరిన్ని ప్రయోగాలు ఉంటాయని కూడా ఛైర్మన్ ఈ సందర్భంగా చెప్పారు.

# ఇజ్రాయెల్ దళాలు పాలస్తీనా నుండి వైదొలగాలి



## ఐరాస సర్వసభ్య సమావేశంలో తీర్మానం

**న్యూయార్క్, డిసెంబరు 4:** తమ భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించుకోవడం చట్టవిరుద్ధమని ప్రకటించాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని పాలస్తీనా కోరుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్ దళాలు వీడాలంటూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారు. 1967 నుంచి తూర్పు జెరూసలెం సహా పలు ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించడంపై శాంతియుత పరిష్కారం కోరుతూ ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానంపై ఐక్యరాజ్యసమితిలో ఓటింగ్ నిర్వహించారు. కాగా దీనికి అనుకూలంగా భారత్‌తో సహా 157 దేశాలు ఓటు వేశాయి. అమెరికా, ఇజ్రాయెల్, అర్జెంటీనా సహా ఇతర 8 దేశాలు ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేశాయి. కాగా ఉక్రెయిన్, ఉరుగ్వే, పరాగ్వే, జార్జియా, ఈక్వెడార్, చెకియా, కామెరూన్ వంటి దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు పలికి, శాశ్వత శాంతిని నెలకొల్పాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారత్ పునరుద్ఘాటించింది. ఇజ్రాయెల్ ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో సైనిక దాడులు, విధ్వంసం, ఉగ్రవాద, హింసాత్మక చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఈ తీర్మానం స్పష్టం చేసింది. ఆ ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేసింది. 1947లో అప్పటికి బ్రిటిష్ పాలనలో ఉన్న పాలస్తీనాకు రెండుగా విభజించి అరబ్బులకు పాలస్తీనా, యూదులకు ఇజ్రాయెల్ ఏర్పాటు చేయాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించింది. అప్పటికి బ్రిటిషర్ల అధీనంలో ఉన్న భూభాగంలో 55 శాతం ఇజ్రాయెల్‌కు, 45 శాతం పాలస్తీనాకు ఇవ్వాలని నిర్ణయించారు. యూదులు ఈ ప్రతిపాదనకు అంగీకరించగా, పాలస్తీనావాసులు ససేమిరా అన్నారు. దీంతో ఐక్యరాజ్యసమితి ప్రతిపాదన అమలుకు నోచుకోలేదు.

ఇంతలో ఇజ్రాయెల్ యూదులు అధికంగా ఉండే ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది. వెంటనే చుట్టూ ఉన్న ఇతర అరబ్ దేశాలతోపాటు పాలస్తీనీయులు ఇజ్రాయెల్‌పై యుద్ధం ప్రకటించారు. ఆ యుద్ధంలో ఇజ్రాయెల్ నెగ్గి మరింత భూభాగాన్ని సొంతం చేసుకుంది. తర్వాత జరిగిన అరబ్ యుద్ధాల్లోనూ విజయం సాధించడంతో ఇజ్రాయెల్ భూభాగం పెరుగుతూ పోయింది. పాలస్తీనీయులు ఇజ్రాయెల్‌లో వెస్ట్ బ్యాంక్, గాజాలాంటి కొన్ని ప్రాంతాలకే పరిమితం కావాల్సి వచ్చింది. పాలస్తీనా, ఇజ్రాయెల్‌ల మధ్య సరిహద్దుల విషయంలో ఘర్షణలు చెలరేగాయి.

దీంతో 57 ఏళ్ల క్రితం ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్న తమ భూభాగాలను తిరిగి అప్పగించి ప్రత్యేక దేశంగా పాలస్తీనాను ఏర్పాటు చేయాలని ఆ దేశం కోరుతోంది. కాగా ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది.

# 36 యేళ్ల జైలుజీవితం నుంచి 104 యేళ్ల వృద్ధుడికి విముక్తి



**కోల్‌కత్తా, డిసెంబరు 4:** సుదీర్ఘకాలం జైలుశిక్ష అనుభవించిన శతాధిక వృద్ధుడికి విముక్తి లభించింది. పశ్చిమబెంగాల్‌లోని మాల్దా కరెక్షనల్ హోంనుంచి 104 ఏళ్ల ఖైదీకి జైలుజీవితంనుంచి విముక్తి లభించింది. ఇపుడు తన కుటుంబంతో కలిసి తోటమాలిపనులు చేసుకుంటానని చెపుతున్నాడు. రస్కిత్ మోండల్ 36 యేళ్లక్రితం అంటే 1988లో ఒక భూవివాదంలో తనసోదరుడిని హత్య చేసిందుకుగాను జైలుశిక్ష పడింది. ఏడాది పాటు బెయిల్‌పై ఉన్నప్పటికీ తిరిగి మళ్లీ జైలుకు వెళ్లాడు. సెషన్స్‌కోర్టు, హైకోర్టు ఆతని అభ్యర్థనలను తిరస్కరించడంతో మళ్లీ జైలుకే వెళ్లాల్సి వచ్చింది. మాల్దాజిల్లాలోని మానిక్‌చక్‌ప్రాంతానికి చెందిన మోండల్ జైలుబయట మీడియాతో మాట్లాడుతూ ఇక తన పూర్తికాలాన్ని తోటమాలిపనికి మొక్కలు పెంచడానికి కుటుంబసభ్యులతో గడిపేందుకు వెచ్చిస్తానని చెప్పాడు. తనకు ఇపుడు 108 ఏళ్లని చెపితే ఆయన కుమారుడు మాత్రం 104 ఏళ్లని చెప్పాడు. జైలు అధికారులు కూడా 104 ఏళ్లు అని నిర్ధారించారు. అయితే తనకు ఎన్నేళ్లు జైలులో ఉన్నానన్నది చెప్పలేనని వృధాప్యం వల్ల గుర్తులేదన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో తన తండ్రి విడుదలయ్యారని మోడల్‌కుమారుడు చెప్పాడు. కొన్నేళ్ల జైలుశిక్ష తర్వాత ప్రతి ఖైదీకి విముక్తి పొందే హక్కు ఉందని జైలుజీవితంలో మంచి రిమార్కులు సాధిస్తే సత్వర విడుదలకు వీలవుతుందన్నారు. అందువల్లనే సుప్రీం తన తండ్రిని విడుదలచేసిందన్నారు. శతాధికవృద్ధులు అత్యంత అరుదుగా మాత్రమే జైలులో ఉంటారని ఈసందర్భంగాజైలు అధికారులు తెలిపారు.




## భారత్ విదేశీరుణం 647 బిలియన్ డాలర్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** భారత దేశ విదేశీ రుణం 31 బిలియన్‌డాలర్లుపెరిగి మొత్తం రుణం 646.79 బిలియన్ డాలర్లకు చేరిందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. 2022లో వడ్డీచెల్లింపులు 15.08 బిలియన్ డాలర్లనుంచి పెరిగి 2023లో అదికాస్తా 22.54 బిలియన్ డాలర్లకు పెరిగిందని బ్యాంకు వివరించింది. 2023లో దీర్ఘకాలిక రుణస్టాక్‌లు ఏడుశాతం పెరిగి 498 బిలియన్ డాలర్లకు చేరుకోగా 2023లో స్వల్పకాలిక రుణస్టాక్‌లు స్వల్పంగా క్షీణించి 126.32 బిలియన్ డాలర్లకు చేరినట్లు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది.

ఈ నివేదికలోనే ఎగుమతుల్లో బాహ్యారుణ స్టాక్ 80శాతం వరకూ ఉంది. 2023 ఎగుమతుల్లో రుణసర్వీసింగ్‌కింద చూస్తే పదిశాతం వరకూ మాత్రమే ఉన్నట్లు ప్రపంచ బ్యాంకు సంతృప్తి వ్యక్తంచేసింది. ప్రపంచ బ్యాంకు విడుదలచేసిన అంతర్జాతీయ రుణనివేదికలో నికర రుణాలలు 33.42 బిలియన్ డాలర్లు ఒక్క ఏడాదిలోనే ఉన్నాయి. 2023లో నిరకంగా ఈక్విటీల్లోకి విదేశీ రుణాలు 46.94 బిలియన్ డాలర్లకు చేరినట్లు బ్యాంకు తన నివేదికలో స్పష్టంచేసింది.

# దక్షిణకొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం

**సియోల్, డిసెంబరు 4:** దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్‌పై ఆదేశ పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. పార్లమెంటులో మూడింటరెండు వంతుల సభ్యుల మద్దతు ఉంటేనే ఈ తీర్మానంనుంచి అధ్యక్షుడు గట్టెక్కుతారు. కనీసం ఆరుగురు రాజ్యాంగ న్యాయమూర్తులు ఇందుకు అనుకూలంగా ఓటువేయాల్సి ఉంటుంది. దక్షిణ కొరియా పార్లమెంట్‌లో 300 మంది సభ్యులున్నారు. అధనయక్షుడు అభిశంసన గట్టెక్కేందుకు 200మంది సభ్యుల కనీస మద్దతు అవసరం ఈ తీర్మానం శుక్రవారంలోపే ఓటింగ్‌కు తెస్తారని డెమొక్రటిక్‌పార్టీ సభ్యుడు కిమ్‌యోంగ్‌మిన్ అన్నారు. ప్రతిపక్షాలు దేశవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనిఆరోపిస్తూ దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్‌యోల్ ముందురోజే ఎమర్జెన్సీ మార్షల్‌లా విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతోయూన్‌సుక్ తన ప్రకటన విరమించుకున్నా ఆయన తన పదవికీ రాజీనామాచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేసాయి. ఈక్రమంలో మార్షల్‌లా అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్‌లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. తాజాగా ప్రతిపక్ష డెమొక్రటిక్‌పార్టీ దక్షిణకొరియా అధ్యక్షుడిపై



పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. కాగా యూన్‌సుక్ యోల్ దక్షిణకొరియా అధ్యక్షపదవినుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు సీనియర్ సలహాదారులు వెల్లడించారు.

# రైల్వే టికెట్లపై రూ.56,993 కోట్ల రాయితీ

## కేంద్రం భరిస్తుందన్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. తాజాగా జరిగిన లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక విషయాలు వెల్లడించారు. అన్ని రకాల టికెట్లపై ఏటా రూ.56,993 కోట్ల రాయితీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ ప్రతి రైల్వే టికెట్‌పై భారత రైల్వే 46 శాతం రాయితీ ఇస్తోంది. ఒక్కో ప్రయాణికుడు టికెట్‌పై రూ.100 వెచ్చించాల్సిన చోట రూ.54 మాత్రమే ఖర్చు పెట్టేలా చూస్తున్నాం. ఈ రాయితీ అన్ని తరగతుల ప్రయాణికులకు వర్తింపచేస్తున్నాం అని వివరించారు. అత్యంత వేగవంతమైన రైల్వే సేవలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. భుజ్, అహ్మదాబాద్‌ల మధ్య ఇప్పటికే నమో భారత్ రైలు



సేవలను ప్రారంభించాం. ఈ రెండు ప్రాంతాల మధ్య 359 కిలోమీటర్లు ఉండగా కేవలం 5 గంటల 45 నిమిషాల్లో గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. భారత రైల్వే అందిస్తున్న సౌకర్యాలపై ప్రయాణికులు సంతృప్తి చెందుతున్నట్లు భావిస్తున్నాం అని కేంద్ర మంత్రి అన్నారు.

# ఇడి సమన్లపై హైకోర్టును ఆశ్రయించిన జార్ఖండ్ సిఎం సోరెన్



**రాంచి, డిసెంబరు 4:** ఇడి అధికారులు జారీచేసిన సమన్లను ఆదరించనందుకుగాను కోర్టులో స్వయంగా హాజరుకావాలని జారీచేసిన సమన్లపై జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ హైకోర్టును ఆశ్రయించారు. స్థానిక కోర్టు బుధవారం స్వయంగా హాజరుకవాలని సమన్లు జారీచేసింది. ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసిన సోరెన్ తనకు జారీ అయిన సమన్లను రద్దుచేయాలని లేదా స్టే విధించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. తమ విచారణకు హాజరుకావాలని వరుసగా ఎనిమిది సమన్లు జారీచేసినా స్పందించలేదని, అందువల్ల విచారణకు హాజరుకావాలని ఆదేశాలివ్వాలని స్పెషల్ ఎంపి ఎమ్మెల్యేకోర్టు గతనెల 25వ తేదీన ఇడి పిటిషన్‌వేసారు. దీనితో కోర్టు బుధవారం హాజరుకావాలని ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలను సోరెన్ హైకోర్టులో సవాల్‌చేసారు. ఈ ఫిర్యాదు తొలుత చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలుచేసారు. తదనంతరం ఎంపిఎమ్మెల్యే కోర్టుకు గత జూన్3వ తేదీ బదలాయించారు. వాస్తవానికి ఈ ఫిర్యాదును ఫిబ్రవరి 20న దాఖలుచేసారు. మనీలాండరింగ్‌నిరోధక చట్టం సెక్షన్ 63 నిఅనుసరించి ఐపిసి 174 ప్రకారం సోరెన్ ఇడి సమన్లను నిర్లక్ష్యంచేస్తున్నారని పిటిషన్ దాఖలుచేసింది.

# ఆర్మీపోస్ట్‌పై ఉగ్రవాదుల గ్రెనేడ్ల దాడి

**జమ్ము, డిసెంబరు 4:** జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని ఆర్మీపోస్టుపై ఉగ్రవాదులు రెండు గ్రెనేడ్లను విసరడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రెండింటిలో ఒకటి పేలింది. అయితే ఎలాంటి హాని జరగలేదని ఆర్మీ వెల్లడించింది. దీనితో ఇపుడు భద్రతా దళాలు ఆప్రాంతంలో ముమ్మర గాలింపుచేపట్టారు. ఆర్మీక్యాంప్ వెనుకనే ఉన్న ఆర్మీపోస్ట్‌పై ఉగ్రవాదులు ఈగ్రనేడ్లు విసిరారు. వాటిలో ఒకటి పేలితే మరోటి పేలకుండా పక్కనపడిపోయింది. దీనితో వెంటనే నిపుణులు ఆ గ్రెనేడ్‌ను పేలకుండా నిర్వీర్యం చేసి గాలింపు చేపట్టారు. పేలిన గ్రెనేడ్ సేఫ్టీపిన్‌ను ఆర్మీ



క్యాంప్ గోడపక్కన లభించింది. భారీ ఎత్తున గాలింపు వేగవంతంచేసారు. ఆర్మీ, పోలీసులు ఈప్రాంతంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు ప్రతి ప్రాంతాన్ని సునిశితంగా పరిశీలిస్తున్నారు.

# 104 అంబులెన్స్‌లో రూ.175 కోట్లు దోపిడి, 108లో ఇంకెంత?



- సిబిఐ, సిఐడిలతో విచారణ చేయించాలి
- అరబిందో ఘోరమైన పాపాలు
- విజయ్‌సాయిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక చట్టాలా?

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** 1104, 108 అంబులెన్స్‌లను జీవీకే సంస్థ నుంచి 2019లో అరబిందో సంస్థ చేజిక్కించుకున్న నాటి నుండి ఆ సంస్థ కోట్లాది రూపాయలను దోచుకుందని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సత్యం రామలింగరాజు, జీవీకే సంస్థలు 108 సర్వీసులను సమర్థవంతంగా దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. అరబిందో రంగంలోకి దిగినప్పటి నుంచి ప్రభుత్వం చెల్లించే నిర్వహణ ఖర్చులను అమాంతంగా రెట్టింపు చేశారని తెలియజేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో వ్యాపారమయం చేసేసి, సేవను వదిలేసి దోపిడిలోకి వెళ్లిపోయిందన్నారు. 2019 వరకు ఒక్కో 108 అంబులెన్స్‌కు పాతదైనా, కొత్తదైనా నెలకు జీవీకేకి రూ.1.30లక్షలు చెల్లిస్తుంటే అరబిందో వచ్చిన తర్వాత పాత వాహనానికి రూ.2.28 లక్షలు, కొత్త వాహనానికి రూ.1.78 లక్షలకు పెంచారన్నారు. 104 అంబులెన్స్‌కు నెలకు రూ.1.80 లక్షలు చెల్లించేలా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. 104 అంబులెనన్స నిర్వహణకు సంబంధించి అరబిందో సంస్థ రూ.175 కోట్లు అదనంగా వసూళ్లు చేసిందని అధికారుల విచారణలో తేలిందని ఆయన వెల్లడించారు. ఒక్క 104 అంబులెన్స్‌లకు సంబంధించి రూ.175 కోట్లు దోచేస్తే.. ఇక 108 అంబులెన్స్‌ల విషయంలో ఎన్ని కోట్లు తిన్నారో లెక్క లేలడం లేదన్నారు. 108 సర్వీసులకు సంబందించి గోల్డెన్ అవర్ పాటించలేదని కూడా కాగ్ నివేదిక స్పష్టం చేసిందని సోమిరెడ్డి వివరించారు. రెండున్నరేళ్ల కాలంలో 34 లక్షలకు పైగా కేసులకు సంబంధించి 17.80 లక్షల మంది పేషెంట్ల విషయంలో గోల్డెన్ అవర్ పాటించలేదని వెల్లడించిందని చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన బాధితుడు గంట లోపు ఆసుపత్రికి చేరితే గోల్డెన్ అవర్‌గా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పరిగణిస్తుందని తెలిపారు. అంబులెన్స్‌కు నెలకు రూ.లక్ష అదనంగా తీసుకుంటున్నా 67 శాతం కంటే ఎక్కువ కేసుల్లో గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్పించడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డాడు. 108 సర్వీసులకు 731 అంబులెన్స్‌లు ఉంటే సరైన నిర్వహణ సరిగా లేక రోజుకు సుమారు 150 వాహనాలను ఐడిల్‌గా పెట్టి సేవలకు వినియోగించలేదు. ఒక్కో అంబులెన్స్ రోజుకు కనీసం 4 కేసులకు అటెండ్ కావాలి. ఈ లెక్కన 150 వాహనాలను నడపకపోతే ఎంత మందికి 108 సేవలు దూరమయ్యాయని ఆరోపించారు. ఒక వ్యక్తిని మరో వ్యక్తి చంపితే పాత ఐపీసీ సెక్షన్ 302 చట్టం ప్రకారం జైలుకు పంపి జీవితఖైదు విధిస్తారు. కొన్ని కేసుల్లో మరణశిక్షలు పడిన సందర్భాలు ఉన్నాయి. దర్యాప్తు సంస్థల నివేదికలన్నీ పరిశీలించిన తర్వాత 2.5 ఏళ్ల కాలంలో సుమారు 34 లక్షల కేసులకు సంబంధించి 17.80 లక్షల మందిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రులకు తరలించలేకపోయారని విచారణలో తేలిందని వివరించాడు. ఆ 17.80 లక్షల మందిలో ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయో తెలియడం లేదని సోమిరెడ్డి అన్నాడు. ట్రస్టు పేరుతో 104, 108 అంబులెన్స్ బాధ్యతలను అరబిందో చేపట్టి సుమారు రూ.400 కోట్లు వరకు దోచేయడంతో పాటు ఎందరో అమాయకుల ప్రాణాలు బలితీసుకుంది.

## చరిత్ర, సంస్కృతి, కళలు ప్రతిబింబించేలా 'కృష్ణవేణి సంగీత నీరాజనం'



మీడియా సమావేశంలో కందుల దుర్గేష్

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 6,7,8 తేదీల్లో విజయవాడ తుమ్మల పల్లి క్షేత్రయ్య క్షేత్రంలో కార్యక్రమం: మంత్రి కందుల దుర్గేష్**

**విజయవాడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశ సాంస్కృతిని, చరిత్రను, ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను, స్థానికంగా ప్రఖ్యాతి పొందిన సంగీతం, నృత్య ప్రతిభను ప్రపంచానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో డిసెంబర్ 6,7,8 తేదీల్లో విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం చేపట్టబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం వివరాలు వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కళాకారులు కార్యక్రమానికి వస్తారని ఈ నేపథ్యంలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. గడిచిన ఐదేళ్లలో కుంటుపడిన రాష్ట్ర సంస్కృతి, కళలు, ఇతర కార్యక్రమాలను పునప్రారంభిద్దామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కళలకు కాణాచి అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళా, సాంస్కృతిక వైభవాన్ని పునరుజ్జీవింపజేసేందుకు నిర్వహిస్తున్న అద్భుతమైన కార్యక్రమంగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని అభివర్ణించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఇప్పటికే రాష్ట్రంలోని రాజమండ్రి, కర్నూలు, మంగళగిరి, శ్రీకాకుళం లాంటి ప్రాంతాల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారతదేశంలో అనాదిగా పరిఢవిల్లుతున్న కళలు, సంస్కృతిని ప్రజలందరికీ తెలియజేసి పునరుత్తేజం పొందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖకు సంబంధించి ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను ప్రపంచానికి తెలియపరుస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చొరవతో, పర్యాటక శాఖ కృషితో కేంద్ర ప్రభుత్వం సాస్కి(స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) పథకం ద్వారా పర్యాటక రంగానికి దాదాపు రూ.177 కోట్లు కేటాయించిందన్నారు. ఆ నిధులతో అఖండ గోదావరి, గండికోట ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక (డీపీఆర్) పంపించగా సానుకూలత వ్యక్తమైందన్నారు. జనవరి నుండి పనులు ప్రారంభిస్తామన్నారు.

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రూ. 99 కోట్లతో శతాబ్దం చరిత్ర కలిగి నిరుపయోగంగా ఉన్న హేవలాక్ బ్రిడ్జిని అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

## 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు

### రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా

**విజయవాడ, డిశంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వతేదీ నుండి వచ్చే జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా తెలిపారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈసదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22తి కు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్. జాయింట్ కలెక్టర్ జిల్లా షెడ్యూల్‌ను ఖరారు చేసి, గ్రామ, మండల స్థాయి పిటిషన్ల స్వీకరణ, పరిష్కార విధానాన్ని పర్యవేక్షించి సకాలంలో ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో పొందుపర్చి ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం, రెవెన్యూ సదస్సులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహించాలని సిసోడియా తెలిపారు. ఈనెల 6వతేదీన రెవెన్యూ సదస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంతో మొదలై జనవరి 8వతేదీ వరకు నిర్వహించబడతాయని సిసోడియా వెల్లడించారు. ఈరెవెన్యూ సదస్సులకు జాయింట్ కలెక్టర్‌ను సమన్వయకర్తగా ఉంటారని, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లను వారి వారి డివిజన్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఈనెల 5వతేదీ లోగా షెడ్యూల్ ఖరారు చేసే విధంగా జిల్లా కలక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెద్ద రెవెన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవెన్యూ గ్రామాలకు ఒకపూటలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తగినంత కూర్చోగలిగే సామర్థం ఉన్న సరైన ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు. రెవెన్యూ సదస్సుల గురించి ప్రజలకు తెలియ జేయడానికి స్థానిక మీడియాను ఉపయోగించి విస్తృత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈసమావేశాల ఉద్దేశ్యం, సదస్సులు జరిగే తేదీలు, వేదిక వివరాలతో కూడిన కరపత్రాలు మరియు పోస్టర్లను అన్ని గ్రామ పంచాయతీల్లో పంపిణీ చేయాలని కలక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల తేదీ మరియు స్థలాన్ని టాంటాం ద్వారా గ్రామస్తులకు తెలియజేయాలని గ్రామ పంచాయతీ కార్యాలయం, పాఠశాల, గ్రామ సంస్థ కార్యాలయం, ఐకెపి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రదర్శించాలని తెలిపారు. తహసీల్దార్, రెవెన్యూఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ, మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖప్రతినిధి, అవసరమైన చోట్ల అటవీ, దేవాదాయ శాఖ, వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈఅధికార బృందాలు ఆయా గ్రామాల సందర్శన గురించి గ్రామస్తులకు ముందస్తుగా తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని సిసోడియా జిల్లా కలక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులను మండల నోడల్ అధికారులుగా నియమించి వారి ఆధ్వర్యంలో ఈరెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా జిల్లా కలక్టర్లను ఆదేశించారు.

## కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివి: మాజీమంత్రి శిద్దా రాఘవరావు



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దారాఘవరావు

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిగా కొణిజేటి రోశయ్య అందించిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బుధవారం కొణిజేటి రోశయ్య వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏపి మంత్రి టిజి భరత్, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, జిఎంఆర్‌గ్రూప్ చైర్మన్ గ్రంథి మల్లిఖార్జున్, రోశయ్య కుమారులు కొణిజేటి శివసుబ్బారావు, నారాయణ మూర్తిలతో పాటు పైడా కృష్ణ ప్రసాద్, అమరవాడి లక్ష్మినారాయణ, బెల్లి శ్రీధర్, వ్యాపార వాణిజ్య రంగాల ప్రముఖులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ రోశయ్య సేవలను ప్రస్తుతించారు.

## దుర్గమ్మ సేవలో ఆనందసాయి



ఆనందసాయికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను బుధవారం టిటిడి బోర్డ్ సభ్యులు ఆనంద సాయి దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మకు బుధవారం డాక్టర్ ఆకురాతి కోదండ రామయ్య అందించిన గాత్ర నీరాజనం అలరించింది. వాతాపి గణపతి, జయజయదుర్గే, లింగాష్టకం, చేరి యశోదకు, పలుకే బంగారమాయేనా, వేంకటేశ నిలయం, బంటురీతి కొలువు, నగుమోము గనలేని, వేదాద్రి శిఖర, శివపంచాక్షరి, ఎందుకయా సాంబశివ అంటూ అద్భుతంగా కీర్తనలాలాపించగా వయోలిన్‌తో పాలపర్తి ఆంజనేయశాస్త్రి, మృదంగంతో జగన్మోహిని వాద్యసహకారం అందించారు.

## కర్నూలు హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం

### -న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్



**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ విభాగం( లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్ ) కార్యదర్శిగా జి ప్రతిభా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు ఫ్యామిలీ కోర్టు, నాలుగవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జి గా పనిచేస్తున్న ప్రతిభా దేవిని గత నెల 22వ తేదీన రాష్ట్ర న్యాయ విభాగం కార్యదర్శి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. రెండేళ్ల పాటు డిప్యూటేషన్ పై ప్రతిభా దేవి న్యాయశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా న్యాయ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ లతో మంత్రి ఫరూక్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోడమే కాకుండా, శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై పకడ్బందీగా కార్యాచరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కర్నూలు ను న్యాయ రాజధాని అంటూ ప్రజలను మభ్యపెట్టడం జరిగిందని అన్నారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో న్యాయపరమైన సేవలు సీమ జిల్లాల ప్రజలకు అత్యంత చేరువ కానున్నాయని అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ తో రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు పునర్నిర్మాణంపై మంత్రి ఫరూక్ చర్చించారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### - ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది :మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,డిసెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ అన్నారు. ధాన్యం తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవద్దని, రైతు పండించిన ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామని హామీ ఇచ్చారు. బుధవారం కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ కలసి శ్రీ మనోహర్ గారు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో సమస్యలపై రైతులను ఆరా తీశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తేమ శాతం అటూ ఇటూగా ఉన్నా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రంలోపు రైతులు సిద్ధం చేసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని దిశానిర్దేశం చేశారు. చల్లపల్లి మండలం పాత మాజేరు, మంగళాపురం, చల్లపల్లి, కాసానగరం, పెదప్రోలు, ఘంటసాల మండలం లంకపల్లి తదితర గ్రామాల పరిధిలో మనోహర్ గారు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై చర్చించిందన్నారు. దీనిపై కీలక చర్యలు తీసుకుంటుందన్నారు. కాకినాడ పోర్టులో భద్రత వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇందులో భాగంగా కాకినాడ పోర్టు భద్రత కోసం ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణయం తీసుకున్నమన్నారు రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తున్నందున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై నిఘాను కట్టుదిట్టం చేయనున్నామన్నారు . కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌకపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తరువాత నిర్దేశించినట్లు డబ్బు చెల్లింపు ఉం టుం దన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బు జమవు తుందన్నారు.



అవనిగడ్డ రైతులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి : ముఖ్యమంత్రి చంద్రబాబు

### - పి4 ప్రాజెక్టులతో తగ్గనున్న పేదరికం, పెద్దల సాయంతో సమాజంలో సమానత్వం



అధికారులతో సిఎం సమీక్ష

**విజయవాడ,, డిసెంబర్ 4,ప్రభాతవార్తప్రతినిధి :..** రాష్ట్రంలో ఒక్కో కుటుంబాన్ని ఒక్కో యూనిట్‌గా తీసుకుని వారి కుటుంబ సభ్యుల ప్రొఫైల్‌కు తగ్గట్టు ప్రభుత్వ పథకాలు అందించడంపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి, 1995 తర్వాత అనేక పరిపాలనా పరమైన సంస్కరణలు చేపట్టి ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేశామని చెప్పారు. ఇప్పుడు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అర్హులందరికీ పథకాలు అందించి, పేదరికం లేని సమాజాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత, ఆరోగ్య భద్రత అందించే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. అభివృద్ధిఆర్థిక రంగాల్లో ప్రజల్ని భాగస్వాములుగా చేస్తేనే రాష్ట్రంలో పేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ కింద మరిన్ని ప్రాజెక్టులు ప్రవేశపెడితే పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. పీ4 ప్రాజెక్టుకు రాజధాని అమరావతి నిర్మాణం ఒక ఉత్తమ ఉదాహరణగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజలు రాజధాని కోసం భూములు ఇచ్చారని, రాజధాని నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటే, ప్రైవేటు సంస్థలు ఇందులో భాగస్వాములు అయ్యాయని.. ఆ విధంగా ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అలాగే ``పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇంటింటికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం కూడా ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమైందన్నారు. ప్రతి గృహ వినియోగదారు తమ ఇంటిపై సోలార్ ప్యానల్స్ అమర్చుకోవడం, ఇందుకోసం ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం, వాటికి సంబంధించి నిర్వహణ బాధ్యతలు ప్రైవేటు సంస్థలు చూసుకోవడం.. ఇలా సమిష్టి భాగస్వామ్యం ఉత్తమ ఫలితాలు తెస్తుందని చెప్పారు. ఈ తరహాలోనే మరిన్ని పీ4 ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ4 వంటి కార్యక్రమాలు చేపడుతూనే, మరోవైపు సమాజంలో సంపన్నవర్గాల నుంచి సాయం కూడా తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

## 3 సమస్యలపై ఇక ఉద్యమం

>> అధికార పార్టీ బిజీ అయిందన్నారు. ప్రజలకు అండగా నిలబడాల్సిన సమయం ఇది అన్నారు. వారి తరఫున అందరం పోరాటం చేయాలి. ఫీజులు కట్టలేని పిల్లలకు బాసటగా ఆందోళన చేబట్టాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరు గారిపోయాయి. నానాటికీ అవి దిగజారి పోతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ చూస్తే మన ప్రభుత్వ హయాంలో ప్రతి క్వార్టర్ అయిపోయిన వెంటనే అంటే.. జనవరి, ఫిబ్రవరి–మార్చి క్వార్టర్ ముగిసిన వెంటనే ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో విడుదల చేసే వాళ్లం. అలాంటిది చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్‌లో ఇవ్వాల్సిన ఆ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు సరి కదా.. ఏకంగా మూడు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెట్టారు. ఈ డిసెంబరు గడిస్తే నాలుగు క్వార్టర్లు పిల్లలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని పరిస్థితి. జనవరి వస్తే ఏకంగా రూ.2800 కోట్లు, విద్యాదీవెన బకాయిలు కాగా.. వసతిదీవెనకూ రూ.1100 కోట్లు పెండింగ్ కలిపి, మొత్తం రూ.3,900 కోట్లు పెండింగ్ పెట్టారు. మరోవైపు పిల్లలు కాలేజీలకు వెళ్తుంటే, ఫీజులు కడితే తప్ప కాలేజీలకు రావొద్దని చెబుతున్నారు. దీంతో పిల్లలు చదువులు మానేసి పనులకు వెళ్తున్నారు. ఆరోగ్య శ్రీ బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. మార్చి నుంచి ఇంత వరకు నెట్‌వర్క్ ఆస్పత్రులకు సంబంధించిన బకాయిలు ఇవ్వలేదు. మార్చి నుంచి నవంబరు వరకు దాదాపు 9 నెలలకు సుమారు రూ.2,400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రులు గొడవ చేస్తే ఏదో రూ.200 కోట్లు ఇచ్చారు. పేషెంట్లు ఆస్పత్రులకు వెళ్తే ఉచితంగా వైద్యం అందే పరిస్థితి లేదు. ఆరోగ్యశ్రీ పూర్తిగా నీరుగారిపోతుంది. ఇంకా 108, 104 ఉద్యోగులకు సంబంధించి నాలుగు నెలలకు పెండింగ్. వాళ్లు సర్వీసు అందించే పరిస్థితి లేదు. ఎక్కడా ఏ జిల్లాలో కూడా రైతులకు ధాన్యం సేకరణలో కనీస మద్దతు ధరలు లభించడం లేదన్నారు.

**జిల్లాల పర్యటన:**

సంక్రాంతి తర్వాత నా జిల్లాల పర్యటన కార్యక్రమం మొదలవుతుంది. ప్రతి బుధవారం, గురువారం పార్లమెంటు నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశం అవుతాను. ``జగనన్న.. పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం పేరుతో నేను పర్యటిస్తాను. నా పర్యటన వచ్చేసరికి మీరు జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల నియామకాలు పూర్తి చేయాలి. ప్రతి కార్యకర్తకు ఫేస్ బుక్ , ట్విట్టర్, యూట్యూబ్ అకౌంట్ ఉండాలి. జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి కార్యకర్త ప్రశ్నించాలి. అప్పుడే గ్రామస్థాయిలో తెలుస్తుందన్నారు.

# నేటి నుంచి జిల్లాల్లో డెడికేటెడ్ కమిషన్ బహిరంగ విచారణ

## నేడు నిజామాబాద్, రేపు ఆదిలాబాద్, 7న కరీంనగర్ జిల్లాల్లో పర్యటన

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల(బీసీ) స్థితి గతులను తెలుసుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ జిల్లాల పర్యటను తిరిగి ప్రారంభించనుంది. ఇప్పటికే పలు జిల్లాల్లో బహిరంగ విచారణను కొనసాగించిన కమిషన్ నేటి(గురువారం) నుంచి ప్రారంభం కానుంది. నేటి నుంచి 7 వరకు మూడు రోజులపాటు జిల్లాల్లో బహిరంగ విచారణను చేపట్టనుంది. నేడు(గురువారం) నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి అవకాశం కల్పించారు. రేపు(6న..శుక్రవారం) ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఆదిలాబాద్, నిర్మల్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ప్రజల నుంచి, అలాగే ఈ నెల 7న కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల ప్రజల నుంచి బహిరంగ విచారణ నిర్వహించి వినతులను స్వీకరించాలని డెడికేటెడ్ కమిషన్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు సమాచారాన్ని అందించింది. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే బహిరంగ విచారణను నిర్వహించిన డెడికేటెడ్ కమిషన్ నేటి నుంచి 7 వరకు విచారణను కొనసాగించనుంది. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులిచ్చిన సంగతి తెలిసిందే. కమిషన్ తన విచారణను పూర్తి చేసి ఈ నెల 9న హైకోర్టుకి నివేదికను సమర్పించాల్సి ఉంది.

# గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్



**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు4:** రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకొని పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కావడంతో ఖాళీ అయిన ఆ స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# వర్గీకరణతో మనువాదులకు అవకాశమివ్వొద్దు

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వివాదాలతో మనువాదులకు అవకాశం ఇవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లను కాపాడుకుంటూ, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన ఈ తరుణంలో రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై గత మూడు రోజులుగా ఎంఆర్‌పీఎస్ మరియు మాలమహానాడు బల ప్రదర్శనలు చేసి, ఒకరినొకరు విమర్శించుకుని, ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో కుల వ్యవస్థ బలంగా వేళ్ళూనికొని ఉన్న ఈ దశలో మాల, మాదిగల పేరుతో వైషమ్యాలు రెచ్చగొట్టి, వారి ఐక్యతను దెబ్బతీయడం సమంజసం కాదన్నారు. సామాజిక న్యాయం సాధించుకునేందుకు ఇది ఆటంకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనైక్యతకు గురిచేసే ఇలాంటి పరస్పర ఆరోపణలు చేసుకోవడం సరైందికాదన్నారు. ఇటువంటి వివాదాలు మతోన్మాదులకు, మనువాదులకు అవకాశమిచ్చి ఎస్సీ, ఎస్టీలను అన్ని ఉపకులాలను అణగదొక్కటానికే దారితీస్తుందని తమ్మినేని అన్నారు. పరిస్థితులను అర్థం చేసుకుని, సంయమనం పాటించాలన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన మావేశంలో మాట్లాడుతున్న జి.హరగోపాల్

# ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

## ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి: పౌరహక్కుల సంఘం

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 4 ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి హాయంలో జరిగిన అన్ని ఎన్‌కౌంటర్లపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచా రణ జరిపించాలని, మావోయిస్టులతో చర్చలు జరిపి, శాంతియుత వాతావరణం నెలకోల్పాలని తెలంగాణ పౌర హకు ్కల సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 1వ తేదీన ములుగులో జరిగిన ఎన్‌కౌంటర్ మృతదేహాలను ఫోరెన్సిక్ నిపుణలతో శవ పరీక్షలు నిర్వహించాలని సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హక్కుల నేత ప్రొఫెసర్ జి.హరగోపాల్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, న్యాయవాది సురేష్‌కుమార్, ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మధు సహచరి మీనా మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పాలనను పాలకులు అందించడం లేదని, ధ్వజమెత్తారు. ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో ఉన ్న ఖనిజ సంపద కోసమే పాలకులు ఈ ఎన్‌కౌంటర్లు కొనసాగిస్తు న్నారని ఆరోపించారు. ములుగులో జరిగిన ఎన్ కౌంటర్లు నిజంకాదని, అన్నంలో విషం కలిపి చంపినట్లుగా అర్థమవుతున్నదని, పోలీసులకు ఏలాంటి దెబ్బలు తగిలినట్లు సమాచారం లేద న్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా స్వామికబ ద్ధంగా పరిపాలించాలని, ఎన్‌కౌంటర్లు లేని తెలం గాణను నిర్మి ంచాలని




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, జిల్లపల్లి అంజి, నీలవెంకటేష్, వేముల రామకృష్ణ తదితరులు

# బిసి కార్పొరేషన్ ద్వారా 10లక్షలు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

## ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చి పాలకమండలి నియమించాలి: కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ రుణాలు మంజూరు చేయాలని ,బిసి ఫెడరేషన్ లను కార్పొరేషన్లుగా మార్చాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం విద్యానగర్లోని బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి ఆధ్వర్యంలో యువజన సంఘం సమావేశం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం సెక్రెటరీగా ఇతికల సతీష్ కుమార్ ను నియమిస్తూ ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని అందించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న 12 కుల ఫెడరేషన్‌లని కార్పొరేషన్లుగా మార్చాలన్నారు. అలాగే దాదాపు 30 కులాలకు కార్పొరేషన్లు లేవు వీటికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్‌లను ఇతర పాలక మండలిలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల డిమాండ్లను ప్రభుత్వాన్ని నెరవేర్చని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈకార్యక్ర మంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, బిసివిద్యార్థిసంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ,సుధాకర్ ముదిరాజ్, నందగోపాల్, రాజేందర్, ఉదయ్ నేత, రఘుపతి, నిఖిల్, ప్రభాకర్, రాందేవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వినతులు స్వీకరించిన ఏక సభ్య కమిషన్





సమావేశంలో మాట్లాడుతున్న కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్

**సంగారెడ్డిబ్యూరో, డిసెంబరు 4,ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ పై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ సమీమ్ అక్తర్ బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఎస్సీ కుల సంఘాల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,ఏక సభ్య కమిషన్ చైర్మన్ కుస్వాగతం పలికారు.జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ కుల సంఘాల నుండి 212 వినతులు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతి పాదనలు, వినతులు కీలకమైనవని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి కుల సంఘాల అభ్యర్థనలు సేకరించి, రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరై తమ తమ వినతులను కమిషన్‌కు అందించారు.అనంతరం కంది మండలకేంద్రంలోని ఎస్సి కాలనీని సందర్శించారు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# మహిళాభ్యున్నతితోనే సమాజ ప్రగతి

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## చందానగర్‌లోని మహిళా దక్షత సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగత్ ఉత్సవ్

## పాల్గొన్న ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు



రాష్ట్రస్థాయి విద్యాప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), డిసెంబరు 4 ప్రభాతవార్త:** మహిళాభ్యున్నతితోనే సమాజం ప్రగతిపథంలో పయనిస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శేరిలిగంపల్లి నియోజక వర్గంలోని చందానగర్ గంగారంలోని మహిళా దక్షత సమితి విద్యాసంస్థలు, సుమన్ జూనియర్ కళాశాల,వీ.డీ బజాజ్ మహిళా డిగ్రీ కళాశాల,బన్సీలాల్ మలాని నర్సింగ్ కళాశాలల ప్రాంగణంలో స్వాగత్ ఉత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ గౌరవించ బడతారో అక్కడ దేవతలు కొలువుంటారని, మహిళలు అభివృద్ధి పథంలో నడిచినపుడే సమాజం పురోగతి సాధిస్తుందన్నారు. నేటి బాలలు రేపటి పౌరులని,దేశం,ప్రపంచం బాగుండాలంటే మహిళలు ఉండాలని దాంతోనే దేశం బాగుంటుందని స్వామి వివేకానంద సూక్తిని ఆయన గుర్తుచేశారు. యువతరంగా కష్టపడితే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. సుమన్ కళాశాల పరిసరాలు,లాబ్స్‌లను పరిశీలించానని, ఎంతో బాగున్నాయని ప్రశంసించారు. మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు సరోజ్ బజాజ్ మాత్రం ఆడపిల్లలకు ఉత్తమ విద్య, ఉన్నత అవకాశాలను కల్పించేందుకు ఏలాంటి ఫలితాలు ఆశించకుండా సేవలు అందించటం విశేషమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,మహిళా దక్షత సమితి ముఖ్య సలహాదారులు,వినోద్ కే అగర్వాల్ మాట్లాడుతూ గత రెండున్న దశాబ్దాలుగా మహిళా దక్షత సమితి చేస్తున్న సేవలను ఆయన గుర్తుచేశారు. సా ్వగత్ ఉత్సవాలలో భాగంగా విద్యలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో యంబీజీ గ్రూప్ చైర్మన్ బిజయ్ మందాని,ప్రముఖ పారిశామిక వేత్త, పిలాంతరపిస్ట్ ప్రకాశ్ గోయంకా,గూగుల్ మాప్స్ సీనియర్ ప్రొగ్రామ్ మేనేజర్ విజయ్ కుమార్‌స్వామి, మహిళా దక్షత సమితి ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మీ,కళాశాల ప్రిన్సిపల్ రమాకుమారి, సుశీల పాటిల్,మహిళా దక్షత సమితి సభ్యులు సుబాష్ గోయంక,కృష్ణకుమార్ మలాని, ప్రమోద్ కుమార్, కేడియా, బ్రిడ్జ్ మోహన్ సోని,పరాగ్ బజాజ్,సౌరభ్ కొఠారి,జీవీయుఎన్ మూర్తి, రాజశ్రీజైయిన్, డాక్టర్ పుష్పసంఘి, శంకుతల, జయ బెహతి, అనసూయ,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో ఇక ట్రాన్స్‌జెండర్ల సేవలు

# సిటీ ట్రాఫిక్ విభాగంలో సహాయకులుగా నియామకం

**హైదరాబాద్,(గోషామహల్) డిసెంబరు 4, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో ట్రాన్స్‌జెండర్ల సేవలు మొదలుకానున్నాయి. సిటీ ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్లను ట్రా ఫిక్ అసిస్టంట్లుగా నియమించాలని సిఎం రేవంత్ రెడ్డి చేసిన సూచనల మేరకు బుధవారం నాడు గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీసు స్టేడియంలో సెలక్షన్లు జ రిగాయి. సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ ఈ సెలక్షన్లను స్వయంగా పర్యవేక్షించారు. 18 ఏళ్ల పూర్తయి 40 ఏళ్ల లోబడి, పదవ తరగతి పాస్ అయిన వారు ఈ పోస్టుల కు అర్హులుగా నిర్ణయించారు. సంబంధిత మెజిస్ట్రేట్ నుంచి గుర్తింపు కార్డు కలిగి వుండాలి. మొదటి రోజు సెలక్షన్‌లో 58 మంది ట్రాన్స్‌జెండర్లు హాజరు కాగా ఇందు లో 44 మంది ఎంపికయ్యారు. అంతకు ముందు ట్రాన్స్‌జెండర్లకు నిబంధనల మేరకు ఎత్తు కొలతలు నిర్వహించారు. దీంతో పాటు 800 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించారు. వీటిలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేశారు. కాగా ఎంపికైన వారిలో 29 మంది వుమెన్ ట్రాన్స్‌జెండర్లు, 15 మంది మగ ట్రాన్స్‌జెండర్లు వున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అసిస్టంట్లుగా ఎంపికైన ట్రాన్స్‌జెండర్లను ఉద్దేశించి కొత్వాల్ ఆనంద్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల కమ్యూనిటీకీ మీరు రోల్‌మాడల్‌గా వుండాలని కోరారు. ట్రాఫిక్ అసిస్టంట్లుగా విధుల్లో చేరబోతున్న మీరు సిటీ ట్రాఫిక్ విభాగంతో పాటు రాష్ట్ర పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తేవా లని ఆయన తెలిపారు. ఈ సెలక్షన్లలో సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్‌తో పాటు తూర్పు, పశ్చిమ మండల డిసిపి తదితరులు పాల్గొన్నారు. కాగా ట్రాఫిక్ విభాగంలో ట్రాఫిక్ అసిస్టంట్లుగా చేరనున్న ట్రాన్స్‌జెండర్లకు గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా సంస్థలో పది రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. అనంతరం వీరిని ట్రాఫిక్ విభాగంలో నియమించనున్నారు. సిటీ ట్రాఫిక్ విభాగంలో ప్రస్తుతం పోలీసులతో పాటు హోంగార్డులు విధులు నిర్వహిస్తుండగా వీరికి సహాయకులుగా ఎంపిక చేసిన చౌరస్తాల లో ట్రాన్స్‌జెండర్లను నియమించనున్నారు. మొత్తం వెయ్యిమంది వరకు ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టంట్లుగా నియమించాలని సర్కారు నిర్ణయించింది. సిటీ ట్రాఫిక్ విభాగంలో ఈ ప్రక్రియ విజయవంతం అయతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో దీనిని అమలు చేసేందుకు పోలీసు శాఖ యోచిస్తోంది.



బుధవారం గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీసు స్టేడియంలో ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్ల నియామకం కోసం జరిగిన సెలక్షన్‌లో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్లతో భేటీ అయిన సిటీ కొత్వాల్ ఆనంద్

# పదేళ్ల క్రితం తప్పిపోయిన బాలుడిని కన్నవారి చెంతకు చేర్చిన డబ్ల్యుఎస్‌డబ్ల్యు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** మిస్సింగ్ కేసుల చేధనలో రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (డబ్లుఎస్‌డబ్ల్యు), సిఐడిలోని మానవ అక్రమ రవాణా నిరోధక వి భాగం మరో ఘనతను అందుకుంది. 2014లో హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్‌లో 12 ఏళ్ల వయస్సులో ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయిన మహమ్మద్ ఖలీల్ ఘోరి కొన్ని రోజుల తరువాత యుపిలోని ప్రయోగరాజ్ వద్ద కాన్పూర్ రైల్వే పోలీసులకు కనిపించాడు. అయితే ఆ సమయంలో ఈ బాలుడు సరైన వివరాలు చెప్పలేక పోవడంతో బాలల సదన్‌లో చేర్చారు. దీని తరువాత 2022లో ఇతన్ని యుపికి చెందిన సంచిసింగ్ అనే ప్రభుత్వ ఉద్యోగి దత్తత తీసుకుని ఇతని పేరును అభినవ్ సింగ్‌గా మార్చి పెంచుకో సాగాడు. అయితే తెలంగాణలో సుధీర్ఘంగా పెండింగ్‌లో వున్న మిస్సింగ్ కేసులను చేధించేందుకు డబ్లుఎస్‌డబ్ల్యుతో పాటు సిఐడి లోని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం అందుబాటులో వచ్చిన అధునాత సాంకేతిక పరిజ్ఞానం, ముఖ కవళికల గుర్తింపు పరిజ్ఞానం వినియోగించి 10 ఏళ్ల క్రి తం తప్పిపోయిన ఘోరి ఇప్పుడు వుంటే ఎలా వుంటాడనే దానిపై కృత్రిమంగా ఫోటో తయారు చేసి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు పంపాయి. ఇదే సమయంలో యుపి పోలీసులు దత్తత ఇచ్చిన బాలుడి ఫోటో తెలంగాణ డబ్లుఎస్‌డబ్ల్యు పంపిన ఫోటోతో సరిపోవడంతో ఒక పోలీసు బృందం యుపికి వెళ్లి ఆ బాలుడితో మాట్లాడ గా కొన్ని వివరాలు లభ్యమయ్యాయి. ఇదే సమయంలో ఆ బాలుడికి డిఎన్ఎ పరీక్ష నిర్వహించారు. ఈ డిఎన్ఎ హైదరాబాద్‌లోని బాలుడి తల్లిదండ్రుల డిఎన్ఎతో సరిపోయింది. దీని తరువాత యుపిలోని సంచి సింగ్ అనే సర్కారు ఉద్యోగి వద్ద పెరుగుతున్న ఘోరి అలియాస్ అభినవ్ సింగ్‌ను డబ్లుఎస్‌డబ్ల్యు అధికారులు హైదరా బాద్‌కు తీసుకువచ్చి అతని అసలు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డబ్లుఎస్‌డబ్ల్యు డిజి శిఖా గోయల్ కూడా పాల్గొన్నారు.

కాగా ఈ సందర్భంగా శిఖా గోయల్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ తెలంగాణలో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 22,780 మిస్సింగ్ కేసులు నమోదవగా ఇందులో 19,191 కేసులను చేధించ డం జరిగిందని తెలిపారు. మిస్సింగ్ కేసుల్లో తెలంగాణ 84.25 శాతం ఫలితాలు సాధించంగా దేశవ్యాప్తంగా ఇది 51.1 శాతంగా వుందని ఆమె తెలిపారు.





పదేళ్ల క్రితం హైదరాబాద్‌లో తప్పిపోయిన బాలుడిని యుపిలో వుండగా కనుగొని కన్నవారి చెంతకుచేర్చిన డబ్లుఎస్‌డబ్ల్యు అధికారులు. చిత్రం లో డబ్లుఎస్‌డబ్ల్యు డిజి శిఖా గోయల్

# నేడు మంత్రులతో ముఖాముఖిలో జూపల్లి

**హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** ప్రజలా పాలనలో భాగంగా ప్రజాసమస్యల పరిష్కారానికి మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎక్సైజ్,టూరిజంశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం గాంధీభవన్‌లో పాల్గొంటారు. ఉదయం 11గంటలకు మంత్రి గాంధీభవన్ చేరుకుంటారు.టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ కూడా ఆయన వెంట ఉంటారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఇరత ప్రజల సమస్యలుకు సంబంధించి విన్నపాలు స్వీకరిస్తారు. ఏవైనా వెంటనే పరిష్కారం అయ్యేవాటిని ఆయా అధికారులకు ఆదేశాలు జారీచేసి వాటి పరిష్కారంకు కృషి చేస్తారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులు హైకోర్టులో పిటీషన్‌పై విచారణ 3 వారాలకు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు4:** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పార్టీ కార్యాలయాలకు చౌకగా భూములు ఇచ్చారంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. హైదరాబాద్‌తోపాటు మిగతా జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం చౌకగా భూములను దక్కించుకున్నారని పిటిషనర్ ప్రస్తావించారు. రూ.500 కోట్లు విలువైన భూమిని కేవలం రూ.5 కోట్లుకు కేటాయించారని వాదించారు. గజం 100 రూపాయలకే కేటాయింపు జరిగినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు, జర్నలిస్టులకు భూ కేటాయింపులపై గత నెల 25న ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పుని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రెండేళ్లగా ఈ అంశంపై ప్రతివాది మాజీ సీఎం కేసీఆర్ కౌంటర్ దాఖలు చేయలేదని పేర్కొన్నారు. దీనిపై మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 3 వారాలకు వాయిదా వేసింది.

# కాకతీయ ఫాస్ట్ పాసింజర్ వేళలు సవరించండి

## పద్మావతి ఎక్స్‌ప్రెస్ భువనగిరిలో నిలుపండి

## లోక్‌సభలో గళం ఎత్తిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** కాకతీయ ఎక్స్‌ప్రెస్ వేళలు అప్‌అండ్ డౌన్ చేసే వివిధ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు అనుగుణంగా సవరించాలని లోక్‌సభలో రైల్వేశాఖ మంత్రిని భువనగిరి ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. భువనగిరి,ఆలేరు,జనగామా ప్రయాణీకులకు సౌకర్యాల కోసం లోక్‌సభలో బుధవారం గళమెత్తినారు. చిరు ఉద్యోగులు తమ ఇళ్ళలో నివాసం ఉంటూ హైదరాబాద్‌లో ఉద్యోగాలకోసం వెళ్ళుతారని వారి ఆదాయం అల్పంగా ఉండటంతో ఇంటివద్దనుంచి వెళ్ళి వస్తారని అందువల్ల రైళ్ళ ఫ్రీక్వెన్సీ పెంచి వారి జీవనోపాధులు పొందడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. సికిందరాబాద్-వరంగల్ పుష్‌పుల్ ఫ్రీక్వెన్సీ పెంచాలని ఆయన సూచించారు. మచిలీపట్నం బీదర్ రైలును జనగామా, భువనగరి, ఆలేరులో నిలుపాలని ఆయన కోరారు. పద్మావతి ఎక్స్‌ప్రెస్ భువనగిరిలో నిలుపాలని ఆయన సూచించారు.

# సమగ్ర కులగణన సర్వేకు మరో వారం గడువు పెంచండి

## సిఎస్, ప్రణాళిక శాఖ కార్యదర్శికి జాజుల శ్రీనివాస్ గౌడ్ వినతి

**హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన సర్వే వందశాతం పూర్తి చేయడానికి ప్రభుత్వం మరో వారం రోజులు గడువు పెంచాలని, ప్రత్యేకించి స్థిరనివాసం లేనటువంటి సంచార జాతులకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి సర్వే చేయాలి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వానికి విన్నవించారు. ఈమేరకు బుధవారం సెక్రటేరియట్‌లో ప్రణాళిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ సుల్తానియాకు ,ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కార్యాలయం ఓఎస్‌డి విద్యాసాగర్‌కు ఎనిమిది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 17 జిల్లాల్లో 100 సర్వే పూర్తయిందని ప్రభుత్వం ప్రకటించడానికి ఆయన తప్పుపట్టారు. అలాంటప్పుడు వం దశాతం సర్వే పూర్తయిందని ఎలా నివేదిక ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో హైదరాబాద్ లాంటి మహానగరంలో ఇప్పటివరకు 70 శాతం మాత్రమే సర్వే పూర్తి అయిందని ఇంకా 30 శాతం సర్వే పూర్తి కావాల్సి ఉందన్నారు. ఈవిషయంపై ఇప్ప టికే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ల దృష్టికి తీసుకుపోయామని ముఖ్య మంత్రి జోక్యం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



ప్రణాళిక శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాకు వినతిపత్రం ఇస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

## ప్రజా భవన్ వద్ద బారికేడ్లను ఢీకొట్టిన కారు

# మాజీ ఎంఎల్ఏ షకీల్ తనయుడు రాహిల్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** నగరంలోని పంజాగుట్ట పరిధిలో గల ప్రజా భవన్ (పూర్వపు ప్రగతి భవన్) వద్ద గత ఏడాది డిసెంబర్ 24వ తేదీన అర్ధ రాత్రి వేళ బిఎండబ్ల్యు కారులో వేగంగా వెళుతూ ట్రాఫిక్ బారికేడ్లను ఢీకొన్న ఘటనలో నిందితుడుగా వున్న బోధన్ మాజీ ఎంఎల్ఏ షకీల్ తనయుడు రాహిల్ అలి యాస్ సాహిల్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు బుధవారం డిస్మిస్ చేసింది. తనపై నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని రాహిల్ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు ఈ నెల 16వ తేదీన పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావాల్సిందేనని ఆదేశించింది. కేసు పూర్వపరాలు పరిశీలిస్తే గత ఏడా ది డిసెంబర్ 24వ తేదీన రాహిల్ తన అనుచరులతో కలిసి కారులో వెళుతూ ట్రాఫిక్ బారికేడ్లను ఢీకొనడం తెలిసిందే. దీని తరువాత రాహిల్ పారిపోగా అతని బదు లు మరో యువకుడు తానే ఈ నేరం చేసినట్లు అంగీకరించి పోలీసులకు లొంగిపోవడం విదితమే. దీని తరువాత లొంగిపోయిన యువకుడిని నిందితుడుగా పేర్కొన్న పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించగా మరుసటి రోజు ఈ ప్రమాదానికి కారకుడు రాహిల్ అని తేలింది. ఈ ఘటనలో పోలీసు అధికారులు కూడా నేరం చేసిన వారికి సహకరించడంతో మొత్తం వ్యవహారాన్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనలో నిందితులపై అనూహ్యంగా ఐపిసి 308, 419, 279, 201, 203, 212, 213, 214, 217, 218, 225ఎ, 225బి. 182 రెడ్‌విత్ 109, 34 ఐపిసి, 184, 185, 187, 188 రెడ్‌విత్, 205 ఎంవి యాక్ట్, పిడిపిపిలోని 3వ సెక్షన్ కింద కేసు లు నమోదు చేశారు. ఈ కేసులో రాహిల్ నిందితుడు కాగా అతనికి బదులు మరో యువకుడు నేరం చేసినట్లు లొంగిపోగా అతనిపై తప్పుడు వాంగ్మూలం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. దీంతో పాటు ఇద్దరు ఇన్‌స్పెక్టర్లతో పాటు 15 మందిని ఈ కేసులో అరెస్టు చేయగా రాహిల్‌తో పాటు అతని తండ్రి మాజీ ఎంఎల్ఏ షకీల్ మాత్రం ఈ ఘటన తరువాత దుబాయ్ పారిపోయారు. వీరిపై లుకవుట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. ఈ ఘటన తరువా త పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లోని అందరు సిబ్బందిపై నాటి కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి బదిలీ వేటు వేశారు. కాగా దుబాయ్‌లో తలదాచుకున్న రాహిల్ గత ఏప్రిల్ నె లలో పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరైన అనంతరం అతన్ని అరెస్టు చేసి కోర్టు ఆదేశాల మేరకు జైలుకు తరలించారు. ఈ ఘటనలో మూడు రోజుల తరువాత రాహిల్‌కు బెయిల్ లభించింది. కోర్టు బెయిల్ ఇచ్చిన తరువాత రాహిల్ కోర్టు అనుమతితో దుబాయ్‌కు వెళ్లిపోయారు. ఆయన తరపున న్యాయ వాదులు కోర్టులో వాదనలు జరపసాగారు. ఈ క్రమంలోనే మొత్తం కేసును కొట్టి వేయాలని కోర్టులో పిటిషన్ వేయగా దీనిని హైకోర్టు డిస్మిస్ చేయడం జరిగింది.

# 'డాకు మహారాజ్' షూటింగ్ పూర్తి



అపజయ మెరుగకుండా వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ప్రతి చిత్రంతోనూ ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నారు. బాలకృష్ణ తన తదుపరి చిత్రం డాకు మహారాజ్‌ను బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. కేవలం ప్రకటనతోనే డాకు మహారాజ్ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ప్రచార చిత్రాలతో ఈ చిత్రంపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన టైటిల్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నందమూరి అభిమానులతో పాటు, సాధారణ ప్రేక్షకుల్లోనూ ఈ సినిమా చూడాలనే ఆసక్తి రోజురోజుకి పెరుగుతోంది. తన చిత్రాలలో కథానాయకులను సరికొత్తగా చూపించడంలో దర్శకుడు బాబీ కొల్లి దిట్ట. బాలకృష్ణ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో రూపొందుతోన్న డాకు మహారాజ్‌లోనూ, బాలకృష్ణను మునుపెన్నడూ చూడని కొత్త అవతారంలో దర్శకుడు బాబీ చూపిస్తున్నారు. టైటిల్ టీజర్‌లో బాలకృష్ణ సరికొత్త లుక్, అద్భుతమైన విజువల్స్ కట్టిపడేశాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ భారీతనం కనిపించింది. యాక్షన్ సన్నివేశాలు, సంభాషణలు, నేపథ్య సంగీతం ఇలా ప్రతిదీ ఉన్నత స్థాయిలో ఉన్నాయి. థియేటర్లలో ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించే భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌ను అందించబోతున్నట్లు, టీజర్‌తోనే వాగ్దానం చేశారు దర్శకుడు బాబీ. తాజాగా డాకు మహారాజ్ చిత్రీకరణ పూర్తయిందని నిర్మాతలు ప్రకటించారు. ముందుగా ప్రకటించినట్లుగానే సంక్రాంతి కానుకగా చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాకు ఇన్‌యాక్షన్ పేరుతో చిత్రీకరణ సమయంలోని ఒక ఫొటోని విడుదల చేశారు నిర్మాతలు. ఆ ఫొటోలో దర్శకుడు బాబీ కీలక సన్నివేశం గురించి వివరిస్తుండగా, బాలకృష్ణ శ్రద్ధగా వింటూ కనిపించారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సంచలన స్వరకర్త ఎస్.థమన్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ ఛాయా గ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్‌గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు. డాకు మహారాజ్ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.

# వచ్చే యేడాదే మెగాస్టార్, నాని సినిమా

గొప్ప విజన్‌తో స్క్రిప్ట్‌లను ఎంచుకునే అసాధారణ సామర్థ్యం గల మెగాస్టార్ చిరంజీవి, తన ప్రముఖ కెరీర్‌లో ప్రతిభావంతులు, డెబ్యూటెంట్ ఫిల్మ్ మేకర్స్‌తో పనిచేశారు. ప్రామెసింగ్ ఫిల్మ్ మేకర్స్‌ని గుర్తించి, వారి ఎదుగుదలకు దోహదపడం మెగాస్టార్ స్పెషాలిటీలో ఒకటి. చిరంజీవి తన నెక్స్ట్ ప్రాజెక్ట్ మెగాస్టార్‌కి వీరాభిమాని అయిన అత్యంత ప్రతిభావంతుడైన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చేస్తున్నారు. ఇది ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. తొలి చిత్రం దసరాతో భారీ బ్లాక్‌బస్టర్‌గా ఇచ్చిన దర్శకుడు, భారీ కమర్షియల్ విజయాన్ని సాధించడమే కాకుండా, అనేక ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెలుచుకుని ప్రశంసలు పొందారు. అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌ని అనౌన్స్ చేశారు. శ్రీకాంత్ ఓదెల, మెగాస్టార్‌తో తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో ఈ కొలాబరేషన్ మరో స్థాయికి చేరింది. నేచురల్ స్టార్ నాని అనానిమస్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. విడుదలైన అఫీషియల్ పోస్టర్ చిరంజీవి పాత్ర ఇంటెన్స్ తెలియజేస్తూ సినిమా పవర్ ఫుల్ నేచర్‌ని ప్రజెంట్ చేస్తోంది. పోస్టర్‌లోని అద్భుతమైన ఎరుపు రంగు థీమ్ కథకు ప్రధానమైన వైలెన్స్‌ని సూచిస్తుంది. ఈ కోలబారేషన్ హై-ఆక్టేన్, థ్రిల్లింగ్ సినిమాటిక్ అనుభూతిని కలిగిస్తుంది. ఇది చిరంజీవికి మోస్ట్ వైలెంట్ మూవీ కానుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నేచురల్ స్టార్ నానితో తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రం పూర్తయిన తర్వాత ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

తారాగణం: మెగాస్టార్ చిరంజీవి.
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: శ్రీకాంత్ ఓదెల, నిర్మాత: సుధాకర్ చెరుకూరి. బ్యానర్: ఎస్ఎల్‌వి సినిమాస్ సమర్పణ: నాని అనానిమస్ ప్రొడక్షన్స్, పీఆర్వో: వంశీ శేఖర్.



## ఆ రెండు సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరవుతా..

రెబెల్ స్టార్ ప్రభాస్‌తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు వంటి ప్రెస్టీజియస్ మూవీస్‌లో నటిస్తోంది బ్యూటిఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ నేపథ్యంలో ఆమె ఆస్క్ నిధి పేరుతో ఛాట్ చేసింది. పర్సనల్, కెరీర్ విషయాలపై నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. మూవీ లవర్స్, అభిమానులు నిధి అగర్వాల్‌కు ప్రశ్నలు పంపించేందుకు ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో కలిసి నటిస్తున్న రాజా సాబ్ సినిమా సెట్‌లో ఎంతో సరదాగా పనిచేశామని, ఈ మూవీ టీమ్‌లో ఎంతో డెడికేషన్ ఉందని నిధి అగర్వాల్ తెలిపింది. పవన్ కల్యాణ్‌తో రీసెంట్‌గా ఓ సెల్ఫీతీసుకున్నానని, త్వరలోనే ఆ సెల్ఫీ పోస్ట్ చేస్తానని నిధి ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. తనకు తెలుగు బాగా మాట్లాడటం వచ్చు అని, కేవలం అందరికీ నమస్కారం అనే బ్యాచ్ కాదని ఫన్నీగా ఆన్సర్ చెప్పింది. పీఆర్ మెయింటేన్ చేయడం తనకు కష్టమైన పనిగా అనిపిస్తుందని పేర్కొంది. నెక్ట్ ఇయర్ తన రెండు మూవీస్ రాజా సాబ్, హరి హర వీరమల్లు రిలీజ్ అవుతాయని, ఆ రెండు చిత్రాలతో నాయికగా ప్రేక్షకులకు మరింత చేరువవుతానని ఆశాభావం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్. ఈ రెండు చిత్రాలతో పాటు మరో సర్ ప్రైజింగ్ మూవీ కూడా ఉందని తెలిపింది.



హీరోయిన్ నిధి అగర్వాల్

# 'పా..పా'..ట్రైలర్ లాంచ్



తమిళ బ్లాక్ బస్టర్ మూవీ డా..డా మూవీ తెలుగులో పా.. పా.. టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. డిసెంబర్ 13న ఈ మూవీ ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఆసందర్భంగా తాజాగా పా.. పా.. మూవీ ట్రైలర్‌ను క్రేజీ డైరెక్టర్ మారుతి విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. తమిళ సెన్సేషనల్ మూవీ డా..డా తెలుగులో పా.. పా.. పేరిట విడుదలవ్వడం సంతోషంగా ఉందని, ఈ సినిమా తెలుగులోనూ బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ సబ్జెక్ట్ తెలుగు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందన్నారు. పా.. పా.. చిత్రయూనిట్‌కు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది తమిళంలో డా..డా మూవీ సెన్సేషనల్ హిట్ సాధించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా, డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన డా..డా చిత్రం తమిళ ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకుంది. కోలీవుడ్ ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు 30 కోట్లు వసూళ్లు సాధించి బ్లాక్ బస్టర్‌విజయాన్ని నమోదు చేసుకుంది. హార్ట్ టచ్ అయ్యే పాటలు ఈ సినిమాకు మరో హైలైట్ అని చెప్పుకోవచ్చు. ఒకప్పటి పాపులర్ సాంగ్స్ మాదిరిగానే ఈ సినిమా పాటలు స్థిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమని చిత్రయూనిట్ చెబుతోంది. ఈసినిమాలోని పాటలుచాలా హైలెట్‌గా నిలుస్తాయని అన్నారు. తండ్రి కొడుకుల సెంటిమెంట్‌తో తెరకెక్కి తమిళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన డా..డా చిత్రం పా.. పా.. పేరుతో తెలుగుప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటుందని నిర్మాత నీరజకోట తెలిపారు. భావోద్వేగం, ప్రేమ,కామెడీ.. ఇవన్నీ సరైన స్థాయిలో మిక్స్ చేసిన ఈ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా.. తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అవుతుందని, బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంజీఎం సంస్థ నుంచి అచ్చిబాబు విడుదలచేయబోతున్నారని చెప్పారు.


ప్రొడక్షన్‌హౌస్: జెకెఎంటర్టైన్మెంట్స్, నిర్మాత: నీరజ కోట, హీరో: కవిన్, హీరోయిన్: అపర్ణాదాస్, నటీనటులు:భాగ్యరాజా, వీటీవీ గణేష్, ఐశ్వర్య,ప్రదీప్‌శక్తి మ్యూజిక్: జెన్‌మార్టిన్ సాహిత్యం: రవివర్మ ఆకుల, పీఆర్వో: కడలి రాంబాబు, అశోక్ దయ్యాల.

# ఈ నెల 27న 'డ్రింకర్ సాయి' విడుదల



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్‌సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్‌బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. డ్రింకర్ సాయి సినిమా రిలీజ్ డేట్ ను మూవీ మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నెల 27న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. డ్రింకర్ సాయి టీజర్ తో పాటు రీసెంట్ గా రిలీజ్ చేసిన బాగి బాగి.. లిరికల్ సాంగ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. డ్రింకర్ సాయి సినిమా యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది.

నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు, టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, ఎస్ఎఫ్ఎక్స్ రఘు వీఎఫ్ఎక్స్: సుమరం రెడ్డి.ఎన్, ఆర్ట్: లావణ్య వేములపల్లి, కొరియోగ్రఫీ: భాను, మోయిన్, డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ ృ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్ పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్: బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్, రచన, దర్శకత్వం: కిరణ్ తిరుమల శెట్టి.




# బెల్లంకొండ సురేష్‌కు నిర్మాతగా 25 యేళ్లు పూర్తి



నిర్మాతగా జర్నీ స్టార్ట్ చేసి 25 ఏళ్లు అయ్యింది. ఇండస్ట్రీలో నిర్మాతగా 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇది వండర్ ఫుల్ జర్నీ. ఇది నాకు 57వ బర్త్ డే. 2015లో గంగ రిలీజై సూపర్ హిట్ అయ్యింది. తర్వాత సినిమా చేయలేదు. మళ్లీ ఏప్రిల్ నుంచి ప్రాజెక్ట్స్ స్టార్ట్ చేస్తున్నాను అన్నారు ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్. నిర్మాతగా ఇండస్ట్రీలో సక్సెస్ ఫుల్‌గా 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు బెల్లంకొండ సురేష్. అలాగే గురువారం (డిసెంబర్ 5) ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా విలేకరులు సమావేశంలో తన సినీ జర్నీ గురించి, చేయబోయే ప్రాజెక్ట్స్ గురించి పనులు విశేషాల్ని పంచుకున్నారు.

**నిర్మాతగా 25 ఏళ్ల జర్నీ ఎలా అనుభూతిని ఇచ్చింది?**

ఇది వండర్ ఫుల్ జర్నీ. 25 ఏళ్లలో 38 సినిమాలు చేశాను. ఈ జర్నీ పట్ల చాలా హ్యాపీగా వున్నాను. కీర్తి ప్రతిష్టలు ఇండస్ట్రీలోనే సంపాదించుకున్నాను. శ్రీహరితో సాంబయ్య సినిమాతో సక్సెస్ ఫుల్‌గా జర్నీ స్టార్ట్ చేశాను. ఆ సినిమా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీహరి మన మధ్య లేకపోవడం చాలా బాధకరంగా వుంది. తన మంచి నటుడే కాదు గొప్ప వ్యక్తి. **ఈ బర్త్ డే స్పెషల్ ఏమిటి?** ఏప్రిల్ నుంచి మళ్ళీ సినిమాలు స్టార్ట్ చేస్తున్నాను. ఫస్ట్ మా అబ్బాయితో స్టార్ట్ చేస్తున్నాను. **9ఏళ్ల గ్యాప్ రావడానికి కారణం?** పిల్లలు బయట సినిమాలు చేస్తున్నారు. అందుకే గ్యాప్ ఇవ్వాల్సి వచ్చింది. పెద్ద అబ్బాయి కెరీర్ సెట్ అయ్యింది. చిన్నబ్బాయి సెట్ చేసుకుంటున్నాడు. రెండు మంచి ప్రాజెక్ట్స్ వచ్చాయి. వాటితో తను కూడా సెట్ అయిపోతాడు. ఏప్రిల్‌లో ఇద్దరి అబ్బాయిలు ప్రాజెక్ట్స్ స్టార్ట్ అవుతాయి. త్వరలోనే ఆ ప్రాజెక్ట్స్ గురించి పూర్తి వివరాలు చెబుతాను. పెద్ద అబ్బాయి శ్రీనివాస్ ప్రస్తుతం నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. టైసన్ నాయుడు, సాహూతో సినిమాలు జరుగుతున్నాయి. గరుడన్‌కి రిమేక్‌గా చేస్తున్న సినిమా క్రిస్మస్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. కోడిరామకృష్ణ గారి అల్లుడు నిర్మాణంలో చేస్తున్న సినిమా మ్యాసీవ్ బడ్జెట్ ఫిల్మ్. దానికిచాలా సీజీ వర్క్ వుంటుంది. అది చాలా పెద్ద సినిమా. చాలా ఓపికగా చేస్తున్నారు.


**తొమ్మిదేళ్ల గ్యాప్ తీసుకున్నారు కదా.. ప్రొడక్షన్‌లో ఎలాంటి మార్పులు వచ్చాయి?**

నేను ప్రొడక్షన్ లోనే వున్నాను. హిందీ ఛత్రపతి నేనే ఎక్జిక్యూట్ చేసి ఇచ్చాను. ప్రొడక్షన్ లో అప్పటికి ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయి. **మీకు అగ్ర నిర్మాత అనే పేరు తీసుకొచ్చిన సినిమా ఆది. మళ్ళీ ఎన్టీఆర్ తో కాంబినేషన్ సెట్ అయ్యే ఛాన్స్ ఉందా?** అది మన చేతిలో లేదు కదా. అన్ని సెట్ అవ్వాలి. నేను అందరితో టచ్‌లో వున్నాను. వినాయక్ తో డైలీ మాట్లాడుతుంటాను. అలాగే పూరి జగన్నాథ్ అంటే నాకు చాలా ఇష్టం. నా ఆటో గ్రాఫ్ రీరిలీజ్ చేస్తామని గతంలో చెప్పారు. **చెన్నకేశవ రెడ్డి రీరిలీజ్‌కి ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?** మేము ఊహించిన దానికంటే అద్భుతమైన రెస్పాన్స్, రెవెన్యూ వచ్చింది. మళ్ళీ బాలయ్య బాబుతో వందశాతం సినిమా చేస్తాను. **కథ నచ్చిన తర్వాత మీరు బోయపాటికి బ్లాంక్ చెక్ ఇచ్చారని విన్నాం?** లేదండి. బోయపాటి గారు ప్రేమతో వచ్చి నాకు సినిమా చేస్తానని చెప్పారు. రెమ్యునిరేషన్ తగ్గించుకొని మరీ చేసిన వ్యక్తి. ఈ విషయంలో బోయపాటి గ్రేట్ పర్సన్. జయ జానకి నాయక హిందీలో డబ్ అయి 900 మిలియన్స్ వ్యూస్‌తో నెంబర్ వన్ ప్లేస్‌లో వుంది. **మీకు ఇండస్ట్రీలో గాడ్ ఫాదర్?** మోహన్‌బాబు. నాకు ఎవరూ సపోర్ట్ లేనప్పుడు ఆయన నన్ను సినిమాకి మేనేజర్‌ని చేశారు. ఆయన నా దేవుడు. **కొత్త దర్శకులతో పని చేయాలని ఉందా?** కొత్త దర్శకులు మంచి సినిమాలతో వస్తున్నారు. సామవరగమనా,క, కమిటీ కుర్రాళ్ళు ఇలా మంచి సినిమాలు వచ్చాయి. కథ కుదిరితో అందరితో పని చేయాలని వుంది. **గతంలో మీరు చాలా మంచి రిమేక్స్‌తో హిట్స్ అందుకున్నారు.. ఇప్పుడా ఆలోచనలు వున్నాయి?** ఒక రిమేక్ తీసుకున్నాను. అది తెలుగు సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం వుంది. **ఈ రోజుల్లో అడ్వాన్స్ ఇచ్చి సినిమా చేయాలనిపించే దర్శకుడు?** పూరి జగన్నాథ్. ఆయనతో సినిమా చేయాలని వుంది. హీరోయిజాన్ని మారుస్తాడు. హీరోని ఎలివేట్ చేస్తాడు.

# 'యుఫోరియా' సెకండ్ షెడ్యూల్ ప్రారంభం

వైవిధ్యమైన,హిట్ సినిమాలకు పెట్టింది పేరైన బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ ప్రస్తుతం యూత్‌ఫుల్ సోషల్ డ్రామా యుఫోరియాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దురాగతాలపై తెరకెక్కుతోన్న సినిమా అని అనౌన్స్ చేసినప్పటి నుంచి అందరిలోనూ సినిమా ఆసక్తి మరింత పెరిగింది. ఇటీవల విడుదలైన మూవీ గ్లింప్స్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి. ప్రస్తుతం సినిమా నిర్మాణ దశలో ఉంది. రీసెంట్‌గా ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకణ పూర్తయ్యింది. అదే యుఫోరిక్ ఎనర్జీతో మేకర్స్ ఇప్పుడు సెకండ్ షెడ్యూల్ షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన స్పెషల్ అప్‌డేట్ ఇస్తూ సెట్స్ నుంచి ఓ స్పెషల్ వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో ఎవర్‌గ్రీన్ బ్యూటీఫుల్ యాక్ట్రెస్ సెట్స్‌లో మనకు కనిపించారు. ఆమె మేకప్ వేసుకోవటం, షూటింగ్‌లో పాల్గొనటం వంటి సన్నివేశాలను మనం ఆ వీడియోలో చూడొచ్చు. ఆమె రాకతో ఆ సెట్స్‌కు మరింత ఉత్సాహం వచ్చింది. ఈ గ్లింప్స్ వీడియోలో వెర్సటైల్ డైరెక్టర్ గుణశేఖర్‌గారిని మనం గమనించవచ్చు. 20 ఏళ్ల క్రితం గుణ శేఖర్, భూమిక సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ ఒక్కడు మూవీలో కలిసి పని చేసిన సంగతి తెలిసిందే. యుఫోరియా కోసం మరోసారి ఈ బ్లాక్ బస్టర కాంబో చేతులుకలిపింది. భూమికను దృష్టిలోఉంచుకుని గుణశేఖర్ ఓ పవర్‌ఫుల్ రోల్‌ను క్రియేట్ చేశారు. ఇప్పుడు విడుదల చేసిన గ్లింప్స్ చూస్తుంటే పవర్‌ఫుల్ రోల్‌లో భూమిక ఎలా మెప్పించనున్నారోనని ఆసక్తి మరింత పెరిగింది. ఇంకా ఈ చిత్రంలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లికితా యలమంచిలి, అడ్డాల పృథ్వీరాజ్, కల్పలత, సాయిశ్రీనికా రెడ్డి, ఆశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ రెడ్డి, లికిత్ నాయుడు తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రాగిణి గుణ సమర్పణలో యుఫోరియా చిత్రాన్ని నీలిమ గుణ నిర్మిస్తున్నారు. ప్రవీణ్ కె.పోతన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి ప్రవీణ్ పూడి ఎడిటర్. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ కాల భైరవ సంగీతాన్ని సమకూరుస్తున్నారు.





## ఇంట్లో దుమ్ము చేరకూడదు..



ఢిల్లీలో గాలి నాణ్యత పూర్తిగా పడిపోయింది. 500 కంటే ఎక్కువ ఎయిర్ క్వాలిటీ(లతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ బయటకు వచ్చే పద్ధతి నడుస్తోంది ఆంట్లో ఉన్నా కాలుష్యం కోరలు చాస్తోంది. కానీ ఒక ఇల్లు మాత్రం స్వచ్ఛమైన గాలితో ఉంది. హిమాచల్ ప్రదేశ్ కొండల్లో కున్నా నాణ్యమైన గాలితో బలవంతులతో ఇప్పుడిప్పుడే నెత్తింట వైరలవుతోంది. సస్టైయినబిలిటీకి చిరునామాగా మట్టి లేకుండా వర్మీ కంపోస్ట్, ముండే వేసవిలోనూ పెంచారు70 ఏళ్ల వినోకార్క క్యాన్సర్, ఎలాంటి రసాయన ఎరువులు పురుగు మందులేని కూరగాయలను పండించుకోవాలనుకున్నారు. అందుకోసం పర్యావరణహిత అశ్వాని ఎంపిక చేస్తారు. చేపలు, మొక్కల పెంపకాన్ని అనుసంధానించారు. చేపల ట్యాంకుల్లోని వీక్లీ సైన్ ద్వారా మొక్కలకెళ్లి ఏర్పాటు చేశారు. దానితో చేపలు వివరించిన అమోనియాను మొక్కలు గ్రహించిన నీరు శుద్ధి అవుతుంది. ఈ నీరు తిరిగి మళ్లీ వేసల ట్యాంకుల్లోకి వెళ్లేలా చేశారు. దాంతో చేపలూ ఆరోగ్యంగా పెరుగుతాయి. మొక్కలకీ సహజ ఎరువు లభ్యమవుతుంది. అప్పుడు మేం బయటనుంచి ఏమీ కొవడం లేదు. మా ఇంట్లో పండినవే వండుకుంటున్నాం. పైగా ఈ మొక్కల వల్ల మా ఇంట్లో 'దుమ్ము కూడా చేరదు' అంటారు రౌర్ పైగా వర్షపునీటిని నిల్వచేసి తిరిగి బాడుకునేలా ఇంటిని డిజైన్ చేయించు కున్నారు. నేడుగా సూర్యరశ్మి అవసరం లేని మొక్కలకు యూవీ కాంతి ఏర్పాటైంది. చివరకు చేపలకు వేసే ఆహారం కూడా స్వయంగా తయారు చేసుకుంటున్నారు పాలకూర, కేట్, సెలరీ, పుదీనా, లెట్యూస్,.. వంటి గ్రీన్ వాటిని హౌస్ నూ, నారింజ, నిమ్మ, బరాణి, టొమాటో, బీన్స్, మిర్చి... వంటి పండ్లూ కూరగాయలను మిద్దె మీద పండించుకుంటున్నారు. అలాగని కేవలం మొక్కల పెంప కానికే పరిమితం కాలేదీ జంట. ప్రతి ఆదివారం షెఫ్ అవతారమెత్తేస్తారట. ఆసక్తి ఉన్నవాళ్లని 'పాప్ అప్ లాండ్'కి ఆహ్వానించి ఫ్రెంచ్, లెబనీస్, జపనీస్ వంటకాలు వండి వడ్డిస్తుంటారు. వంటకాలు ఉన్నా ఆ ఇంటిని చూడామనీ కాసేపయినా స్వచ్ఛమైన గాలిని పీల్చుకుందామనీ చాలామంది వస్తున్నారట. వారికి తెలిసినదాన్ని నలుగురితో పంచుకోవాలన్న ఆసక్తితో కౌర్ ద్వయం మొక్కల పెంపకంపై ఆన్‌లైన్‌లో క్లాసులూ ఉన్నాయి. చాలామంది యువత మాకంత టైం లేదు అంటుంటారు. కానీ ముందు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టండి. తీరిక, ఆసక్తి అవే దొరుకుతాయి" ఆక్వాపోనిక్స్ పట్ల అందరికీ అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. కౌర్. అందుకే ఎడారిలో ఒయాసిస్సులా పొగచూరిన ఢిల్లీలో హాయిగా ఊపిరి తీసుకుంటోంది!

## ఆత్మవిశ్వాసమే విజయానికి కారణం..



**హాయిగా అడిపాడే వయసులో... విద్యుదాఘాతానికి గురైంది. ఆ ప్రమాదం ఆ చిన్నారిని చక్రాల కుర్చీకే పరిమితం చేసింది. అలాగని కుంగిపోలేదు. అంతులేని ఆత్మవిశ్వాసంతో చిత్రకళలోనూ ఆటల్లోనూ రాణించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో అవార్డులెన్నో అందుకుంది. తాజాగా 'వరల్డ్ బౌసియా ఛాలెంజర్ 24'లో పాల్గొని రెండు రజత పతకాలు సాధించి అందరికీ స్ఫూర్తిగా నిలిచిన పరితా ద్వివేదీ కథ ఇది:**

నాన్న ఆర్మీ ఉద్యోగి. అమ్మ గృహిణి, మాది యూపిలో కాన్పూర్. నాకు ఇద్దరు చెల్లెళ్లు, తమ్ముడు. నాకు నాలుగేళ్లప్పుడు ఓరోజు మావయ్య ఇంటికి వెళ్లా అక్కడ పిల్లలందరితో కలిసి ఆరుబయట ఆడుకుంటూ పైనుంచి వేలాడుతున్న ఓ వైర్ని టచ్ చేయడంతో స్పృహ కోల్పోయానట. అది హై టెన్షన్ ఎలక్ట్రిక్ వైర్ కావడంతో కరెంట్ షాక్ కొట్టింది. దాంతో నా రెండు చేతులతోపాటు ఎడమకాలు మోకాలి వరకూ విద్యుదాఘాతానికి గురై పూర్తిగా కాలిపోవడంతో వాటిని డాక్టర్లు చూసి తొలగించారు. మెలకువ వచ్చి చేతులు, ఒక కాలు సగభాగం లేదు రోజుల తరబడి ఏడుస్తూనే ఉన్నానట. ఒంటరిగా ఉంటున్న నన్ను అమ్మానాన్న స్కూల్లో చేర్చాలనుకున్నారు. దాంతో ముందుగా అమ్మ నాకు పాదంతో ఎలా రాయాలో నేర్పించింది. అలా అమ్మ ధైర్యాన్నిచ్చింది.


అందరిబాబు. ఇంట్లో ఎవరూ నన్ను దివ్యాంగురాలిగా చూడకుండా అందరిలానే చూసేవారు. తోబుట్టువులతో కలిసి సాధారణ పాఠశాలలోనే చదువుకున్నా. అమ్మ నా పనులన్నీ ఎలా చేసుకోవాలో నేర్పించేది. కాకపోతే వాళ్లంతా చేతులతో చేస్తే నేను నా కాలితో చేసేదాన్ని. దీనికోసం ఎంతో సాధన చేసేదాన్ని. అటు చదువు, ఇటు నా వ్యక్తిగత పనుల విషయంలోనూ నాతో నేనే పోటీ పడేదాన్ని. ప్రతి చిన్న పనీ నాకు ఛాలెంజే అయినా నేర్చుకుని అందరితో సమానంగా ఉండేదాన్ని. ఓసారి స్కూల్లో బొమ్మలపోటీ పెడితే నాకూ వేయాలనిపించింది. అదే ఇంటికొచ్చి అమ్మతో చెబితే పాదంతో పెన్సిల్ పట్టుకోమంది. క్రమేపీ నోటితోనూ పెన్సిల్ పట్టి బొమ్మలు వేయడం నేర్చుకున్నా ఎంతో సాధన చేశా. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బాల్యం నుంచి వేసిన పెయింటింగ్‌లకు అవార్డులెన్నో వచ్చాయి. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ డిగ్రీ చేశా. చదువులో దివ్యాంగ కోటతో కాకుండా మెరిట్ తోనే సీటు సాధించేదాన్ని. ఇదంతా అమ్మ అందించిన ఆత్మవిశ్వాసమే. నాకొచ్చిన చిత్రకళను పేద పిల్లలకెందరికో నేర్పిస్తున్నా

**ఉద్యోగిగా...** నా సాధన ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా" నన్ను ఆ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ తీసుకుంది. అంతేకాదు, అక్కడే హార్టికల్, హౌసీ. కాల్‌సెంటర్ విభాగాలకు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించింది. నన్ను అంతా ఆఫీస్‌లో 'మిస్ పర్ఫెక్ట్' అంటుంటారు.



**కళలో... క్రీడలో ..** చిత్రకళలో బాల్యం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులెన్నో అందుకుంది. అయితే అన్నింటిలోకి 2006లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్కలాం చేతులమీదుగా 'బాల' పురస్కారం ఎంతో ఆనందాన్ని కలిగించింది. అలాగే నా సాధనకు వచ్చిన మైండ్ ఆఫ్ స్టీల్ పురస్కారానికి ఓ మహిళగా గర్విస్తున్నా. ఓసారి స్నేహితుల ద్వారా విని 'బౌసియా' క్రీడ నేర్చుకోవాలనిపించింది. రెండు ఇనుపరాడ్ల మధ్య టెక్నికల్గా అమర్చే బాల్ను చిన్న ఊచతో కదిలించి దూరంగా వెళ్లేలా చేయాలి. నోటితోనే ఊచను కదల్చడం సాధన చేశా. 2022లో శిక్షణ తీసుకుని గోవా టోర్నమెంట్ పాల్గొని స్వర్ణం అందుకున్నారు. ఆ తరవాత మధ్యప్రదేశ్‌లో 8వ బౌసియా నేషనల్ జూనియర్ ఛాంపియన్ షిప్ వెండి పతకం, వరల్డ్ బ్రౌసియా చాలెంజర్2024లో మనదేశం తరపున రెండు రజత పతకాలు సాధించా. గత ఏడాదే నాకోసం వైద్యులు కృత్రిమకాలు తయారు చేసి ఇవ్వడంతో అందరిలా అడుగులు వేయగలుగుతున్నా. గతం ముఖ్యమని భావించా నన్ను నేను నేటి కోసం నిరంతరం సాధన చేస్తుంటా.


## అతివలకు బొట్టుహారం!



ధగధగలాడే నగ... అమ్మాయి మెడలోకి చేరిందంటే చాలు... దాని అందం రెట్టింపు అయిపోతుంది. అందుకే, తరలెన్ని మారినా మగువలకు వాటిపై ఇష్టం తరగదు. అలాగని ఎప్పుడూ ఒకేరకంగా ఎంచుకుంటే ఏం బాగుంటుంది చెప్పండి? కాలంతో పాటు వచ్చే కొత్తదనం వాటిలో కనిపించాలి. పాతవే అయినా నయా లుక్ మెరిపించాలి అంటోంది ఈతరం. వారి ఆలోచనలకు తగ్గట్లే వైవిధ్యంగా డిజైన్ చేసి ఇస్తున్నారు. అలాంటిదే ఈ బొట్టుహారం ట్రెండ్ కూడా. ఇంతకీ ఇవేంటనేగా... ఒకప్పుడు హారానికో, నెక్లెస్కో... పెండెంట్లలా వేలాడిన బొట్టు బిల్లులు ఆ తర్వాత కాలంలో బొట్టు మాలలుగా మారాయి. ఇప్పుడు వరుసల్లో పేర్చి హారంగా తీసుకొచ్చారు. వీటిలో అచ్చంగా బంగారంతో చేసినవే కాదు... రాళ్లూ, నవరత్నాలు పొదిగినవీ, రకరకాల ఆకృతుల్లో తీర్చిదిద్దినవి చాలానే ఉన్నాయి. వీటిని వేసుకుంటే ఆడంబరంగానే కాదు... నిండుగానూ కనిపించొచ్చు. అలాంటివే ఈ డిజైన్లన్నీ! మ మీకేం నచ్చాయి?

ఫ్యాషన్ ఫ్యాషన్















## పోట్లాటలు వీటిపైనే..



దాదాపు ప్రతి ఇంట్లోనూ ఇవి ఉంటాయి

అలూమగల మధ్యనే కాదు, తల్లిదండ్రులూ, పిల్లల మధ్య వస్తుంటాయి. ఇవి చేని గురించి ఉంటాయనేదానిపైన అమెరికాలో ఓ పరిశోధన చేశారు. ఇంట్లో 417 ఏళ్ల మధ్య వయసు పిల్లలు ఒక్కరైనా ఉన్న 593 మంది తల్లిదండ్రులపైన ఈ అధ్యయనం చేశారు. కమ్యూనికేషన్ సరిగ్గా లేకపోవడమే అలూమగల మధ్య వాదనలకు ప్రధాన కారణమట. ఆపై వారి భావోద్వేగాలు, పిల్లల పెంపకం, ఇంటి పనులు, ఆర్థిక అంశాలు.. దోహదపడుతున్నాయి. గత యాభయ్యేళ్లలో ఎన్నో సంస్కృతీ సంప్రదాయాలు, సాంకేతికంగా మార్పులు వచ్చినా దంపతుల మధ్య పోట్లాటలకు కారణాలు మాత్రం మారలేదట. దీన్నిబట్టి భార్యాభర్తల అన్యోన్యతకు అవసరమయ్యే ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవచ్చని చెబుతున్నారు. అధ్యయన కర్తలు. తల్లిదండ్రులుటీనేజర్ల మధ్య చూస్తే... ఇంటి పనులు, గది శుభ్రత, సాంకేతిక అంశాలు, ఫోన్ వినియోగంపై వాదనలు ఉంటాయట. త్వరగా నిద్రకు ఉపక్రమించకపోవడం, నచ్చవంటూ ఆహారంలో కొన్నింటిని వదిలేయడం.. లాంటివి చిన్న పిల్లలతో వాదనలకు దారి తీస్తున్నాయట. చదువు, ఆర్థిక పరిస్థితి, వయసు.. లాంటివాటితో సంబంధం లేకుండా అన్ని ఇళ్లలోనూ ఇవి సాధారణంగా కనిపిస్తాయంటున్నారు. కుటుంబాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే, ఇంట్లో పోట్లాటలు తగ్గి, బంధాలు మరింత దృఢమవుతాయంటున్నారు పరిశోధకులు.

### చెలి చిట్కా

- వావిం టాకు పావుతులం మిరియాలు పావు తులం నూరి మూడు రోజులు రెండుపూటలా పుచ్చుకొనిన పచ్చకామెర్లు తగ్గును. చప్పిడి పత్యం.
- నూనె తెలగపిండి బెల్లం, జిల్లేడుపాలు సమపాళ్ళుకలిపి యిచ్చిన పిచ్చికుక్క కాటుతగ్గి విషము హరించును.

## మీ భర్తను మార్చుకోండి !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** మీ భర్తను మార్చుకోండి కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు. అప్పుడు ప్రేమ అంటూ వెంటబడ్డారు. నేను కాదంటే చచ్చిపోతానని ప్రాధేయపడ్డారు. ఆయన తీరు చూసి దేవదాసుకంటే గొప్ప ప్రేమికుడని భావించాను. నేను కాదంటే మందుకు బానిసై బతుకు భారం చేసుకుంటారని భ్రమించాను. ఇప్పుడు తాగివచ్చి బెల్టుతో కొడుతున్నారు. అడ్డు వచ్చిన అమ్మా, నాన్నలకు దెబ్బలుతప్పడం లేదు. రెవెన్యూ డిపార్టుమెంటులో పనిచేస్తున్నందున లంచాలు బాగా వస్తుంటాయి. అక్రమ సంపాదనతో రోజు తాగి ఇంటికి వస్తున్నారు. మాట్లాడితే ఎదురు మాట్లాడుతావా అంటూ కొడుతారు. మాట్లాడకపోతే తాను అంటే నిర్లక్ష్యమా అంటూ కొడుతారు. అంటే ఏది చేసినా ఏమిమాట్లాడినా తిట్లుదెబ్బలు తప్పడం లేదు. నేను బి.టెక్ పాసయ్యాను. ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నా వయస్సు 23 ఏళ్ళు. మావారు రెవెన్యూ డిపార్ట్‌మెంటులో పనిచేస్తునందున, ఆఫీసు పని మీద పలుసార్లు ఆయనను కలవవలసివచ్చింది. అతను డిగ్రీ చదివి కాంపిటీటివ్ పరీక్ష పాసై ఉద్యోగం సంపాదించారు. ఆయన వయస్సు 25 ఏళ్ళు. ఆయనను కలిసే క్రమంలో సాన్నిహిత్యం పెరిగి ప్రేమగా మారింది. అయితే కులం వేరు కావడంతో మా అమ్మా నాన్న పెళ్ళికి సమ్మతించలేదు. దీనితో ఆయన నన్ను ప్రాధేయపడటం ప్రారంభించారు. నేను కాదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారు. ఒక రోజు తాగి తూలుతూ నా వద్దకు వచ్చి పడ్డాడు. దీనితో నా మనసు కరిగి పోయింది. నా కోసమే ఆయన తపిస్తున్నారని, కాదంటే దేవదాసులా మారిపోతారని భయపడ్డాను. మా అమ్మ నాన్నలను కాదని ఆతనితో వెళ్ళిపోయి గుడిలో పెళ్ళి చేసుకున్నాను. మా పెళ్ళి జరిగిన ఏడాదిన్నర కావస్తున్నది. మూడు నెలలు మా కాపురం బాగానే ఉంది. రాను రాను నరక ప్రాయంగా మారింది. ఇప్పుడు ఏమి చేయాలో అర్థం కాకుండా ఉంది. ఆయనను వదిలి విడాకులు తీసుకుందామంటే అందరిలో హేళనపాలు కావాల్సి వస్తుందని భయమేస్తున్నది. కలిసి ఉండాలంటే నరకం కనిపిస్తోంది. దీంతో నిద్రాహారాలకు దూరం అవుతున్నాను. డిప్రెషన్‌లోకి జారుకుంటానేమో అన్న భయం వేస్తోంది. ఈ దశలో నాకు సరైన మార్గదర్శనం చేయగలరు.

- ఒక సోదరి, విజయవాడ.



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. మీ భర్త తాగుడు వ్యసనానికి బానిసఅయ్యారు అనడంలో సందేహం లేదు. మీ పరిచయానికి ముందునుంచే ఆయనలో వ్యసనం ఉంటుంది. కొందరిలో తాగిన తరువాత శాడిజం లేదా సైకోసిస్ లక్షణాలు కనిపిస్తాయి. ఆ సమయంలో హింసాత్మకంగా ప్రవర్తిస్తారు. కాబట్టి ఆయన పట్ల సానుభూతితో ఆలోచించి, క్షమించి మార్చడానికి ప్రయత్నం చేయండి. మీరు ఆయనను వదిలిపెట్టినా, విడాకులు ఇచ్చినా సమస్య పూర్తిగా పరిష్కారం కాదు. అదిమీకు కూడ కొత్త సమస్యగా మారే అవకాశం ఉంది. ఆయన పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉంది. కాబట్టి ఆయనను మార్చుకోవడమే ఉత్తమ పరిష్కార మార్గం. ఆయనను అనునయంతో ఒప్పించి వ్యవసన విముక్తి ( డి-అడిక్షన్) కేంద్రంలో చేర్పించండి. అక్కడ సైకియాట్రిస్టు ఉంటే మంచిది లేకుంటే విడిగా సైకియాట్రిస్టును కలిసి చికిత్స చేయించండి. ఒక విధంగా చెప్పాలంటే వ్యసనం కూడ ఒక మానసిక రుగ్మతే మీ వారిలో దీనితో పాటు మరికొన్ని విపరీత లక్షణాలు ఉన్నాయి. వ్యసనం మాన్పించడంతోపాటు చికిత్స చేయిస్తే ఆయనలో మార్పు తప్పకుండా వస్తుంది. ముందు మీరు మానసిక దృఢత్వం, ఆత్మ విశ్వాసం పెంచుకుని సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోండి.

వ్యథ

## ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- ★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- ★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ★ ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
- ★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

**Gmail: cheli@vaartha.com**

## అరటి పొరటు



**కావలసిన పదార్థాలు :** కూర అరటికాయలు: రెండు, పచ్చికొబ్బరి తురుము: అర కప్పు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు: అర టీస్పూన్, ఇంగువ: చిటికెడు, మినుప పప్పు, శనగ పప్పు: ఒక టీస్పూన్ చొప్పున, పసుపు: పావు టీస్పూన్, ఎండు మిర్చి: రెండు, పచ్చిమిర్చి: ఒకటి, అల్లం: అంగుళం ముక్క, ఉల్లిగడ్డ: ఒకటి, ఉప్పు: తగినంత, కారం: ఒక టీస్పూన్, కొత్తిమీర తురుము: కొద్దిగా, నిమ్మరసం: రెండు టీస్పూన్లు.

**తయారీ విధానం :** ముందుగా అరటి కాయలను ఉడికించి పొట్టుతీసి సన్నగా తురుముకోవాలి. పాన్‌లో నూనె వేడయ్యాక ఆవాలు, మినుప పప్పు, శనగ పప్పు, ఎండుమిర్చి, సన్నగా తరిగిన అల్లం, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి వేసి దోరగా వేయించాలి. అన్నీ బాగా వేగాక అరటి తురుము, కారం, ఉప్పు, పసుపు, ఇంగువ వేసి కొద్దిగా నీళ్లు చల్లి మూతపెట్టి సన్నటి మంటపై అయిదు నిమిషాలపాటు మగ్గించాలి. చివరగా కొబ్బరి తురుము, నిమ్మరసం, కొత్తిమీర తురుము వేసి బాగా కలిపితే వేడివేడి అరటి పొరటు సిద్ధం.

## శ్రద్ధా భక్తి బఢావో..

కాకడ ఆరతి మొదలు పెట్టక ముందే సాయినాథునికి ముచ్చటగా మూడు గీతాలు వినిపిస్తారు. ఆ మూడు గీతాలలో చివరది 'ఓం జయ జగదీశ హరే' అనే గీతం. ఈ గీతాన్ని భారతదేశంలో వినని వారుండరు అంటే అతిశయోక్తి కానే కాదు. దేవాలయాలలోనే కాదు. మందిరాలలోనే కాదు, గృహాలలో కూడా ఈ గీతం వినిపిస్తుంది. అతి కొద్ది మార్పు చేర్పులతో లక్ష్మీ, శివ మొదలైన దైవాలకు అనుగుణంగా వర్తింప చేసేటట్లు మార్చి ఆరతి ఇస్తాయి. దైవం ఏ రూపంలోనున్నా ఒకడే గదా ! ఈ గేయ రచయిత మరణశయపై ఉన్నాడు. అప్పుడు ఆయన భారత దేశంలో హిందీ రచయితలు ఇద్దరున్నారు. నేటి నుండి ఒక్కరే ఉంటారు. అని తాను ఒక సుప్రసిద్ధ హిందీ రచయితగా మాట్లాడాడు. అలా ఆయన మాట్లాడటం గర్వం, అహంకారాలతో కూడినది కాదు. అది సత్యమే అంటారు. ఎందరో సాహితీ వేత్తలు.



ఆ గేయ రచయిత పేరు శ్రీ శ్రద్ధారాం ఫిల్లౌరి. ఆయన మరణించినా ఆయన కీర్తి అజరామరమే. ఆయన 24 జూన్ 1881లో జన్మించారు. జన్మతః హిందువు. సిక్కు మతస్థురాలు ఆయన సతీమణి. శ్రీ శ్రద్ధారాం హిందీ సాహిత్యంలో తనదంటే ఒక స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. హిందీ భాషలోని మొదట నవల 'భాగ్యవతిని రచించాడాయన. అసలు విషయం అదే కాదు. ఈ నవలను పెండ్లి అయిన తర్వాత కూతురుకు సారెగా ఇచ్చి పంపేవారు పుట్టింటి వారు. అంతటి గొప్ప నవల అది. శ్రీ శ్రద్ధారాం సంస్కారవంతుడు. ఆడ శిశువు పుట్టటం నేరం కాదని, ఆడ మగ శిశువులకు తేడా ఏమీ ఉండదని ఆయన అందరికి ఉద్బోధ చేసేవాడు. పాఠకులను ఉత్తమ సంస్కారవంతులుగా చేసే సంస్కారం ఈ శ్రద్ధారాంది. ఇంకా, ఈయన రచించిన పంజాబీ 'బాత్ చిత్' అలవాటి బ్రిటిష్ హమాంలోని ఐసిఎస్ అధికారులకు అది పరీక్ష గ్రంథం. శ్రీ శ్రద్ధారాల ఫిల్లౌరి గీతం 'ఓం జయ జగదీశ హారే'.. అనేక చలన చిత్రాలలో కూడా చోటుర దక్కించుకుంది. జగదీశ హరే.. అనేక చలన చిత్రాలలో కూడా చోటు దక్కించుకుంది. జగదీశుని మనసారా కీర్తించే ఆ గీతాన్ని విని, మనం ఆ రచయిత శ్రీ శ్రద్ధారాం ఫిల్లౌరిని మనసారా స్మరిద్దాం.

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం


# 10 వికెట్ల తేడాతో నెగ్గిన ఇండియా

## యుఎఇ 137 రన్స్‌కు ఆలౌట్



**ఢిల్లీ:** ఆసియా కప్‌లో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఇండియా -19 జట్టు 10 వికెట్ల తేడాతో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) జట్టుపై విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ జట్టు 44 ఓవర్లలో 137 రన్స్‌కు ఆలౌటైంది. రాయన్ అత్యధికంగా 35 రన్స్ చేశాడు. యుదజిత్ గుహ 3 వికెట్లు తీసుకోగా, చేతన్ శర్మ, హార్దిక్ రాజ్‌లు చెరి రెండు వికెట్లు తీసుకున్నారు. 138 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండియా జట్టు సునాయాసంగా విజయాన్ని అందుకున్నది. 1601 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 143 రన్స్ చేసి 10 వికెట్ల తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. వైభవ్ సూర్యవంశీ 76 పరుగులు, ఆయుష్ మాత్రే 67 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. వైభవ్ ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. కాగా కోటి రూపాయలు పెట్టి వైభవ్‌ను ఐపీఎల్‌లో రాజస్థాన్ జట్టు కొన్న విషయం తెలిసిందే.

ఆట



# జాతీయ క్రీడల షెడ్యూల్ ఖరారు

## ఉత్తరాఖండ్‌లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 14 వరకు

**ఢిల్లీ:** 38వ జాతీయ క్రీడల నిర్వహణ తేదీలు ఖరారు అయ్యాయి. ఈ జాతీయ క్రీడలకు ఉత్తరాఖండ్ వేదిక కానుంది. ఈ క్రీడలకు 2025, జనవరి 28 నుండి ఉత్తరాఖండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 36వ క్రీడల తేదీ, జాబితాను విడుదల చేస్తూ అధికారిక లేఖను విడుదల చేసింది. 38వ జాతీయ క్రీడలను ఉత్తరాఖండ్లో జనవరి నుండి ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు భారత ఒలింపిక్ సంఘం ఒక లేఖను విడుదల చేస్తూ అధికారికంగా ప్రకటించింది. ఈ పోటీలలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 32 ఒలింపిక్ క్రీడలతో పాటు, ఉత్తరాఖండ్ లోని నాలుగు స్థానిక క్రీడలను చేర్చింది. మల్కామ్, యోగాసన్, రాఫ్టింగ్, కలరిపయట్టులను స్థానిక క్రీడలుగా చేర్చారు. ।వీతి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఉత్తరాఖండ్ రాష్ట్ర క్రీడల మంత్రి రేఖా ఆర్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది వారి సన్నాహాలకు ఆమోదముద్ర లాంటిదని అన్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఆయా తేదీల ప్రకారం ఉత్తరాఖండ్ ఇప్పటికే సన్నాహాలు చేస్తోందని, ఈ తేదీలను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా సిఫార్సు చేశారని రేఖా ఆర్య తెలిపారు. ఈ కార్యక్రమం అనేక విధాలుగా చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆవిడ అన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. ఇది తమకు అపూర్వమైన అవకాశమని, తమ రాష్ట్ర క్రీడాకారులు సొంత మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలరని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారుల సన్నద్ధత శరవేగంగా సాగుతున్నదని, ఉత్తరాఖండ్ క్రీడాకారులు ఈసారి రాష్ట్రానికి పతకాల పట్టికలో ముందు వరుసలో స్థానంలో నిలుపుతారని రేఖ ఆర్య అన్నారు.

# వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో మళ్లీ డ్రా

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో భారత్, చైనాకు మధ్య మ్యాచ్ మళ్లీ డ్రా అయింది. భారత్ తరపున దొమ్మరాజు గుకేశ్, చైనా తరపున డింగ్ లిరెన్ మధ్య జరుగుతున్న వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ గత కొన్ని రౌండ్‌లుగా డ్రాల పరంపర కొనసాగుతోంది. వీరిద్దరి మధ్య జరిగిన ఏడో గేమ్ కూడా



మరోసారి డ్రాగా ముగిసింది. ఛాంపియన్‌షిప్ సమరంలో ఇది వరుసగా నాలుగో డ్రా కావడం విశేషం. ఐదు గంటల 22 నిముషాల పాటు సాగిన గేమ్‌లో 72 ఎత్తుల తర్వాత ఆటను ముగించేందుకు గుకేశ్, లిరెన్ అంగీకరించారు. అయితే కీలక దశలో గెలిచే స్థితిలో నిలిచిన గుకేశ్ దాన్ని వృథా చేసుకోవడం అతడిని నిరాశ పరిచే అంశమైంది. తెల్ల పావులతో ఆడిన గుకేశ్ ఓపెనింగ్ నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై వత్తిడి పెంచాడు. గుకేశ్ 44వ ఎత్తు తర్వాత లిరెన్ ఓటమికి బాట పడినట్లుగా కనిపించింది. అయితే ఈ గెలుపు అవకాశాన్ని వాడుకోలేక గుకేశ్ వేసిన 45వ ఎత్తు లిరెన్ మళ్లీ కోలుకునేలా చేసింది. ఏడు గేమ్‌ల తర్వాత ఇద్దరూ చెర 3.5 పాయింట్లతో ఉన్నారు.



# డబ్ల్యుటిసి రేసులో ఆ 2 ఔట్

## జరిమానా, పాయింట్లలో కోత

### బిగ్ షాకిచ్చిన ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** జట్లలో కీలక మార్పులు చోటు చేసుకుంటునన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు చాలా ఉత్కంఠగా మారింది. భారత్‌తో సహా కొన్ని జట్లు ఇప్పటికీ రేసులో నిలిచాయి. ఆస్ట్రేలియాలో విజయంతో ఆరంభించి తన స్థానాన్ని మెరుగుపరుచుకున్న టీమ్ఇండియా, ఇప్పుడు అడిలైడ్‌లో జరిగే రెండో టెస్టులో మరింత పటిష్టం చేసుకోవాలనుకుంటోంది. అయితే, ఈ టెస్టుకు ముందు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) రెండు జట్లపై చర్యలు తీసుకుని ఈ రెండు జట్లకు రెట్టింపు శిక్ష విధించింది. ఈ జట్లు న్యూజిలాండ్, ఇంగ్లాండ్. క్రైస్ట్‌చర్చ్‌లో ఇరు జట్ల మధ్య టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జరిగింది. ఇందులో న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు సమయానికి ఓవర్‌లను పూర్తి చేయలేక పోయాయి. ఈ కారణంగా, ఇప్పుడు రెండు జట్లకు జరిమానా విధించింది. కొన్ని పాయింట్లను కూడా తగ్గించింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. కేవలం 4 రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య న్యూజిలాండ్ ఘోర పరాజయాన్ని చవి చూసింది. ఇటీవల భారత పర్యటనలో టీమ్ ఇండియాను 30తో క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో, కివీస్ నుంచి స్వదేశంలో మెరుగైన ప్రదర్శన ఆశించారు. అంతేకాకుండా, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకోవాలనే ఆశలు కూడా పెరిగాయి. అయితే, 2021 టెస్ట్ ఛాంపియన్ న్యూజిలాండ్ అవకాశాలు దాదాపు ఇప్పుడు ముగిశాయి. ఈ ఓటమితో న్యూజిలాండ్ ఇప్పటికే షాక్‌కు గురైంది. ఇప్పుడు స్లో ఓవర్ రేట్ కారణంగా పాయింట్లు తగ్గడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఆ తర్వాత ఐసీసీ కూడా మందలించింది. తాజాగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఓవర్లు పూర్తి చేయనందుకు ఇరు జట్లకు శిక్ష విధించింది. మ్యాచ్‌లో అంపైర్లు స్లో ఓవర్ రేట్లకు ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లను దోషులుగా నిర్ధారించారని ఐసిసి ప్రకటించింది. దీంతో మ్యాచ్ రిఫరీ డేవిడ్ బూన్ ఇరు జట్లకు శిక్షను ఖరారు చేసింది. ఈ మ్యాచ్‌లో, రెండు జట్లూ నిర్ణీత సమయానికి 3 ఓవర్లు వెనుకబడి ఉన్నాయి. ఆ తర్వాత రెండు జట్ల మొత్తం 11 మంది ఆటగాళ్లలో 15 శాతం మ్యాచ్ ఫీజును మినహాయించాలని రిఫరీ నిర్ణయించారు. అలాగే, నిబంధనల ప్రకారం వెనుకబడిన ప్రతి ఓవర్‌కు ఒక పాయింట్ కోత విధించారు. ఈ విధంగా న్యూజిలాండ్, ఇంగ్లండ్ చెరో 3 పాయింట్లు కోల్పోయాయి. ?దీంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసుకు చేరుకోవడంలో వీటి పరిస్థితి దాదాపు మరింత దిగజారింది.

# బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం

## 108 పరుగుల తేడాతో వెస్టిండీస్ చిత్తు



**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఆతిథ్య వెస్టిండీస్‌ను ఏకంగా 101 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. తద్వారా కరేబియన్ గడ్డపై పదిహేనేళ్లలో తొలి టెస్టు గెలుపు నమోదు చేసింది. అంతేకాకుండా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 పాయింట్ల పట్టికలో వెస్టిండీస్‌ను వెనక్కి నెట్టింది. కాగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు బంగ్లాదేశ్ కరేబియన్ పర్యటనకు వెళ్లింది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య అంటిగ్వా వేదికగా తొలి టెస్టు జరుగగా, విండీస్ 201 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. దీంతో సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో టెస్టులో మాత్రం బంగ్లాదేశ్ వెస్టిండీస్‌కు ఊహించని షాకిచ్చింది. జాకర్ అలీ బ్యాట్‌తో, తైజుల్ ఇస్లాం బాల్‌తో చెలరేగడంతో బ్రాత్ వైట్ బృందాన్ని మట్టికరిపించింది. జమైకా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లా తొలుత బ్యాటింగ్ చేసింది. బ్యాటర్లంతా నామమాత్రపు స్కోర్లకే పరిమితం కావడంతో తొలి ఇన్నింగ్స్‌ల 164 పరుగులకే ఆలైట్ అయింది. ఓపెనర్ షాద్‌మన్ ఇస్లాం 64 పరుగులు, కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 36 పరుగులతో రాణించడంతో ఈ మేర స్కోరు సాధించింది. ఇందుకు బదులిచ్చేందుకు సిద్ధమైన విండీస్ 146 పరుగలకే కుప్పకూలింది. బంగ్లా యువ పేసర్ నహీద్ రాణా 5 వికెట్లుతో చెలరేగి విండీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. ఈ క్రమంలో 18 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన బంగ్లాదేశ్ 268 పరుగులు సాధించింది. కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 42 పరుగులతో రాణించగా, వికెట్ కీపర్ బ్యాటరన జాకర్ అలీ 91 పరుగులతో దుమ్ములేపాడు. ఈ నేపథ్యంలో పర్యాటక బంగ్లాదేశ్ వెస్టిండీస్ ముంఉద 287 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే టార్గెట్‌ను ఛేదించే క్రమంలో వెస్టిండీస్‌ను ప్రారంభం నుంచే బాంగ్లా బౌలర్లు తిప్పలు పెట్టారు. ముఖ్యంగా సిన్నన్నర్ తైజుల్ ఇస్లాం ఓపెనర్లలో మ ఐకేల్ లాయిస్ 6 పరుగులతో పాటు, కెప్టెన్ బ్రాత్‌వైట్ 43 పరుగుల వద్ద ఔట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలకగా, పేసర్లు టస్కిన్ అహ్మద్, హసన్ మహమూద్, నహీద్ రాణా అతడికి సహకారం అందించారు. ?ఇక విండీస్ బ్యాటర్లలో కేవం హోడ్జ్ 55 పరుగులతో అర్ధ శతకం చేసి కాసేపు పోరాడే ప్రయత్నం చేయగా, తైజుల్ ఇస్లాం అతడిని పెవిలియన్‌కు పంపి మరోసారి దెబ్బ కొట్టాడు. ?క నహీద్ రాణా షమార్ జోసెఫ్ 8 పరుగులకు 10వ వికట్‌గా వెనక్కి పంపడంతో విండీస్ కథ ముగిసిపోయింది. 185 పరుగలకే వెస్టిండీస్ ఆలౌట్ కాగా, బంగ్లా 101 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. తద్వారా సిరీస్‌ను 1-1తో సమం చేసింది.

# విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా భారత్

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ప్రపంచంలో అత్యంత సమర్ధమతమైన, విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా అవతరించడమే భారత్ లక్ష్యమని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. ఆర్థిక ఆపరేటర్ల (ఏఈవోలు) భాగస్వామ్య విస్తరణ, సమగ్ర స్వేచ్ఛా ఆర్థిక కేంద్రాలు, వినూత్నమైన విధానాలను



ప్రోత్సహించడం వల్ల ఇది సాధ్యమవుతుందని చెప్పారు. సులభమైన వాణిజ్యం, అంతర్జాతీయ అనుసంధానతతో నూతన బెంచ్‌మార్క్‌లను (ప్రమాణాలు) ఏర్పాటు చేయాలనే భారత్ సత్యం అని ఢిల్లీలో జరిగిన అంతర్జా తీయ ఎఇఒల సదస్సులో భాగం గా మల్హోత్రా తెలిపారు, టెక్నాలజీ, విశ్వాసం రెవెన్యూ విభాగా నికి రెండు స్తంభా లుగా పేర్కొన్నారు. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల నిర్వహణలో భారత్ టెక్నాలజీని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అప్పీళ్లు, రీఫండ్‌లు చెల్లింపులు తదితర సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నట్లు వివరిం చారు. బిలియన్ల కొద్దీ బిల్లులను యేటా జారీ చేస్తు న్నాం. టెక్నాలజీసాయం లేకుండా ఈ స్థాయిలో నిర్వహ ణ సాధ్యంకాదు. భారత్ అన్ని పోర్టు లను ఆటోమేట్ చేయాలను కుంటోంది. 20 ప్రధాన పోర్టుల్లో 17 పోర్టులు ఇప్పటికే ఆటో మేట్‌గామారాయి. పోర్టుల్లో అన్నిసేవలను, అన్నిసమయా ల్లో ఎలక్ట్రానిక్ రూపం లో అందించేందుకు కృషి చేస్తున్నాం అని పేర్కొ న్నారు.

# మరో సిమెంట్ కంపెనీపై అదానీ ఫోకస్ !


**ముంబై, డిసెంబరు 4:** దాదాపు రెండేళ్లగా అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో కొనుగోళ్లను చేపడుతోంది. అంబుజా, ఏసీసీ సిమెంట్స్ నుంచి ఇప్పటి వరకు దాదాపు అరడజనుకు పైగా కంపెనీల్లో కీలక వాటాలను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో మొదటి స్థానంలో ఉన్న బిర్లాలకు చెందిన అల్ట్రాటెక్‌తో పోటీ పడుతోంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ మరో కీలక కొనుగోలు కోసం సిమెంట్ రంగంలో చర్చలు కొనసాగిస్తోందని వార్త వెలుగులోకి వచ్చింది. తాజాగా అదానీ గ్రూప్ సంస్థ అంబుజా సిమెంట్ ప్రస్తుతం స్టార్ సిమెంట్ కంపెనీలో కీలక వాటాల కొనుగోలు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడైంది. అదానీ తన వ్యాపార విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చర్చలు ఏ స్థాయిలో ఉన్నాయి. లావాదేవీ వివరాలు వంటి విషయాలు బయటకు రానప్పటికీ ఈ డీల్ మూల్యాంకనం కోసం కన్సల్టెన్సీ సంస్థ ఇవై నియమించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కానీ, స్టార్ సిమెంట్ కానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దేశంలోని ఈశాన్య ప్రాంతంలో స్టార్‌సిమెంట్ కంపెనీకి మెజారిటీ మార్కెట్ వాటా ఉన్నందున ఈ వ్యూహాత్మక కొనుగోలు జరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో సిమెంట్ వ్యాపారంలో కింగ్



గా కొనసాగుతున్న స్టార్ సిమెంట్ సంస్థకు ప్రస్తుతం 7.7 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థం ఉన్నాయి. అయితే 2030 నాటికి కంపెనీ దీనిని దాదాపు 25 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి స్థాయిలకు పెంచాలని చూస్తున్నట్లు సమాచారం. కంపెనీకి మేఘాలయలో కంపెనీకి ఉత్పత్తి ప్లాంట్ ఉంది. 2001లో స్థాపించబడిన కంపెనీ దేశంలోని పేరుగాంచిన సిమెంట్ కంపెనీల జాబితాలో స్థానాన్ని దక్కించుకుంది.

# గగనతలంలో 17 కోట్ల మంది!

**ముంబై, డిసెంబరు 4:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 16,417 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. 2023-24లో పర్యాటకుల సంఖ్య 710 శాతం పెరిగే అవకాశం ఉందని రేటింగ్ ఏజెన్సీ ఇక లాజా నివేదిక అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో దేశీయంగా 7.93 కోట్ల మంది విమానాల్లో రాకపోకలు సాగుదారు. 202324 ఏప్రిల్ సెప్టెంబర్‌లో 5.3 శాతం వార్షిక వృద్ధి నమోదైంది. తీవ్రమైన వడి గాలులు, ఇతర వాతావరణ సంబంధ అంతరాయాలతో 2024 ఏప్రిల్-సెప్టెంబర్ కాలం పాక్షి కంగా ప్రభావితమైంది. భారతీ య విమానయాన సంస్థలకు అంతర్జాతీయ ప్రయాణికుల ట్రాఫిక్ వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో 16.2 శాతంగా ఉంది ఇకపై వివరాలు ద్వితీయార్ధం పుంజుకో వచ్చు. 2024 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య విమానయాన సంస్థల ఆదాయాలు పెరిగాయి. విమా నాలు నిలిచిపోయాడు. అధిక ఇంధన ధరలు ఇందుకు కారణం. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థం ప్రయాజీదుల సంఖ్య ఏరిగి ఆదాయం పుంజుకోవొచ్చని అంచనా. ఎయిర్లైన్స్ వ్యయాలనిర్మాణం సాధారణంగా రెండు విషయాల రైన్ ఫ్యూయల్ (ఏటిఎవ్) ధరలు, రూపాయి మారకు కదలిక ఆధారంగా ఉంటుంది. ధరతో 2024 25 మొదటి ఎనిమిది నెలల్లో సగటు ఏటిఎవ్ ధరలు 6.8కాలం తగ్గి కిలోలీటరుకు రూ.36,192కు చేరుకున్నాయి. మొత్తం వ్యయా ల్లో ఇంధన ఖర్చులు దాదాపు 30 నుంచి 40 శాతం వరకు ఉంటాయి. నిర్వహణ వ్యయాలు 3550 శాతంగా ఉన్నా యి. విమానాల లీజు చెల్లింపులు, ఇందన ఖర్చులు, విమానాలు, ఇంజన్ నిర్వహణ వ్యయాలు డాలర్ పరంగా నిర్ణయించబడతాయి. కొన్ని విమానయాన సంస్థలు విదేశీ కరెన్సీ రుణాన్ని కలిగి ఉన్నాయి. దేశీయ విమానయాన సంస్థలు



కూడా తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనుగుణంగా వచ్చే ఆదాయా లపై విదేశీ కరెన్సీలో నికర చెల్లింపులు చేయాల్సిన రేటింగ్ ఏజెన్సీ. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయా ణికుల ట్రాఫిక్‌లో నిరంతర వృద్ధి మధ్య భారతీయ విమానయాన పరిశ్రమపై స్థిర(స్టేబుల్)రేటింగ్‌ను కొనసాగించండి. 2024-25లో విమానయాన పరిశ్రమనష్టం రూ.2,000 రూ.3,000 కోట్ల వరకు ఉంటుందని చెబుతోంది.

# స్టీల్‌మ్యాన్ టెలికం షేర్ల ర్యాలీ

**ముంబై, డిసెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ కొన్ని కంపెనీల షేర్లు మాత్రం అవేవీ పట్టిం చుకోకుండా రాకెట్ వేగంతో దూసుకుపోతున్నా యి. అయితే ఏకంగా 20శాతం పెరిగి స్టాక్ మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న కంపెనీ షేర్లు టాక్ ఆఫ్ ది టౌన్ కావటానికి కారణం ముఖేష్ అంబానీ కంపెనీ అని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. స్టీల్‌మ్యాన్ టెలికాం కంపెనీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 20శాతం అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇన్వెస్టర్ల నుంచి షేర్ల కొనుగోలు కోసం భారీగా స్పందన రావటంతో ఒక్కో షేరుధర ఈక్రమంలో రూ.154.80 రేటు వద్దకు ఇంట్రాడేలో చేరుకున్నాయి. అయితే కంపెనీ షేర్లలో హఠాత్తుగా భారీ పెరుగుదల రావటం, ఇన్వెస్టర్లు షేర్ల కొనుగోలు కోసం ఆతృతపడటానికి పెద్ద కారణం ఒకటి ఉంది. కంపెనీ రిలయన్స్ జియో సంస్థ నుంచి ఏకంగా రూ.147 కోట్ల విలువైన వర్క్ ఆర్డర్ పొందినట్లు వెల్లడి కావటంతో స్టాక్ ధర రాకెట్ వేగం తో పరుగులు పెట్టడం ప్రారంభించింది. కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్స్ ప్రకారం, ఇండోర్ స్మాల్ సెల్స్, ఇండోర్ అండ్ అవుట్ డోర్ వైఫై, ఎంటర్‌ప్రైజ్ యూబీఆర్ నిర్వహణ కోసం ఫ్రంటెండ్, బ్యాక్ ఎండ్ మరియూ సూపర్‌వైజరీ టీమ్‌ను అందిస్తుంది. ఈడీల్ దాదాపు 3 ఏళ్లపాటు ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 123.84 కోట్ల కంటే అంబానీ సంస్థ నుంచి పొందిన ఆర్డర్ విలువ చాలా ఎక్కువగా ఉండటంగమనార్హం. టెలికాం పరిశ్రమలో కంపెనీకి సర్వీస్ ప్రొవైడర్‌గా గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. కమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్వహించడం, విస్తరించడంపై కంపెనీ దృష్టి సారిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండవ అతిపెద్ద టెలికాం మార్కెట్ గా ఉన్న భారత్ గడచిన దశాబ్ద కాలంగా రిలయన్స్ జియో ఎంట్రీతో టెక్నాలజీ పరంగా కూడా భారీ మార్పులను చూస్తోంది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.